ఆంధ్ర సచిత్ర వారపత్రిక

22-9-78
75 పైసలు




"నా కుటుంబానికి తగిన సంపూర్ణ ఆరోగ్య పానీయం."

ఒక్క

కాంప్లాన్®

మాత్రమే బలానికి, శక్తికి కావలసిన 23 అతి ముఖ్యమైన ఆహారాలను సంపూర్ణంగా కలిగి ఉంది.



ఒక్క కాంప్లాన్ లోనే, ప్రతి రోజూ ప్రతి వారి శరీరానికి కావలసిన ప్రొటీనులు, కార్బోహైడ్రేట్‌లు, ఖనిజ లవణాలు, విటమినులు, ఇతర ముఖ్యమైన ఆహారాలు శాస్త్రీయంగా కూర్చబడిన పాళ్లలో ఉన్నాయి.

గుర్తుంచు కోండి, సంపూర్ణ పోషణ కోసం డాక్టర్లు కాంప్లాన్‌నే ఎక్కువగా సిఫార్సు చేస్తున్నారు.

కాంప్లాన్ సాధారణ రుచిలోనూ, చాకలెట్, ఏలకికాయ-కుంకుమ పువ్వు, పిల్లలు ఇష్టపడే స్ట్రాబెర్రీ వంటి కమ్మని రుచుల్లోనూ కూడా లభిస్తుంది!


సంపూర్ణమైనది



కాంప్లాన్® సంపూర్ణ ఆరోగ్య పానీయం

CASGC-32.234 TEL

ముగింపు తేదీ 30-10-78



ఉత్తరాలు

అట్టమీద బొమ్మ

8-9-78 తేదీ పత్రికలోని 49వ పేజీ కార్టూనులో "మీ చెముడూ మీరు మండి పోను" అని భర్తని భార్యఅనడం సమంజసంగా లేదు.

1-9-78 తేదీపత్రిక ముఖచిత్రంలోని వాణిశ్రీ భంగిమ "దోన్ డిఫికల్టు దేస్" అన్నట్టుగా ఉంది.

వి. భాస్కరరావు (చెల్లూరు)

* * *

8-9-78వ తేదీన 'ఘృష్ణేశ్వరుని నృత్యాంజలి' ముఖచిత్రంతో వెలువడిన మా అభిమాన వార పత్రిక చూడముచ్చటగా వుంది. "ఈనాటి వనితాలోకం" వుడుతూనే తెలివి మీరుతున్న పిల్లల గురించి జొన్నలగడ్డ లలితాదేవిగారు బాల చక్కగా వ్రాసారు. పీడోక్కలు కథ అంతగా బాగులేదు మోహనరూప మరియు రాగద్వేషాలు సీరియల్ లు బాల చక్కగానడుస్తున్నవి. ఈ వారం కార్టూన్ లు బాగున్నవి.

వెంకుమహంతి మన్మథ పట్నాయిక్,
గంటా ఉమాశంకర్ రెడ్డి, మహమ్మదుజహీర్
అహమ్మద్. (బరంపురం-1)

కథలు

26-8-78 నాటి వై. విజయ ముఖచిత్రంతో వెలువడ్డ మి (మా) ఆంధ్రపత్రికలో సీరియల్స్ రెండూ, రెండు ఆణిముత్యాలు. ఒకదానికంటే మరొకటి బాగుందనే రీతిలో సాగుతున్నాయి. కథలు రెండూ కూడా చాలా చాలా బాగున్నాయి. ముఖ్యంగా "కొత్తవెలుగు" కథ మాకెంతో ఆనందాన్నిచ్చింది. ఇంతబాగా ఈవారంపత్రికను తీర్చిదిద్దిన మీకు మా కృతజ్ఞతలెలా చెప్పుకోవాలి? కాని, ఈవారం పత్రికలో ఒకవిశేషం ఉంది. మే నెలలో జరిగిన ఉస్మానియా విశ్వవిద్యాలయం ఎం.ఏ. పరీక్షలో సర్వ ప్రథమురాలుగా ఉత్తీర్ణురాలైన మృణాళినిగారి వయస్సు 21 సం॥రాలు అని ప్రచురించారు 10వ తరగతికి 15 సం॥ ఖచ్చితంగా ఉండాలన్న మన విద్యా విధానంలో ఆమె 21 సం॥రాలకు ఎం. ఏ. పూర్తిచేసిందంటే ఎలానమ్మమంటారు? సినిమా నటీమణుల వయస్సులుతక్కువరాసిన ఫర్వాలేదు.

మధు. చంద్ర. ప్రభాకర్. (నిజామాబాద్.)

* * *

1-9-78 వారపత్రికలో ప్రచురించిన "శ్రీవారి తీరు" అది తెలుగు కథేనా? రచయిత్రిగారు కథనంతటినీ ఇంగ్లీషులో రాసుంటే బాగుండేది: ప్రతి పేరాలోను ఇంగ్లీషు పదం లేకుండా రాస్తే ఏం కష్టమొస్తుందో.

కె. ప్రసాదరావు (ధర్మవరం)


ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938-1972]
శుక్రవారం : 22-9-'78
కాళయుక్తినామ సం. భాద్రపద ఐ. షష్ఠి
సంపుటము 72 : సంచిక 2
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ
*
పోస్టులో ఏడాది చందా రు. 41-60
ఆరు మాసాల చందా రు. 20-80
విడి ప్రతి వెల 75 పైసలు
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

అట్టమీద బొమ్మ:
శ్యామా రి
(ఫొటో : కాంతిలాల్ రాత్రి)

— లోకం పోకడ ★ డోమెక్ —



అవధాన్లు గారి పెంకుటింటి పెరటి వసారా మీద వెన్నెల ఏటవాలుగా పడుతోంది. అల్లంత దూరంలో వేసవి దాహానికి ఇంకి పోయిన ఏటిపాయలో ఇసుకమేటలు వేసింది. వసారాలో హరికేన్ లాంతరు చాలీ చాలని కిరసనూనె పొట్టలో నింపుకుని చీకటిని బలంగా తిప్పికొట్టలేక పోతోంది.

అవధాన్లు గొంతు కంచుగ్లాసు నేలమీద పడినట్లు "ఖంగ్" మంది. కొబ్బరి చెట్లు మీద గూట్లో పిట్టలు ఆ శబ్దానికి "కిచకిచ" లాడేయి.

"అయుతనం వేదా

అయుతనమూంభవతి..." గట్టిగా కూత పెట్టి ఎదురుగా కూర్చున్న నాగన్న వేపు చూశాడు.

"ఆ...యుత...నం వేదా...

అయు...త...న...మూ...ం...భవ...తి" నాగన్నకి గొంతు పెగలటం లేదు; దుఃఖంతో పూడుకుపోయింది. వాడి స్వరంలో పత్తువ లేదు. ప్రాణాలు పోతున్న మనిషి మాట్లాడుతున్నట్లుంది. నీటిపొరలు కమ్ముకుంటున్న కళ్లల్లోకి లాంతరు వెలుగులు సూటిగా సూదుల్లా గుచ్చుకుంటున్నాయి.

అవధాన్లు ఇది గమనించినా నాగన్నని ఓదార్చే ప్రయత్నం చెయ్యటంలేదు. అలా చేసి ఏమీ సాధించలేనని అతనికి తెలుసు. పొడుండబ్బి తెరచి నశ్యాన్ని తాపీగా పీలుస్తున్నాడు.


వటింట్లో కుక్కిమంచానికి బల్లిలా అంటుకుపోయిన కావేరమ్మ కడుపులో దుఃఖం వరద గోదారిలా సుళ్లు తిరుగుతోంది. ఆవిడ కళ్లు నీళ్లింకిపోయిన ఏటి పాయల్లా వున్నాయి.

మళ్లీ విచ్చుకున్న అవధాన్లు కంచు కంఠం నిశ్శబ్దం నిన్ను మీద నీళ్లు గుమ్మరిస్తోంది.

* * *

వారం రోజులనాడు పదో తరగతి పరీక్ష ఫలితాలు తెలిసినప్పటి ఆనందం నాగన్నలో ఇప్పుడు లేదు. అదో రకమైన బెంగ గుండెల్ని పట్టి తెగ వేధిస్తోంది; దిగులుగా వుంది. బాగా పొద్దు పోయే వరకూ ఏటి ఒడ్డునో తోటలమ్మటో తిరిగి తిరిగి తండ్రి చేత తిట్లుతినే నాగన్న ప్రస్తుతం ఇల్లు కదలటంలేదు. సాయంత్రం పూట మూల కొట్లో భోషాణం పెట్టెమీద ముణుకుల్లో

ఏడవకు ఏడవకు వెర్రినాగన్నా!



ఓలేటి శ్రీనివాసభాను

తల నిమురుతూ చీకట్లో కళ్ళు మూసుకు పడుకున్నాడు. వాడి ఊహా సరోరుహాలు వాడి పిచ్చిమొద్దై పేదుంచి వెక్కి వెక్కి ఏడుస్తున్నాయి.

ఏడవటం తప్ప మరేమీ సాధించలేని పసివాడు వాడు!

నట్టింట్లో కావేరమ్మ మంచానికి అంటుకుపోయి ఏడాదిపైగా కావస్తోంది. ఎవరు ఎన్ని చెప్పినా ఆమెని పల్లెటూరి నాటు వైద్యంలోనే సరిపెడుతున్నాడు అవధాన్లు. ఏమో ఆరోగ్యంమీద శ్రద్ధ లేక కాదు: ఒక పూట తింటే మరోపూట గడవకపోయినా బండగా సంసారం అతని మెడకు గుదిబండ. ఒకప్పుడైనా పూర్తిగా ఓ వెలుగు వెలిగిన పౌరోహిత్యం తరతరాల నాటి ఆటల ప్రసాదం.

సేటుగారితో పెళ్ళి చేయించడానికి ఐదుగురోజుల క్రిందట వెళ్ళేడతను.

వీధిలో నాగన్న తమ్ముడు చెల్లెళ్ళతో కలిసి ఎదురింటి పెళ్ళి పందిట్లో స్తంభా లాట ఆడుకుంటున్నాడు. ఒకసారి పాటు అమ్మ మంచాన్ని ఊతగా చేసుకుని నట్టింట్లో తప్పటడుగులు వేస్తున్నాడు. పురిటికి పుట్టింటికి వచ్చిన భారతక్కయ్య వంటింట్లో లాంతరు చిమ్నీలు తుడుస్తోంది.

మంచం మీంచి నీరసంగా లేచింది కావేరమ్మ. ఆవిడకి నాగన్న వెక్కిళ్ళు వినిపిస్తున్నాయి. సత్తువని కూడదీసుకుని మూల గదిలోనికి వెళ్ళింది. చీకట్లో వాడి ఏడుపు వినిపిస్తున్నా మనిషి కనిపించటం లేదు.

"నాగన్నా..." తడి ఆరిన గొంతుక తడబడుతూ పిలిచింది. ఆ పిలుపు వాడి పేగుల్ని చుట్టుకొని వున్న బాధని బయటకు లాగింది. అమ్మని పట్టుకుని బావురుమన్నాడు వెర్రినాగన్న. మరి నిలబడలేక పోయింది కావేరమ్మ. అమ్మ ఒళ్ళో తల పెట్టుకుని ఏడుస్తున్నాడు నాగన్న. అక్కయ్య భారతి గది ద్వారం దగ్గర నిలబడింది.

"ఊరుకోరా నాయినా ఏడవకు! ఎంతకని ఏడుస్తావు? లే. నిను పట్నంలో చేర్పిస్తాను. మేమిక్కడ ఎన్ని ఇబ్బందులైనా భరించి నిన్నక్కడ చదివిస్తాం. అవసరమైతే ఈ కొంప తెగనమ్మి ఇంటిల్లిపాదీ తాటాకుల కొంపలో వుంటాం. లే... లేచి ఈ పూటైనా ఎంగిలి పడు" కావేరమ్మ ఓదారుస్తోంది.

"అవున్రా తమ్ముడూ మీ బావ ఎవరినైనా పట్టుకుని హాస్టల్లో సీటు సంపాదిస్తారు. మా వీధి కొట్లో ఖాతా చేయిస్తాను నువ్వు చదువుకుందుకీ పడుకుందుకీ ఇమ్ముగా వుంటుంది కూడాను." భారతి ధైర్యం చెబుతోంది.

వాళ్ళ ఓదార్పుతో తేరుకుని నాగన్న భోజనానికి లేచాడు. పౌరోహిత్యానికి వెళ్ళిన తండ్రి డబ్బుతో తిరిగి వస్తాడన్న ఆశ కూడా వుంది.

వారం రోజుల నాడు పరీక్షా ఫలితాలు వచ్చినప్పుడు సెకండ్ క్లాసులో తన నెంబరు చూసుకుని తెగ మురిసిపోయాడు నాగన్న! పదోక్లాసు వరకే వున్న ఆ పల్లెటూళ్ళో కొడుకుని పదేళ్ళు చదివించ గలిగేడు

ఏడవకు ఏడవకు వెర్రినా గన్నా

అవధాన్లు. ఆమధ్య ఫలితాలు రాక ముందు మరి పై చదువుకి పంపలేనని అక్కడా ఇక్కడా చూచాయగా చెబుతూనే వున్నాడతను.

అటువెూన్న ఫలితాలు తెలిసిన మర్నాడు—

ఎక్కడో సంపాదించిన ఇంటర్మీడియెట్ ఇంగ్లీషు పుస్తకానికి అట్ట వేసుకుని, కుదురుగా "ఎమ్. నాగేశ్వరశర్మ, ఇంటర్మీడియెట్ (మొదటి సంవత్సరం)" అని నాగన్న రాసుకుంటున్నప్పుడు—

"ఇక నావల్ల కాదు. వాడ్ని పట్నంలో పెట్టి మరి నేను సాగలేను." అని నట్టింట్లో అవధాన్లు కచ్చితంగా చెప్పేశాడు.

అప్పుడు నాగన్నకి తను రాసుకున్న అక్షరాలు అందుకోలేని నక్షత్రాల్లా అనిపించేయి.

చిన్న రమణ మేష్టారి వీధి గడపలోకి చేరినప్పుడు ఎవరు ఇంటర్‌లో ఏ గ్రూపు తీసుకుంటే మంచిదో పిల్లలకు ఆయన వివరిస్తున్నారు. అందరూ సంబరపడు తుంటే నాగన్న మౌనంగా నిలబడ్డాడు.

"మరి చదవవ్వటా ?" అవడిగేరు మాస్టారు.

"మా నాన్న చదివించ లేనంటున్నా డండి" ముఖం దించుకుని సమాధానం చెప్పేడు నాగన్న. ఆ మాటలు తనకే స్పష్టంగా వినిపించలేదు; ఆవేదన మధ్య నలిగి అష్టవంకర్లు తిరిగి పోయేయి.

అప్పుడు మాస్టారి ఓదార్పు తాత్కాలిక మైన ఉపశమనం కలిగించినా వాడిలో పూర్తి ధైర్యం చేకూరలేదు. ఇవాళ ఇంట్లో అమ్మ ఓదార్పు అక్క శుష్కించినమద్దతు ఆశకు ఔషధాన్ని పోశాయి.

మర్నాడు మార్కుల జాబితాలొచ్చేయి. పది మార్కులలో నాగన్నకి ఫస్టుక్లాసు తప్పింది. అందరూ "అయ్యయ్యో" అన్నారు. నాగన్న ఎదురు చూస్తున్న అవధాన్లు సంతోషంతో ఇంటికి వచ్చేడు. వస్తూనే—

"రేపు మనిద్దరం విశాఖపట్నం వెళ్లాలి" అన్నాడు కావేరమ్మతో, "ఎందుకు?" అని ఆవిడ అడగక ముందే విషయమంతా చెప్పి స్నానానికి వెళ్లిపోయేడు.

చిన్న పొరుగూరి మునసబుగారి అమ్మాయి పెళ్లికి అవధాన్లు పురోహితుడిగా వెళ్లేడు. పెళ్లికొడుకు చిన్నన్నగారు విశాఖపట్నంలో పెద్ద డాక్టరుట. అవధాన్లు ఆ సంగతి తెలుసుకుని తన భార్యని వేధిస్తున్న వ్యాధి గురించి విన్నవించేడు. వెంటనే ఆ డాక్టరుగారు తన అడ్రస్ ఇచ్చి పిలుచుకుని రమ్మన్నాడు. వైద్య పరీక్షలు ఉచితంగా చేసి వీలైతే కొన్ని మందులు ఇప్పించగలనని హామీ కూడా ఇచ్చేడు. అవసరమైతే మట్టుకు కొన్ని ఖరీదైన మందులు అతను కొనుక్కోవలసి వుంటుందని, డబ్బు జత పెట్టుకుని రమ్మని చెప్పేడు.

పెళ్లిళ్ల సీజను పూర్తయింది. అవధాన్ల దగ్గర తీరికతో పాటు ప్రస్తుతం మూడు వందల రూపాయలు కూడా చిక్కాయి. ఎన్ని అవాంతరాలొచ్చినా కావేరమ్మని విశాఖపట్నం తీసుకెళ్లాలని ఆతని నిశ్చయం!

రాత్రి భోజనాలు పూర్తయ్యాక అవధాన్లు బట్టలు సర్దుతున్నప్పుడు కావేరమ్మ తాపీగా నచ్చచెప్పడానికి పూనుకుంది.

"......చూడండి అమ్మాయి పురిటికి వచ్చింది. ముందు ముందు బోలెడు ఖర్చులుంటాయి. అదీగాక నాగన్న విషయం ఆలోచించండి. ఇంత వరకూ చదివించి ఎటుకీ కాకుండా అర్థాంతరంగా వదిలేస్తావా? రేపు వాడ్ని కాలేజీకి పంపాలంటే కనీసం మూడు వందలు కావాలి..." కావేరమ్మ మాటలు అవధాన్లుకి రుచించ లేదు. చిరుమంటూ లేచేడు.

"పంపించే! నీ కొడుకుని కాలేజీకి పంపించు. ఆ చేత్తోనే మిగిలిన ఈ గుంట వెధవల్ని చేతికి సత్తుగిన్నె లిచ్చి పంపించు: వీధుల్లో అడుక్కుని బతుకుతారు. కలిగుంటే వాడు నాకు బరువా? లేకనే కదా మరి నాతరం కాదు మొర్రో అని నెత్తి కొట్టుకుని అరుస్తున్నాను. అధమ పక్షంలో బియ్యే చదివించాలంటే ఐదేళ్లు భరించాలి. తీరా చదివించాక ఉద్యోగాల్నెవ్వు పొమ్మంటే ఇటు నాలా పౌరోహిత్యం చెయ్యలేక అటు చెయ్యిచాచి అడుక్కోలేక ఉరిపోసుకు ఛస్తాడు."

ఏమ్మాటలండీ అవి? రేపు డాక్టరు నేను బతకడం కష్టమని చెబితే తక్షాంతికైనా మందులు కొనడం మానేగ్రలా? ఉద్యోగం వస్తుందో ఊడుతుందో అని సందేహాలు పెట్టుకుని చదివించకుండా వదిలేస్తావటండీ? ఈ బతుకు నుండి వాడు బయట పడాలి. అదృష్టం వరించి హాయిగా బతకాలి."

"అదృష్టం అఘోరించ బట్టే ఈ కొంపలో పుట్టేడు..." సర్దుకున్న బట్టల



పంచిని నేలకేసి కొట్టి వీధి అరుగు మీదకి పోయాడు అవధాన్లు.

సమస్య వారం రోజుల పాటు పెరుగుతోంది. ప్రయాణం వాయిదాలు పడుతోంది. నాగన్నలో ధైర్యం దిగజారిపోతూంది.

ఇంట్లో ప్రశాంతత కరువైన పరిస్థితిలో భారతి బరువు పడింది. పరిస్థితి రెండుమార్లు కడుపులో శిశువు అడ్డం తిరిగాడట. పరీక్షించిన పల్లెటూరి వైద్యుడు అర్జంటుగా పట్నం తీసుకెళ్లమన్నాడు

*   *   *

పట్నంలో భారతమ్మ గండం గడిచి గట్టెక్కింది. మగపిల్లాడు పుట్టేడు. కూతుర్ని కోస్పిళ్ళ వరకు అక్కడుంచి నిమ్మళించిన తర్వాత ఇంటికి తీసుకొచ్చేడు అవధాన్లు.

ఈ లోగా—

కాలేజీలో చేర్పిస్తున్న గడువు మించిపోయింది.

కావేరమ్మకి అస్వస్థత ఎక్కువైంది.

కూడబెట్టిన మూడు వందలు ఖర్చైపోగా కూతురు పురిటికి మరో మూడు వందలు అప్పు మిగిలింది అవధాన్లుకి!

ఆరోజు సాయంత్రం చీకటి నట్టింట్లో నాగన్న ఆశలా మసక మసకగా వుంది. అమ్మ తల దగ్గర కూర్చుని నాగన్న వీటో చూసి చెబుతున్నాడు.

"కాలేజీలో చేరడానికి గడువు నాలుగు రోజులు పొడిగించారమ్మా...!" ప్రవాహంలో కొట్టుకుపోతూ మనిషి చేస్తున్న చివరి ప్రయత్నం అది.

"వచ్చేఏడు జాయిను అవుదువుగాని లేరా..." మునిగిపోతున్న మనిషిని రక్షించుకోలేని నిస్సహాయత కావేరమ్మది.

నాగన్న కళ్ళు వర్ష మేఘాలే అయ్యేయి.

"నాగన్నా..." గట్టిగా ఓ కేక వసారాలోంచి వచ్చింది. నాన్న ఎందుకు పిలుస్తున్నాడో నాగన్నకి అర్థమైంది.

"విన్నాళ్ళు రికామీగా తిరుగుతావురా? నాలుగు వేదమ్మక్కలు నేర్చుకో— నాకు సాయంగా వుంటావు! ఇవాళ మంచిరోజు కూడాను పారాయణం మొదలు పెడదాం. శ్రద్ధగా వింటూ స్పష్టంగా అనాలి... అలా కూర్చో— ఆయతనం వేదా ఆయతనవాం భవతి..."

*   *   *

నాగన్నలో స్వరం చచ్చిపోయింది.

అవధాన్లు కంచు కంఠం నిశ్శబ్దం డోలుమీద లయతప్పి వాగుతోంది.


నట్టింట్లో కావేరమ్మ కన్నీరు చీకటి మంటల్లో దహించుకు పోతోంది.

పురిటి గదిలో పసివాడు పెంకు లేగిరిపోయేలా ఏడుస్తున్నాడు.

"ఏడవకు ఏడవకు వెర్రి నాగన్నా..."

పసివాణ్ని ఒళ్ళోకి తీసుకుని పాడుతోంది భారతి.

ఆ పెంకుటింటి పెరటి వసారా మీద వెన్నెల పడకుండా మబ్బులు జాబిల్లికి అడ్డంగా నిలిచివున్నాయి.



ప్రకృతి ప్రాభవం

భగవంతుడు కల్పించిన సృష్టిలో ప్రతివస్తువు పైని భగవంతునికి సరిసమానమైన అభిమానమూ, దయాదాక్షిణ్యాలు ఉన్నవి. అయా ప్రాణుల జన్మాంతర కర్మలను బట్టి, వివిధ రూపాల్లో పుట్టడం, వాటికి సాధుత్వా సాధుత్వాలు కలగడం జరుగుతున్నది. ఒకప్రాణి వల్ల మరొక ప్రాణికి హాని కలుగవలెననే సంకల్పం భగవంతుడికి లేదు. అందువల్లనే క్రూరమృగాలకు వన నివాసం, విషసర్పాలకు పుట్టలలో—జన సంచారానికి దూర ప్రాంతాలలో ఉనికి ఏర్పడింది. తమ ప్రాణానికి ఉపద్రవం కలుగుతుందనే భావం కలిగినప్పుడే క్రూర మృగాలు తిరగబడతాయి. అదీ, వాటి నివాసాల పై మనం దాడిచేసినప్పుడే! ఆ జంతువుల దృష్టిలో మానవులే క్రూరులు. అవి కంటబడితే, వాటిని చంపడానికే తరచు మానవుడు ప్రయత్నం చేస్తూ ఉంటాడు.

పంచభూతాల సృష్టి ప్రాణుల రక్షణ కోసమే! మహామునులు అడవుల్లో తపస్సు చేసుకుంటూ, నివసిస్తున్నప్పుడు వారి జీవనానికి వృక్షాలే ఆధారం. వారిని క్రూర మృగాలేవీ బాధించకుండా గ్రామీణ మృగాల వలె ఉండడానికి కారణం వారివల్ల తమకు ఏట్టి హాని కలగదనే ధైర్యమే!

సృష్టిలోని ప్రతివస్తువునూ మనం ఉన్నదానిని ఉన్నట్టుగా ఉపయోగిస్తే శరీరానికి ఏట్టి అనారోగ్యం కలగదనీ, ఏట్టి జబ్బులూ ప్రవేశించవనీ తత్త్వజ్ఞుల సిద్ధాంతం—ప్రకృతిచికిత్స అనేది దీనిపైనే ఆధారపడి ఉన్నది.

ఈ పద్ధతి ననుసరించే చన్నీటిస్నానమే ఉత్తమమైనదని చెప్తారు. చిన్నప్పుడు బడిలో "చన్నీటిస్నానంబు సత్తువనిచ్చు" అని చదివినట్టు జ్ఞాపకం. వేడినీళ్ళు చన్నీళ్ళ కంటే మేలైనవని తోచినప్పుడు భగవంతుడు వేడినీళ్ళనే సృజించి ఉండేవాడు. మనం కృత్రిమంగా వాటిని వేడిచేస్తున్నాము. చల్లనినీరు సూర్యుని కిరణ ప్రసారపు ప్రభావం పొంది వేడిఅవుతూ ఉన్నది. ఆ ప్రభావంపోయి, ఆ నీరు మామూలు స్థితికి రావడానికి కొన్నిగంటల కాలం పడుతుంది. తెల్లవారుజామున బ్రాహ్మ ముహూర్త సమయంలో ఆ నీరు మామూలు స్థితికి వస్తుందట! అందువల్ల తెల్లవారుజామున 4 గంటలకు పైగా—5 గంటలలోపల స్నానం చెయ్యడం ఉచితమనీ, అది ఎంతో ప్రశాంతినీ, ఆరోగ్యాన్నీ కలిగిస్తుందనీ చెప్తారు. ఈ సమయంలోని చన్నీటి స్నానమునే రెడ్డియప్పట్టిస్వామివారు తమ శిష్యులననుసరించవలసిన నిబంధనలలో మొదటి దానినిగా నియమించారు.

భగవన్నిర్మితమైన ప్రకృతి ప్రభావం ఆలోచించినకొద్దీ అద్భుతంగాకానవస్తుంది. దానిని మనం కృత్రిమంగా మార్చినపుడు— ఆ మార్పులవల్ల అనేకములైన అనర్థాలేర్పడుతాయి. ఈ రహస్యాన్ని తెలుసుకొని మానవులు ఉచిత రీతిని ప్రవర్తించడం మిక్కిలి అవసరం.

డాక్టరు సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

ఏ. వీ. వి. — అమలాపురం

మా పాప వయస్సు 1½ సంవత్సరాలు. ఏడాది వెళ్ళేముందు టీకాలు వేయించాము బాగా జ్వరము వచ్చింది. ఒక నెల తర్వాత నుంచి కూర్చోబెడితే పడిపోవటం, కాళ్ళు చేతులు బిగుసుకు పోవటం జరుగుతు వుండేది.

టీకాలు వేయించటం వల్ల వచ్చే చాలా అరుదైన అవాంతరాలలో ఇది ఒకటి. ఈ టీకాలులోని 'స్మాల్ పాక్స్' వైరస్ మెదడులో వాపు కలిగించినపుడు ఇలా జరుగుతుంది.

మీ పాపకి కాల క్రమేణా కొద్దికొద్దిగా మార్పులు వస్తాయి. వెంటనే చేత్తో తీసివేసినట్లు మార్పులు రావు. మీకు ఓర్పు, ఓపిక అవసరం. అనవసరంగా బాధపడి ప్రయోజనం లేదు.

జి. డి. ఆర్. నెల్లూరు

నా వయస్సు 20 సం॥లు. నా రెండుకళ్ళల క్రింద పైన నల్లగా వున్నది. ఇలావుండటం ఆహారలోపమా? లేక ఇంకేమైనా లోపమా? కన్నుల క్రింద చమట పోస్తున్నది. మళ్ళీ మామూలుగా వుండటానికి ఏమి చెయ్యాలి?

కంటి క్రింది నలుపు ఏర్పడటం ఎక్కువ అలసటని, మానసిక ఉద్రేకాన్ని తెలియచేస్తుంది. కొందరికి ఏకారణమూ లేకుండా ఇలా జరుగుతుంది. కొందరికి కంటికి దెబ్బ తగిలి నప్పుడు నెత్తురు గడ్డ కట్టి కంటి క్రింది భాగము కమిలి పోయినట్లు వుంటుంది. కంటి రెప్పల వెనుక భాగంలో ఎక్కువ ఖాళీస్థలం వుండటంవల్ల శరీరంలోని అలసట ఈ భాగంలో ఎక్కువగా వ్యక్తమవుతుంది. లస్ట్రిన్స్ "బి" లోషన్‌తో తరచూ కళ్ళు శుభ్రపరచుకోవటం, విశ్రాంతి తీసుకోవటం కన్నా వేరే చికిత్స అవసరం లేదు.

వి. డి. తాడేపల్లిగూడెం

నా వయస్సు 20 సం॥లు. నేను 5 సం॥ల నుండి తలనొప్పితో బాధపడుతున్నాను కంటి డాక్టరుకి చూపించుకొన్నాగా ఏమి దోషంలేదని అన్నారు చాలామందులు వాడాను. ఫలితంలేదు. తలపైభాగము నొక్కితే నొప్పిగా వుంటుంది. జుట్టురాలిపోతోంది. ఆల భారంగా వుంటుంది.

"సైనసైటిస్" అనే వ్యాధి వున్నప్పుడు తరచు ఇలా జరుగుతుంది. మనలో చాలామందికి తలనొప్పివున్నప్పుడు కంటికి సంబంధించిన రోగం అనే ఆలోచన రావటం జరుగుతున్నది. తలనొప్పికి చాలా కారణాలు వున్నాయి.

ఇ.ఎన్.టి. వైద్యులను సంప్రదించి తగిన వైద్యం చేయించుకోవాలి. ఎక్కువ అలసట. పోషక పదార్థాలలోపం దృష్టిలోపం ఇలా తరచు తలనొప్పిరావటానికి కారణాలు 'సైనసైటిస్' వున్నవారికి ముఖమును ఎక్స్-రే తీయటంవల్ల రోగ నిర్ధారణ జరుగుతుంది.

వి.ఎస్. ఇ. ధర్మవరం

నా వయస్సు 29 సం॥లు. నాకుకొన్నినెలలుగా గుండెలలో నొప్పి, అరికాళ్ళు, అరిచేతులు మంటలువున్నాయి.

మీరుఎక్కువగా ఆలోచించటం మానాలి. కొద్దికొద్దిగానైనా ఆహారం రోజుకి ఎక్కువ మార్లు తీసుకోవాలి. కారం, పులుపు తగ్గించాలి. పాలు మజ్జిగ ఎక్కువగా వాడితే మంచిది.

"అర్చిట్స్" మాత్రలు రోజుకి మూడు చొప్పున ఒక నెలరోజులు వాడండి. కామంచి ఆకు దొరికితే దసంతీసి ప్రతిరోజూ త్రాగితే మంచిది.

కె. ఎస్. ఆర్. ఏలూరు

నాకు మొదటి రెండు కాన్పులు స్టిల్‌బర్త్. మూడవ కాన్పు 'సిజేరియన్'. మూడవ కాన్పు పిల్లాడు 3 సం॥లు బ్రతికి పోయినాడు. నాల్గవ కాన్పు ఆడపిల్ల. ఈ పిల్ల బ్రతుకుతుందంటారా? మాది మేనరికము. ఈ మేనరికము వలన ఇలా జరుగుతోందా?

మేనరికమువల్ల కొన్ని అనర్థాలు రావచ్చు. కాని తరచూ ఇలా జరగటం అసంభవం. గర్భవతిగా వున్నప్పుడు సరియైన వైద్య సదుపాయాలు, ప్రసవ సమయములో నిపుణుల పర్యవేక్షణ వుంటే ఇలా జరిగే అవకాశము వుండేది కాదు. పుట్టిన ప్రతిబిడ్డా చనిపోతుందనుకోవటం పొరపాటు. సరియైన వైద్య సదుపాయం వున్నప్పుడు ఇలా జరుగవలసిన అవసరం లేదు

కె. వి. ఆర్. ర్యాలి

ఇస్నోఫీలియా వుంటే తుమ్ములు వస్తాయా? నాకు 6 మాసములుగా తుమ్ములు వస్తున్నాయి, ఎన్నిమందులు వాడినా ప్రయోజనం కన్పించలేదు, డాక్టరు ముక్కులో ఆపరేషన్ చెయ్యాలన్నారు, ఆపరేషన్ చేస్తే పూర్తిగా తగ్గుతాయా?

ఇస్నోఫీలియా వున్నప్పుడు తుమ్ములురావచ్చు ఇది "అలర్జీ" వల్ల ఏర్పడుతుంది. తుమ్ములు గూడా "అలర్జీ" వల్లే వస్తాయి.

డాక్టర్లు పరీక్షించి ఆపరేషన్ చెయ్యాలి అని చెప్పినపుడు చేయించుకుంటే మంచిది. ఏ రోగమైనా తగ్గుతుందని నమ్మకంతో వైద్యం మొదలు పెడతారేగాని, తగ్గదని తెలిసినపుడు ఎవరు మొదలు పెడతారు? తప్పక ఆపరేషన్ చేయించుకోండి. ఏ మాత్రమూ భయము లేదు.

సి. ఎస్. సి. ఆర్. కొవ్వూరు

మా పాపకు 8 నెలలు నిండినాయి. శరీరంలో ఏ విధమైన మార్పు రాలేదు. పుట్టినపుడు ఎలా వున్నదో ఇపుడూ అలాగేవున్నది. ఇపుడు అమూల్ ఇస్తున్నాము. దీని బదులు ఏమి ఇస్తే పాప పెరుగుదల వుంటుందో తెల్ప ప్రార్థన.

పిల్లల శరీరములో మార్పులు కలుగకపోవటానికి సరియైన పోషణ, ఆహారవిధానము మొదలగువానిపై ఆధారపడి వుంటుంది. పాప ఆహారము వయస్సును బట్టిగాక బరువును బట్టి ఇవ్వాలి. ఈ విధంగా డాక్టర్ల సలహా ప్రకారము ఇస్తే పాప ఆరోగ్యంగా పుష్టిగా పెరుగుతుంది.

ఇవిగాక పుట్టుకతోనే వచ్చే కొన్ని రోగాలు, ప్రైమరీ కాంప్లెక్స్, కడుపులో క్రిములువుండటం బరువు పెరగకపోవటానికి కొన్ని ఇతరకారణాలు, వీటిని వైద్యులు పరీక్షచేసి నిర్ణయించవలసి వుంటుంది.

సీరియల్

రాగద్వేషాలు

శ్రీమతి మాధవపెద్ది పుణ్యశీలా ప్రసాద్

మర్నాడు పొద్దున్నే రెడీ అయి, బ్రేక్ ఫాస్ట్ తీసుకుని ఇంకా కొన్ని ప్రదేశాలు చూడడానికి బయల్దేరారు.

కొన్ని పార్కులు చూశారు. వాటిల్లో 'హైడ్ పార్కు— కెన్సింగ్‌టన్ గార్డెన్స్' ముఖ్యమైనవి. అవి ఎంతో అందంగా వున్నాయి. లండన్ పెద్ద నగరమైనా ఎంతో అందంగా, పరిశుభ్రంగా వుంటుంది.

అన్ని పార్కులూ చూడడానికి ఆకర్షణీయంగానే వున్నాయి. కానీ ఆడ – మగ అంత స్వేచ్ఛగా వుండడం ఎబ్బెట్టుగా వుంది ఇందిరకి.

ఎక్కడ చూసినా ఆడా—మగా జంటలే కనిపించాయి. వాళ్ళనట్లా చూస్తుంటే జుగుప్సాకరంగా వుందామెకి!

కానీ— అవి అత్యంత సాధారణమైన ట్లుగా, అట్లాంటి దృశ్యాల్ని ఎవ్వరూ పట్టించుకోడమే లేదు. ఇది మరీ ఆశ్చర్యంగా వుంది ఇందిరకి.

ఇందిరేదో అనబోతుంటే వారించాడు ఆనంద్.

"ఇట్లాంటివిక్కడ సహజం" అన్నాడు.

ఇందిర అసహ్యంగా మొహం పెట్టింది.

"అట్లాగే తాగుడు కూడా చాలా సహజం. తాగని వాళ్ళని అడవి మనుష్యుల లాగే భావిస్తారిక్కడ. స్త్రీలు కూడా తాగుతారు తెలుసా? దాంట్లో తప్పేంలేదు. అసలిప్పుడు ఇట్లాంటివి మన దేశంలోనే జరుగుతుంటే..."

"పోనిద్దురూ— ఎవరి సంగతో మన కెందుకు? మనం కొన్ని నియమాలకు అలవాటు పడ్డాం. వాటిని అమలు జరుపుకుంటేసరి! మన హద్దుల్లో మనం వుంటే ఎవరేం చెయ్యగలరు మనని? ఎవరో ఏదో చేశారని మనమూ చెయ్యలేం కదా? మన

(గత సంచిక తరువాయి)

పద్ధతులు మనవి!"

ఆనంద్ ఏమీ మాట్లాడలేదు.

ఈయనకి విదేశీ అలవాట్లు లేవు గదా— అనే సందేహం వచ్చినా బలవంతాన మనసును మళ్ళించుకుంది.

ఎక్కువ వ్యవధి లేనందువల్ల తొందరగా భోంచేసి 'ప్లేన్' ఎక్కారు.

'న్యూయార్క్' సమీపిస్తోంది అని అనౌన్సు చేసింది ఎయిర్ హోస్టెస్.

మెల్లిగా మొదలు పెట్టాడు అంతవరకు మౌనంగా వున్న ఆనంద్.

"చూడు ఇందూ నీకిన్నాళ్ళూ చెప్పలేదు. ప్రస్తుతం ఇప్పుడు మనం వెళ్ళగానే హోటల్లో వుండాలి కొన్నాళ్ళు. అది చాలా ఎక్స్‌పెన్సివ్ అయినా చెయ్యగలిగిందేమీలేదు. నేను ఇల్లు చూడడానికి బహుశా ఒక వారం పట్టొచ్చు. ఇదివరకు నేనున్న ఇల్లు ఖాళీ చెయ్యాల్సి వచ్చిందప్పుడు. ముందు మనం హోటల్లో దిగి, నెమ్మదిగా ఇల్లు చూసుకుందాం. నువ్వేమీ నిరాశ చెందాల్సిన పనిలేదు. నీకే లోటూ రానివ్వను సరేనా?" అన్నాడు.

ఈమాటలు ఏమిటోగావున్నా సరేనని తల వూపింది ఇందిర.

న్యూయార్క్‌లో ప్లేన్ దిగి షికాగో వెళ్ళే ప్లేన్ ఎక్కారు. ఆ విమానాశ్రయం ట్రాలీలో వస్తువులు పెట్టుకుని తోసుకుంటూ వెళ్ళడం వింతగా, విడ్డూరంగా వున్నాయి అన్నీ ఇందిరకి.

షికాగోలో దిగగానే కొంతమంది ఫ్రెండ్స్ వచ్చారు ఆనంద్‌ని కలవడానికి. ఆనంద్ పరిచయం చేస్తుంటే అందరినీ నమస్కారాలతోనే పలకరించింది ఇందిర.

హోటల్‌కి వెళ్ళారు టాక్సీలో. ఆ హోటల్ కూడా లండన్ హోటలంత పెద్దదిగానూ వుంది. రూములోకి రాగానే ఎంతో అలసటగా మంచం మీద వాలిపోయింది ఇందిర. వచ్చి రాంగానే ఆనంద్ హడావిడిగా ఎవరికో ఫోను చేస్తున్నాడు. ఆ ఇంగ్లీషు ఉచ్చారణని వింటూండిపోయిం ఇందిర. ఫోన్‌లో అవతలి పక్కనించి ఎవ

జరిగిన కథ 7 : లక్షాధికారి హనుమంత రావుగారు వివాహమాడిన బెంగాలీ యువతి గీత, ఇందిరను కనిన కొంతకాలానికి మరణిస్తుంది. ఆయన అక్క సుగుణ తన కొడుకు ఫారిన్ రిటర్న్‌డ్‌ను ఇందిరకు యిచ్చుటకు ఆమె అత్త మామలు నిరాకరించారని ఉత్తరంలో విచారం వెలిబుచ్చుతుంది. ఇందిరను చేసుకునే విషయములో విశ్వనాథం వ్రాసిన ఉత్తరం హనుమంతరావుని గుండె పోటుకు గురిచేయగా, ఆయన కుమారుడు శ్రీకర్ వ్రాసిన ఉత్తరం ఊరట కల్గిస్తుంది. హనుమంతరావుగారు ఇందిరకి వేరె సంబంధాలు చూస్తుంటారు. అమెరికాలో ఉద్యోగం చేస్తున్న ఆనంద్‌తో ఇందిరకు ఘనంగా వివాహం జరిపిస్తారు రావుగారు. కాపురానికి కావలసిన అన్ని వస్తువులూ ఇచ్చి, ఇందిరను అత్తవారింటికి పంపుతారు. దురదృష్టవశాత్తు తుఫాను బీభత్సంలో తల్లిదండ్రులను కోల్పోయిన అల్లుడ్ని, కూతుర్ని తనింటికి తెస్తారు రావుగారు. ఇందిర తండ్రిని ఒంటరిగా వదిలివేసి ఆనంద్‌తో అమెరికా వెళ్ళిపోతుంది.

పలకక పోవడంతో నిరాశ చెందాడు. తరువాత నెమ్మదిగా ఉత్సాహం తెచ్చుకుని ఇందిరతో కబుర్లు చెప్పాడు. ఆమె అలసటంతా పోయేటట్లు చేశాడు. కవ్వించాడు. నవ్వించాడు. ఆ రోజంతా విశ్రాంతి తీసుకోమన్నాడు.

ఆ తరువాత రోజు డ్యూటీలో జాయినయ్యాడు ఆనంద్. అమెరికా వచ్చినప్పటి నించీ అతడిలో కొత్త ఉత్సాహాన్ని చూస్తోంది ఇందిర. "అమ్మయ్య ఇతడిలో మార్పు వస్తోంది ఫరవాలేదు" అనుకుంది. ఉత్సాహంగా తండ్రికి ఉత్తరం రాసింది.

11

రోజుకో చోటికి తీసుకు వెళ్తున్నాడు ఆనంద్ ఇందిరని. పెద్ద పెద్ద బిల్డింగులను చూసి ఆశ్చర్యపోతోంది ఇందిర. నూట పధ్నాలుగు అంతస్తుల బిల్డింగ్‌ను చూసి నివ్వెరపడి అలాగే నిల్చిపోయింది చాలాసేపు.

సరస్సు ఒడ్డున ఉన్న నగరం షికాగో. సరస్సు అంతా చచ్చిన చేపలు తేలుతున్నాయి. కలుషితంగా వుంది నీరు. నగరం కూడా అంత పరిశుభ్రంగా లేదు. హికప్సా స్టేట్ పార్క్; ఎలర్సన్ స్టేట్ పార్క్ లాంటివి కొన్ని చూపించాడు. నేచురల్ హిస్టరీ మ్యూజియం, ఎక్వేరియమ్, ప్లానిటోరియం చూపించాడు ఇంకో రోజు. సైన్స్ అండ్ ఇండస్ట్రియల్ మ్యూజియమ్, బ్రూక్‌ఫీల్డ్ జూ చూసింది.

"అబ్బ! ఏమిటండీ— 'జూ'లూ— పార్కులూ— మ్యూజియమ్‌లు. ఇవేనా ఎక్కడ చూసినా" అంది ఇందిర విసుగ్గా.

అలా అన్నదని అందగ గ్రాండ్ ట్రైన్‌లో తీసికెళ్ళాడు. మ్యూజిక్ కాన్సర్ట్‌కి తీసికెళ్ళాడు ఆనంద్. అక్కడ ఆ రోజు లక్కీగా లతామంగేష్కర్ — ముఖేష్‌ల ప్రోగ్రాం వుంది. విని ఎంతో ఆనందించింది ఇందిర. ఆ తరువాత ఇండియన్ రెస్టారెంట్‌కి తీసికెళ్ళాడు ఆనంద్. 'తాజ్‌మహల్ రెస్టారెంట్'— అక్కడ మన భారతీయభోజనం తింటుంటే ఇండియాలో వున్నట్టుగానే వుంది ఇందిరకి. ఇండియాని మిస్సవుతున్నట్టు అప్పుడే తెలుసుకుంది ఇందిర!

అత్యంతానురాగంతో చూసు కుంటున్నాడు ఆనంద్ ఆమెని. ఆనంద్ దగ్గరున్న

ప్రతి క్షణమూ ఇందిరకి వింతో సంతోషంగా వుంది.

ఆ ఆనందంలో తండ్రి కూడా గుర్తుకు రావడంలేదు ఇందిరకి.

ఆమె కట్టుకునే బట్టల్ని తనే సెలెక్ట్ చేస్తున్నాడు. అలంకరించుకుంటుంటే దగ్గిరే కూర్చుని కన్నార్పకుండా చూసేవాడు. బొట్టు దిద్దేవాడు, కాటుక పెట్టేవాడు, పమిట సరిచేసేవాడు, నెక్లెసు అలంకరించేవాడు, సెంట్ 'స్ప్రే' చేసేవాడు, కాలికి బూటు బెల్ట్ కూడా బిగించేవాడు. ఆమె అందాలన్నీ అభివర్ణించేవాడు.

పరవశించి పోతోంది ఇందిర.

ఆమె కురుల అందాన్ని విన్నో విధాలుగా వర్ణించేవాడు. జుట్టు ఏరకంగా ఏరోజు వేసుకుంటే ఆమెకు ఏవిధంగా శోభిస్తుందో ఆనంద్ చెప్తుంటే స్వప్నాలిష్టలాగా వింటూ ప్రేమతో అతడిమీద వాలిపోయేది ఇందిర. నుదుటి అందాన్నీ, నేత్రాల అందాన్నీ,నాశికఅందాన్నీ, పెదవుల అందాన్నీ నవ్వుల అందాన్ని ఇట్లా వర్ణిస్తూవుంటే తనఅదృష్టానికి ఎంతో గర్వపడేది ఇందిర. తన భర్త ఇంక పూర్తిగా తన విధేయుడే ననుకుంది.

కలలో, ఇలలో ఆనందే అయిపోయాడామెకు! కన్ను తెరిచినా, మూసినా కనిపించేది ఆనందే! పెదవులమీద అతడి నామమే! స్త్రీలని సులభంగా ఆకర్షించే రూపంతోబాటు వాక్చాతుర్యంకూడా కలవాడు ఆనంద్ అతడొక్క క్షణం కనుమరుగయితే వుండలేక పోతోంది ఇందిర. ఇంత ప్రాణప్రదంగా చూసుకునే భర్త తనకు లభించటం నిజంగా పూర్వజన్మ సుకృతమే! అతడు చేసే చిలిపి పనులు అత్యంత మధురంగా వున్నాయామెకి!

వారం రోజులు ఇట్టే గడిచాయి.

"ఏమండీ ఏమైనా ఇల్లు దొరికిందా?" సన్నిహితంగా వున్న సమయంలో అడిగింది అతడ్ని.

"అదే చూస్తున్నాను ఇందూ. ఇంకా విక్కడా తటస్థ పడలేదు. ఇప్పటికే హోటల్ అద్దె చాలా అయింది."

కాసేపాగి అన్నాడు— "పోనీ ఒక పని చేద్దామా... ... అని అనుకుంటున్నాను... నీకిష్టమయితేనే అది కూడా!"


"మీకిష్టమయితే నా కిష్టమే. ఈ హోటల్లో వుండడం నాకూ బాగాలేదు. మనది అంటూ ఒక ఇల్లుంటే అన్నీ అమర్చుకోవడం, ఇల్లు దిద్దుకోవడం, వంటపని ఇవన్నీవుంటాయి. నాకిక్కడేమీతోచడంలేదు అసలు. మీరు ఉన్నంతసేపూ ఎంతో బావుంటుంది. మీరట్లా బయటికి వెళ్ళగానే చాలా బోర్ కొడుతోంది నాకు. చేసే పనం లేదు. ఎన్ని పుస్తకాలని చదవను? అదీగాక విప్పుడూ చదవాలన్నా విసుగే!"

"అందుకే ప్రస్తుతానికి మన ఇద్దరి ప్రాబ్లమ్ సాల్వ్ అవాలంటే మనకి ఇల్లు దొరికేదాకా ఒక ఫ్రెండ్ ఇంట్లో ఉందాం. నాకు చాలా క్లోజ్ ఫ్రెండ్ లే! మనం యధేచ్ఛగా వుండచ్చు అక్కడ. మనిల్లు లాగానే వాడుకోవచ్చు. మన కంటూ ఒక ఇల్లు ఏర్పడ్డాక మనింటికి మనం వెళ్లచ్చు నా ఫ్రెండ్ కె అభ్యంతరమూ వుండదు. ఏమంటావు?"

ఇందిర మొహం అంత ప్రసన్నంగాలేదు.

"ఉన్నన్నాళ్లు హోటల్లో విట్లావున్నాం. పోనీ ఇంకా కొన్నాళ్లు ఓపిక పడతాను, చూడండి. ఇల్లు దొరక్క పోతుందా? విందుకంటే నాకేమిటో విపరీట్లోనో వుండడం ఇష్టం వుండదు. అదీగాక మనం కొత్తగా కాపురం పెట్టుకో బోతున్నాం. విపరో మన మధ్యన వుండడం నాకసలు ఇష్టంలేదు. అయినా ఫ్రెండ్ అంటున్నారు ఇండియనా, కాదా? ఆయన కేమి పెళ్లి పిల్లలూ లేరా? వుంటే మరీ కష్టం. ఒక ఇంట్లో వింతమందిమని వుండగలం? మనదంటూ మనకిల్లు ఒకటి వుండాలి గాని..."

"చూడు ఇందూ. మన దేశంలో లాగా ఇక్కడ ఇండిపెండెంట్ హౌసులుండవు. సామాన్యంగా అన్నీ ఫ్లాట్లే. ఒక్కొక్కసారి ఒక్క ఫ్లాటులోనే రెండు కుటుంబాలు



కలిసి వుండాల్సి రావచ్చు. అసలు మనం వాళ్ల ఇంట్లో వుంటున్నామని మన మనుకోవాల్సిందేగాని వాళ్లు మాత్రం అనుకోరు. చూద్దాం... అదీ తాత్కాలికమే. సమయాన్నిబట్టీ మనమూ సర్దుకుపోవాలి. తొందర్లోనే వేరే ఇల్లు దొరికే ఏర్పాటు చేసుకుందాం. ప్లీజ్ ఇప్పటికి మాత్రం ఒప్పుకోవూ? నా ఇందువి కదూ? నువ్వు మంచి అమ్మాయివి కదూ? నువ్వు 'వూ' అంటే రేపే ఆ యింట్లోకి వెళ్లిపోదాం. అసలు వెళ్లిన తరువాత నువ్వే లైక్ చేస్తావు ఆ ఇంటిని. ఆ తరువాత వదలలేనంటావు కూడా..."

ఇంతగా చెప్తున్న భర్త మాటలను తీసివేయలేక పోయింది ఇందిర.

"ఇంతకీ వాళ్లు మన దేశం వాళ్లేనా?"

మాట్లాడలేదు ఆనంద్.

"ఏమిటండీ మీ పరధ్యానం?" మూతి ముడిచింది.

"అరే. అప్పుడే అలకా? ఆఁ ఏమిటడిగావు వాళ్లే దేశం వాళ్లని గదూ? ఆయన మన దేశం వాడే. కానీ ఆమె అమెరికన్. ప్రస్తుతం ఆయనిక్కడ లేడు ఆమె మాత్రం వుంది. వాళ్లకి ఒక కొడుకున్నాడు. చిన్నవాడేలే. మూడేళ్లుంటాయి..."

వింటోంది ఇందిర.

"అతగాడు తిరిగి వచ్చేదాకా మనమా ఇంట్లోనే వుండచ్చు..."

ఆ తరువాత ఇందిర వాళ్ల కుటుంబం గురించి కొన్ని ప్రశ్నలడిగింది.

నాకు తెలియదంటూ పొడిగా సమాధానాలు చెప్పాడు ఆనంద్.

ఏమిటో ఎవరింట్లోనో తాముండడం, వాళ్లెవరో తనకి వాళ్ల ముక్కు- మొహం కూడా తెలీదు. వాళ్లెట్లాంటి వాళ్లో, తను వాళ్లతో సర్దుకుపోగలదా? ఇంట్లో ఆవిడ భర్త లేకుండా వుండడం వలన తాము అంత సరదాగా వుండలేరేమో... ప్రతిదానికీ ఆమె ఏమనుకుంటుందో అనే జంకు వుంటుంది కదా? ఏవేవో ఆలోచనలతో సతమతమైపోతోంది ఇందిర.

అంతలో ఆనంద్ చేతులు ఆమెను చుట్టేశాయి. "ఏమిటి డార్లింగ్ ఆలోచనలు? పక్కనే నేనున్నానని మర్చిపోయావా? కమాన్- కమాన్- కమ్ ఇన్ టు ది మూడ్..." గిలిగింతలు పెట్టి నవ్వించాడు.

రాగద్వేషాలు

ఆ తరువాత రోజే హోటల్నుంచి- ఆనంద్ ఫ్రెండింటికిమారారు. ఇల్లు చాలా సౌకర్యంగా వుంది.

ఆ ఇల్లాలు 'నాన్సీ' కూడా ఇందిర వూహించినట్లు కాకుండా కొంచెం ఫ్రెండ్లీగానే కనబడింది. ఆవిడ కొడుకు మూడేళ్ల వాడు ఎంతో బొద్దుగా,ముద్దుగా వున్నాడు.

అచ్చం ఆవిడ పోలికలే! జుట్టుమాత్రం నల్లగా వుంది వాడికి!

రెండు బెడ్ రూమ్‌లు వుండడం వలన ప్రాబ్లమ్ లేకుండాపోయింది. కిచెన్‌కామనే. డైనింగ్- డ్రాయింగ్ రూములు కూడా కామనే!

అమెరికన్లలో అందగత్తె అనే చెప్పవచ్చు 'నాన్సీ'ని. నీలం కళ్ళు. బ్రౌన్‌కలర్ జుట్టు. ఎర్రటి ఎరుపు ఒంటిరంగు. బాగా ఒడ్డూ పొడుగూ వుంది. వస్తూనే వస్తువులన్నీ సర్దుకోవడం, అమర్చుకోవడంలో మునిగి పోయింది ఇందిర. నాన్సీ కూడా కొంత సహాయం చేసింది. ఆ రోజుకి వంట తనే చేసింది నాన్సీ. వెజిటేరియన్ భోజనమే వండింది.

ఏదో అయిందని పించారు భోజనం.

ఇల్లు సర్దడంతా అయ్యేసరికి అలసిపోయింది ఇందిర.

ఆనంద్ వాళ్ల పిల్లవాడు 'విక్టర్'తో ఆడుకుంటున్నాడు. వాడు ఆనంద్ మీదెక్కి తొక్కుతున్నాడు. ఎన్నాళ్ళనించో పరిచయం వున్న వాళ్లలాగా కలిసిపోయాడు వాడు. పిల్లలేముంది, ఎవరుదగ్గిరికి తీస్తే వాళ్లకి మాలిమి అవుతారు! ఇందిరకి చూడ ముచ్చటగా వుంది.

'పిల్లలంటే ఇంత ఇష్టమా ఇతడికి-' అనుకుంది. "ఇతరుల పిల్లలనే ఇంతగా దగ్గిరికి తీస్తున్న ఈయన-తనకి పిల్లలు పుడితే......" ఆ ఊహకే సిగ్గు పడిపోయింది.

ఊహే ఎంతో మధురంగా వుందామెకి. తన కప్పుడే కొడుకు కలిగినట్లూ-వాడితో ఆనంద్ ఆడుకుంటున్నట్లూ ఊహించుకుంది! రాత్రి పడుకున్నాక ఆనంద్‌తో కబుర్లు చెప్తుంటే ఇందిరకి మనసంతా సంతృప్తిగా-సంతోషంగా వుంది. తన సందేహాలన్నీ తీరిపోయాయి హాయిగా నిద్రపోయిందామె-ఆ రాత్రి!

ఆ మర్నాడే తండ్రికి ఇంటి అడ్రసు ఇస్తూ ఉత్తరం రాసింది.

* * *

నాన్సీ కూడా ఉద్యోగం చేస్తోంది. ఇన్నాళ్లూ పిల్లవాణ్ని బేబీ సిట్టర్‌కి అప్పగించి వెళ్లేది.

ఇప్పుడు ఇందిర స్వీకరించింది పిల్లవాడి బాధ్యతని.

వాళింట్లో తాము వుంటున్నందుకు ఆ మాత్రమైనా సహాయం చెయ్యాలిగదా- అనుకుంది. వాళ్ళేమైనా రెంట్ తీసుకుంటున్నారో లేదో తనకి తెలియదు.

ఇంటిని నీట్ గా సర్దడం-క్లీన్ చెయ్యడం-వంటపని-పిల్లవాడి పని-అంతా తనే చూసుకుంటోంది.

పిల్లవాడు కూడా బాగా చేరికయ్యాడు ఇందిరకి వాడితో బాగా కాలక్షేపంగా వుందామెకి. వాడు వచ్చీరాని ఇంగ్లీషు మాటలు మాట్లాడుతుంటే -ముద్దుగా వుండేది వినడానికి.

నాన్సీ కూడా ఇందిర పనితనాన్ని మెచ్చుకుంటోంది. ముఖ్యంగా వంట!

ఇండియన్ భోజనమంటే ఆమెకి చాలా ఇష్టంట! రోజుకో కొత్తరకం వంట ఉత్సాహంగా చేసేది ఇందిర

ఒక్కటే కష్టంగా వుండేదామెకి. అక్కడ పని మనుషులు వుండరు. ఇంటి క్లీనింగ్ గుడ్డలుతకడం, గిన్నెలు కడగడం అన్నీ తనే చేసుకోవాలంటే కొంచెం విసుగ్గా వుండేది. అందులో ఆ పిల్లవాడు అన్నీ పాడు చేసేవాడు. పక్కలు తొక్కేవాడు. తాము పడుకుండే పక్కలు అట్లా తొక్కుతుంటే ఒక్కొక్కప్పుడు చిరాకనిపించేది.

ఎక్కడి సామాన్లక్కడే వుంటే గాని తోచదు, ఇందిరకి. చిన్నప్పటి నించి అంతే. ఆ పిల్లవాడి వల్ల సర్దినవే మళ్ళీ సర్దడం చికాకుగానే వుంది. అసలీ పని మనిషి పనులు తనెప్పుడూ చెయ్యలేదు ఇంటి దగ్గిర.

అంతలో తనని తనే సర్దుకునేది.

తను చేసేది ఎవరికోసం? తనకోసం- తన భర్తకోసం- తన సంసారం కోసం - అనుకుంటే చిరాకంతా మాయమయ్యేది.

[యింకా వుంది]



వంటలు

పెసరపప్పు కేక్

కావలసిన వస్తువులు :- పెసరపప్పు పావు కేజి, పాలు ఒక కప్పు (చిక్కనివి) చక్కెర ఒకటిన్నర కప్పు, ఏలకులు ఐదు నెయ్యి కొద్దిగా, ఎండుకొబ్బరి అర చెక్క.

తయారుచేయు విధానము:— ముందుగ పెసరపప్పు దోరగా వేయించి, ఒక గంటసేపు నానబెట్టాలి మెత్తగా రుబ్బుకోవాలి. స్టౌమీద పాత్ర నుంచి, కప్పు పాలు, చక్కెర. అందులో వేసి, సన్నని సెగమీద వుంచాలి. పాలు ఇగిరిన తర్వాత రుబ్బిన పిండిని, నేతిని అందులో వేసి బాగా కలపాలి పాత్రలోని స్వీటు బ్రౌన్ కలర్‌కి వస్తుంది. పాలు తక్కువైతే ఇంకా కాసిన్ని పోయాలి. ఏలకలు మెత్తగా పొడిచేసి వుంచుకోవాలి. ఎండుకొబ్బరిని సన్నగా, పూచిక పుల్లలంత సన్నగా తరిగి వుంచాలి. తర్వాత వెడల్పాటి స్టీలు గిన్నెకు కాస్త నేయి రాచి, అందులో ఈ స్వీట్ వేసి, ఏలకుల పొడిని, తరిగి వుంచుకున్న కొబ్బరిని పైన చల్లాలి. 1 గంట సేపు బాగా ఆరనిచ్చి గట్టిపడ్డాక కట్ చేసుకొని తినవచ్చు.

— ఎస్. శశికళ

రసగుల్లా


కావలసిన వస్తువులు : పాలు 2 లీటర్లు, పంచదార $1\frac{1}{2}$ కేజి. డాల్డా 1 కేజి, మైదా 2 స్పూన్లు

తయారు చేయు విధానము : ముందు చిక్కని పాలను ఒక పాత్రలో పోసి బాగా మరుగుతున్న సమయంలో కొద్ది నిమ్మరసం వేసిన పాలు విరుగును. రసగుల్లాలు చేసుకునే విధంగా ఈ పాలను ఒక పలుచని గుడ్డలో వడపోసి, గుడ్డలోకి వచ్చిన ముద్దలో రెండు స్పూన్ల మైదాను కలిపి బాగుగ మెదపవలెను. కష్టముని పించిన దీనిని రోటిలో వేసుకొని ఒక అర్ధగంట వరకు బాగ రుబ్బుకొనవచ్చును దీనిని చిన్న ఉసిరికాయ అంత సైజులో ఉండలు చేసుకొని విరిగిపోకుండా వాటిపైన ఒక తడిగుడ్డ కప్పి ఉంచుకోవాలి. తరువాత పంచదార లేత పాకం తీసుకొని రెడీగా ఉంచుకోవాలి.

ఇప్పుడు బాణలిలో డాల్డాపోసి బాగ కాగనిచ్చి ఈ ఉండలు ఒక్కొక్కటి వేసి వెయ్యగానే ఎర్రగా పొంగును. వీటిని వెంటనే పంచదార పాకంలో వేసుకోవాలి. ఈ విధంగ అన్నీ వేసి ఒక్క అర్ధగంట తరువాత చూసిన అన్నీ పాకంలో తేలుతూ, గుల్లగా, మెత్తగా, తియ్యగా తినడానికెంతో రుచిగా ఉంటాయి.

— ఎల్. శ్యామల





హద్దుమీరి నడచువారు.....

ఎస్. సి.హెచ్. శ్రీనివాస వెంకటాచార్య

అప్పుడే భోజనం చేసి పడకకుర్చీలో నడుం వాల్చానో లేదో, ఇంటి బయట సైకిల్ బెల్ మోగటంతో బాటు" టెలిగ్రాం సార్" అనే కేక వినబడింది. ఒక్క అంగలో వీధిలోకి వచ్చి, సంతకం చేసి టెలిగ్రాం అందుకున్నా.

"ఎర్రైవింగ్ కొత్తగూడెం థర్టీయత్ ఈవెనింగ్ ట్రైన్ – గోపి" – ఇది ఆ టెలిగ్రాం సారాంశం. సంతోషంతో నా మనస్సు గంతులు వేయసాగింది. ఎంతో కాలంగా ఇద్దరం ఒకటిగా కల్సిమెల్సి తిరిగి చదువుకొన్న గోపీని గత 5, 6 యేండ్ల్నుగా చూడటం పడలేదు. ఎన్నిసార్లో 'వస్తున్నా' అని వ్రాయటం, తిరిగి "యేదో కారణంగా రావటం కుదరలేదు" అనటమేగాని గోపీ యింతవరకు రానేలేదు. పోనీ నేనే వెడదామంటే ఈ అధ్యాపక జీవితంలో చాలీ చాలని జీతంతో ఇంటి అవసరాలే చూడనా? విహార యాత్రలె చేయనా ?

ఎప్పుడూ ఏదో కారణం చెపుతూ "ఈసారి తప్పక వస్తాను" అని వ్రాస్తూ ఉంటే విసుగెత్తి "నువ్వసలు రానేవద్దు, ఓపిక చూచుకొని నేనే వస్తాలే" అని క్రిందటి వారం ఒక కార్డు ముక్క వ్రాసి పడేశాను. దాని ఫలితమే ఈ టెలిగ్రాం అన్నమాట.


ఇవాళే 30 వ తారీఖు. నేడో రేపో ఎలాగూ కొత్తగూడెం వెడదామనుకుంటున్నదే. ప్రభుత్వం వారి ధర్మమా అని కంపల్సరీ డిపాజిట్ బాపతు డబ్బు మొన్ననే అందింది. "బొంబే డయింగ్ చీర కావాలనే మా శ్రీమతి గారి చిన్న కోరికను పెద్ద కాలంగా వాయిదాలేస్తూ వస్తున్నా. అందుచే యీ సి. డి. డబ్బు అందిన కారణంగా అది కాస్తా పులుసులో పడక ముందే ఆ ముచ్చట తీర్చాలనే సత్సంకల్పంతో కొత్తగూడెం ప్రయాణం పెట్టుకున్నా. కాక తాళీయంగా గోపీ టెలిగ్రాం రావటం, అతడు వచ్చేది గూడా యీరోజే కావటం మూలంగా తీర్థం, ప్రసాదం రెండూ కల్సి వస్తాయని బయలుదేరాను కొత్తగూడెం. ఇటు శ్రీమతి కోర్కె తీర్చటం అవుతుంది, అటు మిత్రుడ్ని స్టేషన్‌లో రిసీవ్ చేసుకోటం జరుగుతుంది అని.

అప్పటికే షుమారు 3 గంటలవుతోంది. రిక్షాలో వెడితేగానీ బస్సు అందదు. ఎలాగైతేనేం రిక్షా దిగంగానే బస్సు సిద్ధంగా వుంది కదలటానికి. అమాంతం రిక్షా దిగి బస్సులో చతికిలబడ్డా. బస్సు సరిగ్గా 4 గంటల సమయానికి కొత్తగూడెం చేరుకుంది. ట్రైన్ రావటానికి యింకా 3 న్నర గంటల వ్యవధి ఉంది. షాపింగ్ పని చూసుకొని స్టేషన్‌కి వెడితే సరిపోతుందని బజారుకేసి దారితీసాను. పిల్లలకు కావల్సిన కొన్ని పుస్తకాలు వగైరాలు కొని మా శ్రీమతికి బొంబే డయింగ్ చీర పేక్ చేయించుకునేటప్పటికి 7 గంటలయింది. ఒక అరకప్పు కాఫీ పానీయం సేవించి మెల్లిగా స్టేషను వైపుకు బయలుదేరా.

ఎంక్వైరీ చేయగా ట్రెయిను అర్ధ గంట లేటు అని తేలింది. ప్లాట్‌ఫారం టికెట్ కొనుక్కొని ప్లాట్‌ఫారంమీద కాసేపు ఇటూ అటూ పచార్లు చేయసాగా. ఉబుసుపోకకు బుక్‌స్టాల్‌లోని పుస్తకాలు చూస్తూ కాలం గడిపా. నిరీక్షణలో కాలం చాలా మెల్లగా నడుస్తోంది. ఆకాశంలో మబ్బులు కమ్ముకుంటున్నై. వర్షం పడే సూచనలు కన్పిస్తున్నాయి. ఆ వాతావరణం గీతాంజలిలోని "క్లౌడ్స్ హీప్ అపాన్ క్లౌడ్స్" అనే కవితను జ్ఞాపకం చేస్తోంది. ఆ కవితకు నేను చేసిన అనువాద గీతాన్ని మననం చేసుకొంటూ ప్లాట్ ఫారం మీద యీ మూల నుండి ఆ మూల వరకు తిరగటం మొదలుపెట్టా "అతిశయించె జలధరాలు, అంధకారమావరించె! ప్రాణసఖా ఒంటరినను, ప్రాంగణావ నిల్పితేల ?"

"నమస్తే సార్" అనే పలకరింపుతో ఉలిక్కిపడి వెనకకు తిర్గిచూశా. 22, 23


చేసి చూపిస్తేనే
నమ్ముతారెవరైనా
మా కంపెనీకి
ఎమల్షన్ పెయింటు మీద
20% పైగా ఆదా
చేశాను తెలుసా!
సూపర్ డెకోప్లాస్ట్—
ఎమల్షన్ సౌందర్యానికి
పెట్టింది పేరు
"ఆఫీసు అందంగా ఉండాలని ఎమల్షన్ పెయింటే వేయిద్దామని పట్టుపట్టాను నేను. కాని, బోలెడు ఖర్చు అవుతుందేమోనని మావాళ్ళు మొదట భయపడ్డారు. సూపర్ డెకోప్లాస్ట్ వేయిస్తే ఖర్చులో 20% పైగా కలిసొస్తుందని నేను నిరూపించినప్పుడు మావాళ్ళకు ఆశ్చర్యంతో నోటంట మాట రాలేదంటే నమ్మండి! నామాటే ఎందుకు, వాడిచూస్తే మీరే నమ్ముతారు. సూపర్ డెకోప్లాస్ట్ వేయిస్తే అందానికి అందం, పొదుపుకి పొదుపు."
asian paints
SUPER
DECOPLAST
WATER THINNABLE INTERIOR EXTERIOR
ఏషియన్ పెయింట్స్
సూపర్
డెకోప్లాస్ట్



హద్దుమీరి నడచువారు....

సంవత్సరాల స్ఫురద్రూపియైన యువకుడు నవ్వుతూ నిలబడ్డాడు.

"నమస్కారం, నమస్కారం, బాగున్నావా బాబూ! ఎక్కడుంటున్నావ్?" అని అతడ్ని గుర్తుపట్టటానికి ప్రయత్నిస్తూ యథాలాభంగా ప్రశ్నించా. ఈ అధ్యాపక జీవితంలో షుమారు 18, 20 సంవత్సరాల సర్వీసులో ఎంతోమంది విద్యార్థులు చదువుకొని వెళ్ళిపోయింటారు. పెద్దవాళ్ళయింతర్వాత వాళ్ళు నన్ను చూపి ఎంతో ఆప్యాయంగా పలకరించటం, వాళ్ళను గుర్తుపట్టలేక తెల్లముఖం వేయటం, యీమధ్య పరిపాటై పోయింది. వయస్సుతో పాటు వారిలో వచ్చే శారీరక మార్పులు యిందుకు కొంత కారణం కావచ్చు, ప్రతి సంవత్సరం క్రొత్త విద్యార్థులు పరిచయం కావటంతో పాత విద్యార్థులు క్రమేపీ స్మృతిపథంలో మరుగున పడుతూ ఉండటం మరియొక కారణం కావచ్చు ఏది ఏమైనప్పటికీ "నేను ఫలానా" అని చెప్పేదాకా పల్కరించిన వార్ని గుర్తుపట్టలేకపోవటం, గుర్తుపట్టలేదంటే వారు నొచ్చుకుంటారేమోయని గుర్తుపట్టినట్లే సంభాషించటం యీ మధ్య అలవాటు చేసుకొంటున్నా. ఈ యువకుడు నా పూర్వవిద్యార్థో, లేక నా పూర్వవిద్యార్థులలోని యెవరికో సన్నిహిత బంధువో లేక మిత్రుడో అయి ఉండాలి.

"ప్రస్తుతం డోర్నకల్‌లో ఉంటున్నాం సార్. ఈ మధ్యనే అక్కడికి ట్రాన్స్‌ఫరైంది. మా బావమరిది వివాహమంటే నాల్గురోజులు సెలవు పెట్టి వచ్చా" అన్నాడు నా పరామర్శపూర్వక ప్రశ్నలకు జవాబుగా.

"పోస్టల్లోనేకదూ పనిచేసేది?" అన్నా సరియైన సమాచారం రాబట్టే ఉద్దేశ్యంతో.

"కాదు సార్! ఎలక్ట్రిసిటీ బోర్డులో" అన్నాడు.

"అవును కదూ! మీ అమ్మా, నాన్నగారూ మీ ఊళ్ళోనే ఉంటున్నారా?" తిరిగి అతడ్ని గుర్తుపట్టలేని నా ప్రశ్న.

"నేను చదువుకొంటూండగానే మా నాన్నగారు పోయారుగదా సార్! మీరు మరచిపోయినట్లున్నారు" విచారంతోకూడిన జవాబు.

"అయాం సారీ! నీ చదువూ, సంధ్యా, మీ తాతయ్యగారు కొనసాగించారనుకుంటా" నొచ్చుకుంటూ, విషయసేకరణార్థం ప్రశ్నార్థకం గాని నా ప్రశ్న.

"కాదండి. మా తాతయ్యగారు నా చిన్నతనంలోనే పోయారు. మా మామయ్య చదువూ, ఉద్యోగం, అన్నీ ఏర్పాటుచేసి, పిల్లనిచ్చి పెండ్లి చేశాడు. నా వివాహానంతరం ఆయన కొత్తగూడెం వచ్చి ఇక్కడ సెటిలయ్యాడు. రైలు స్టేషనుకు వచ్చినప్పుడల్లా చిన్నప్పుడు మీరు చెప్పిన "రైలు పట్టాల కథ" గుర్తుకొస్తూ ఉంటుంది. మీ రెక్కడున్నా మీరు ఆ కథ మళ్ళీ చెప్తున్నట్లుగానే అనిపిస్తూ ఉంటుంది. ఇంతకీ అడగటమే మరచాను. మీ రిప్పు డెక్కడుంటున్నారు?" నా వివరాల్ని గూర్చిన అతని ప్రశ్న. "రైలు పట్టాల కథ!" ఎంత జ్ఞాపకం! నిజంగా ఉపాధ్యాయుని జీవితం ఒక రకంగా ధన్యమైందే! విద్యార్థుల హృదయాంతరాళాలలో ఏదో మూల జీవించే ఉంటాడు మరి!


నా వివరాలకోసం ఆతృతగా చూస్తున్న అతనికి జవాబు చెప్తూండగా రైలు వస్తున్నట్లు గంట కొట్టడంతో, సంభాషణ సాగిస్తూనే స్టేషను వైపుకు బయలుదేరాం. సరిగ్గా స్టేషను వద్దకు మేము చేరటం, రైలు ప్లాట్‌ఫారం మీదకు రావటం ఒకేసారి జరిగింది.

సంభాషణ ఆపుచేసి యిద్దరం రైలు పెట్టెలకేసి చూస్తున్నాం. "అదిగో పెళ్ళివారు వచ్చేశారు సార్. సెలవు తీసుకొంటా. రేపే పెండ్లి. తప్పకుండా మీరు వచ్చి వధూవరులను ఆశీర్వదించాలి. భద్రాచలం శ్రీరామాలయంలో రాత్రి 10 గంటలకు సుముహూర్తం" అని గబగబా చెపుతూ అతను సెలవు దీసుకొని, ఆడపెండ్లి వారిని రిసీవ్ చేసుకొనే ఏర్పాట్లకోసం అతను వెళ్ళిపోయాడు వాళ్ళున్న పెట్టె దిక్కుగా.

నా దృష్టి రైలు పెట్టెల వైపు పరుగిడుతోంది గోపీకోసం వెతుకుతూ. ఇంతలో ఒక పెట్టె కిటికీలోంచి చెయ్యి ఊపుతూ గోపీ కనిపించాడు. గబగబా అటు నడిచాడు రిసీవ్ చేసుకోటానికి.

"భద్రాచలం వైపు పోయే బస్సు సరిగ్గా 8 గంటలకు బయలు దేరుతుంది. అంటే యింకా 15 నిమిషాలు మాత్రమే టైముందన్న మాట" అన్నా గోపీతో

[36వ పేజీ చూడండి]



సీరియల్

మోహనరూప

మాదిరెడ్డి సులోచన

(గత సంచిక తరువాయి)

26

తండ్రి కంగారు చూచి నవ్వుకుంది తండ్రి అంతకుక్రితము ఏం చెప్పాడో ఆమెకు గుర్తులేదు.

"నాన్నా! ఫోన్‌లో తర్కం దేనికి! నేను చెప్పింది మాత్రం మరిచిపోకండి" అని ఫోన్ పెట్టేసింది. నాల్గురోజుల తరువాత తనకు రావటం కుదురలేదని, ఓ రాజ్‌దూత్ మాత్రం జూనియర్ ఇంజనీరు చేతికిచ్చి పంపాడు అతను తీసుకువచ్చి పెట్టి వెళ్లగానే, ఇంద్రమోహన్ వచ్చాడు

"రండి ... మీకోసమే చూస్తున్నాను ఎలా వుంది మోటార్‌బైక్ ?"

"చాలా బావుంది. మీకోసమా?" ఆశ్చర్యంగా అడిగాడు

"ఏం నడుపకూడదా ?"

"కాదని ఎలా అనగలను. ' నసిగాడు.

"అబ్బే! నేను నడపడం మీకు బొత్తిగా నచ్చలేదని మీ ముఖం చెబుతుంది" అన్నది నవ్వును బిగబట్టి

"మీరు చాలా పొరపడుతున్నారు. కావాలంటే మీకు నేర్పిస్తాను..." అన్నాడు.

"అయితే మీకు నడుపటం వచ్చన్నమాట."

"ఆహా! ఒక్క స్నేహితుడికి హాస్టల్లో వాహనం వుంగాటే అది ఉమ్మడి వాహనం అవుతుంది కాలేజిలో అప్లైడ్ సోషియాలజీ. " అన్నాడు

"నాకు రాదు వద్దు మొర్రో అంటారేమో అనుకున్నాను. అది మీకె" అన్నది తేలికగా.

"పరిహాసం ఆడుతున్నారా ?"

"పరిహాసం పనులయిపోయాక తీరికగా ఆడుదాం నిజంగానే మీకే అందులో నా స్వార్థం లేకపోలేదు. త్వరగా పనులు కావాలని..." అన్నది తన కంత పెద్ద గిఫ్ట్ ఇచ్చానుకదా. ఒక్కఅడుగు ముందుకు రాడేం జడపదార్థం అనుకుంది

"నా స్వార్థం అని అనకపోతే ప్రేమ కానుక అనకూడదూ? చూస్తాను..." అనుకున్నాడు ఇంద్రమోహన్

జరిగిన కథ 13 స్నేహితులు విశ్వం, ఇంద్రమోహన్, పాషా, స్యామ్సన్, చక్రిలు విహార యాత్ర ముగించుకొని హైదరాబాద్ చేరినపుడు ఇంద్రమోహన్ ఐ డి.పి ఎల్‌లో ఇంటర్వ్యూకి వెళ్ళగా, మిగిలిన స్నేహితులు, అక్క సుగుణ, బావలతో కలిసి ఒక సంబంధం చూస్తాడు విశ్వం. ఆమె శ్రీహరి, రుక్మిణిల ఏకైక కుమార్తె డాక్టర్ రూప ఆమె ఆహ్వానంమీద ధనికుడైన విశ్వం బీదవాడైన ఇంద్రమోహన్‌తో నర్సింగ్‌హోమ్ చూడటానికి సాగర్ వెళ్తాడు కానుకలన్నా కోరలేదన్న కారణంగా తనకు, తన చెల్లెలు పూర్ణకు కుండమార్పిడి సంబంధం విఫలమవడం, ఉద్యోగ ప్రయత్నంలో మోసగింపబడడంవల్ల ఇంద్రమోహన్ నిరాశా నిస్పృహలకు లోనవుతాడు. రూప తండ్రి విదేశాలకు వెళ్ళిన సమయంలో ఇంటి వ్యవహారాలు చూసే ఉద్యోగం చేస్తూ ఆమె నడవడి కనిపెట్టటానికి ఇంద్రమోహన్‌ను పంపుతాడు విశ్వం. రూప దూరపు బంధువైన శోభన్, ఇంద్రమోహన్‌లతో చనువుగా ఉండటాన్ని క్లినిక్ ప్రారంభోత్సవానికి వచ్చిన విశ్వం గమనిస్తాడు దురలవాట్లకు లోనయిన విశ్వం ప్రవర్తనను గురించి రూప, ఇంద్రమోహన్‌ని ప్రశ్నిస్తుంది. ఇంద్రమోహన్‌కు తప్పిపోయిన సంబంధం తాలూకు అమ్మాయి, సావిత్రి, అబార్షన్ చేయించుకొనే నిమిత్తమై రూప నర్సింగ్‌హోమ్‌లో చేరుతుంది. రూప, ఇంద్రమోహన్‌లు మరింత సన్నిహితులవుతారు. తనకు, శోభన్‌కు అక్రమ సంబంధం అంటకట్టాడని విశ్వాన్ని, డైరీ చూచి ఇంద్రమోహన్‌ని, వెళ్లగొడుతుంది రూప. ఉన్న ఇల్లు కూడా అమ్మి పూర్ణకు పెండ్లిపనులు జరుపుతుండే సమయంలో, ఇంద్రమోహన్‌కు బ్యాంకులో ఉద్యోగం వస్తుంది. ఇంద్రమోహన్ 'దొంగ' అని తెలిసి పీటలమీది పెండ్లి భగ్నమయ్యే సమయంలో, ఇంద్రమోహన్ డైరీ ఆ సాంతం చదివిన రూప వచ్చి నిజం చెప్పినా పూర్ణ ఆ వివాహానికి అంగీకరించదు ఉన్నంతలో శోభన్‌కు, పూర్ణకు వివాహం జరిపిన పిదప, ఉద్యోగంలోకి ప్రవేశిస్తాడు ఇంద్రమోహన్. కాలుకి దెబ్బ తగిలిందనే మిషతో ఇంద్రమోహన్, రూప నర్సింగ్‌హోమ్‌కి వచ్చి మేనేజరుగా పని చేస్తున్న దామోదర్ గుట్టు బయటపెడతాడు.

లక్ష్మి నర్సింగ్‌హోమ్ నిర్మాణము, అనుకున్న శాఖల ప్రారంభము చాలా ఘనంగా జరిగింది. ఆ ఫంక్షన్ రోజు పని కల్పించుకుని హైద్రాబాద్ వెళ్ళిపోయాడు ఇంద్రమోహన్ అది చాలా బాధగావుంది రూపకు. తను ఎంత అభిమానించిన వ్యక్తి, దాని సత్వర నిర్మాణానికి మూలపురుషుడు, అతను. గతించిన విషయము అతనింకా మరిచిపోలేదన్నమాట. అప్పటికే రాత్రి పదిగంటలు దాటింది. ఆ సమయములో వెళ్లటం క్షేమం కాదని, మూతలుపడుతున్న కళ్లతో పడక చేరింది

ఇంద్రమోహన్, ఆమె కలసి, నిర్మాణం పూర్తిచేశారు కాబట్టి అతడిని అభిమానిస్తుందని భావించిన శ్రీహరిగార్కి ఈ చిక్కుముడి అర్థం కాలేదు. తాతయ్య గంభీరంగా వుండిపోయారు

మర్నాడు ఉదయం వచ్చిన అతిథులతోనే సరిపోయింది. ఏ చిన్న శబ్దం అయినా ఇంద్రమోహన్ వచ్చాడని భావించింది రూప. అతను రాలేదు. ఒకవిధంగా తనే చొరవతీసుకోవాలి. అతను యెన్నో విధాలుగా ఆలోచిస్తాడు. ఆస్తి, అంతస్తు, చదువు తమిద్దరి మధ్య అడ్డుగోడలా ఉంది. అది ఛేదించుకుని అతను తనంతట తాను రాలేడు. ఒంటరితనం, యాంత్రిక జీవితంతో అలసిపోయింది. ఏదో మార్పు కావాలి ఇదీ అని చెప్పలేకపోయినా, ఇంద్రమోహన్ సమక్షంలో తాను పొందే అనుభూతి, ఆనందం అనిర్వచనీయమైనది అది తనకు శాశ్వతం కావాలి. అతని సహచర్యం సర్వం మరిచిపోవాలి. ఒకరిని ఒకరు బాగా అర్థం చేసుకున్నారు

మెల్లగా కారు ఇంద్రమోహన్ ఇంటివైపు పోనిచ్చింది. రాజ్‌దూత్‌ను చూచి ఆమె ముఖం వికసించింది తలుపు తీసే వుంది. ముందు గదిలో జయమ్మ ఒత్తులు చేసుకుంటుంది.

"పూర్ణ రాలేదాండీ ?" అని ప్రశ్నించింది. ఇంద్రమోహన్ యెక్కడ అని అడగటానికి ఇబ్బందిపడుతూ

"నువ్వామ్మా, దా కూర్చో." ఆమె కుర్చీ చూపింది.

"పూర్ణను అత్తగారు వాళ్లింటి దగ్గరే ఉంచేయమందమ్మా. ఎప్పటికయినా వాళ్ల ఇల్లు చేరవలసిన పిల్లే కదా అని వుంచేశాను. ఆ అత్తగారి

గడుసుదనం చూడమ్మా, మేం యిస్తామన్న అయిదువేలు యిస్తే, మొత్తం బ్యాంకిలో వేసి, నర్జీ కాపురం పెట్టటానికి పంపుతుందట'' అన్నది దిగులుగా.

''శోభన్ ఏమన్నాడు ?''

''ఏమంటాడమ్మా ! స్కాలర్‌షిప్పో ఏందో గవర్నమెంటోళ్లు యిస్తారట. అది వచ్చాక తీసుకువెడతానన్నాడు'' అన్నది. రూపాదేవి తను చెప్పేది శ్రద్ధగా వినక అటు యిటు చూస్తోందని గ్రహించింది.

''ఈయన కూరలు తెస్తానని వెళ్లాడు. ఇంద్రుడు మోటార్‌బైక్ యిచ్చిరావాలమ్మా పని అయిపోయింది అన్నవాడు ఎక్కడకు వెళ్లాడో...'' అన్నది ఒత్తుల డబ్బా మూసివేస్తూ.

''వస్తే నేను రమ్మన్నానని చెప్పండి.'' లేచిందామె. అక్కడ నిరాశే కల్గింది.

''కాఫీ పుచ్చుకుని వెళ్దువుగాని వుండమ్మా.''

''మళ్లీ వస్తానండీ...'' బయటికి వచ్చింది. ఆమె మనసు ఇంటికి వెళ్లటానికి మనస్కరించలేదు. అలా క్రింది రోడ్డుగుండా లాల్‌బహద్దూర్ కెనాల్ వైపు వెళ్లాలని మెల్లిగా కారును పోనిచ్చింది. క్రిందికి దిగుతుండగా అకస్మాత్తుగా ఆమె దృష్టి నీళ్ళల్లో కాళ్లు వ్రేళ్లాడదీసి కూర్చున్న ఇంద్రమోహన్ మీదికి మళ్లింది. అతను తనలాగే సతమతమవుతున్నాడా ! ఆలోచించింది, రెండు నిమిషాలు. వెనుకగా వచ్చిన లారీ బొంయి, బొంయిమని గోల మొదలుపెట్టింది. తన పొరపాటు తెలుసుకుని కారు ప్రక్కగా పార్క్‌చేసి, నడచి వెళ్లింది ఏకాగ్రతతో నీటిలోని తన ప్రతిబింబం చూచుకుంటున్నాడు. తన తల ప్రక్కనే రూప తల కనిపించేసరికి ఉలిక్కిపడ్డట్టు యిటు తిరిగాడు.

''ఇంద్రా...'' ఆమె గొంతు ఆమెకే క్రొత్తగా వినిపించింది. ప్రక్కనే కూర్చుని అతని భుజంమీద గడ్డం ఆన్చింది. అతనింకా ఆ పిలుపు తనను పిలిచిందా, భ్రమపడుతున్నానా అని ఆలోచిస్తున్నాడు అపనమ్మకంగా ఆమెవైపుచూడబోయాడు.

''వద్దు ఇంద్రా ! కొన్నిరోజులుగా మనసు, శరీరం విశ్రాంతిలేక అల్లాడిపోతున్నాయి. ఇప్పుడెంత విశ్రాంతిగా వుందో...'' అన్నది అతని భుజంమీది నుండి గడ్డం తీయకుండానే.

''రూపా...''

''గారూ అనవేం ?'' నవ్వి గడ్డంతోనే అతని భుజం చక్కిలిగింత పెట్టింది.

''నేనెందుకు వచ్చానో తెలుసా ?''

''ఊఁ ... నిన్న ఫంక్షన్‌కు రానందుకు నాతో దెబ్బలాడటానికి వచ్చారు...''

''అబ్బబ్బ రులు, గారెలతో చంపేస్తున్నారు.''

''డాక్టరును చంపితే వచ్చే నష్టం నాకు తెలియనిదికాదు'' అన్నాడు చిన్నగా నవ్వి. సాగర్ జలాల మీదుగా తేలి వచ్చే చల్లని గాలి, శరీరాలను తాకి హాయిని గొల్పుతోంది. పశ్చిమాద్రి వైపు పరుగెడుతున్న సూర్యుడి కాంతి తగ్గి, అరుణవర్ణం దాల్చి, గమత్తుగా, మత్తుగా అనిపించింది. అతను మృదువుగా ఆమె గడ్డం తొలగించి, ఆమె కభిముఖంగా తిరిగాడు.

''ఈ వాతావరణం చూస్తే ఏమని పిస్తుంది ?'' కంటికొసలలోని మెరుపు అతని కంట పడకూడదని తల వాల్చింది. అతను యెందుకో అనవసరంగా ముఖం తుడుచుకున్నాడు.

''ఏమనిపిస్తుంది ! హాయిగా ఈ ఒడ్డున, ఆ బండమీద కూర్చుని మూడు రాళ్లు ఏరి పొయ్యి పెట్టుకుని, ఓ మట్టికుండలో అన్నం ఉడకేసుకుని, ఆవురావురుమనే-ఆకలితో ఆ వుడికీ వుడకని అన్నం తింటూ, అవతల గట్టు చూస్తుంటే యెంత అద్భుతంగా వుంటుంది...'' అతన్ని మాట్లాడనియ్యలేదు. చటుక్కున చేత్తో అతని నోరు మూసింది. కోపంగా చూచింది.

''ఒట్టి జడపదార్థం ! యువతీయువకులకు ఈ పరిసరాలు చూస్తే ఆకలిట, ఉడికీ ఉడకని అన్నమట గుర్తుకు వచ్చేది ! బకాసురుడి తమ్ముడు యెక్కడో...'' చిరుకోపం ప్రదర్శించింది. అతను పక్కున నవ్వాడు, తన నోటికి అడ్డంగావున్న ఆమె చేతిని తీసుకుని గుప్పిట్లో బిగించాడు.

''మరెన్నో, మరింకెన్నో కోర్కెలు కల్గుతాయి. అని బయటపెడితే గూబ గుంయిమంటుంది.''

''ఎన్నిసార్లు అనిపించామో...''

''గూబ కాకపోయినా బుర్ర గుంయిమంది...''

''ప్లీజ్ ! ఇంద్రా ఆ విషయం మరిచిపో'' అన్నది అర్థింపుగా.

''నిజంగా నమ్మమనే అంటున్నావా ?'' కళ్ళల్లోకి లోతుగా చూచాడు.

''ఇంద్రా !'' దెబ్బతిన్నట్టు చూచింది

''రూపా ! ఇంతవరకు నాకు జరిగిన అనుభవాలరీత్యా, నా అదృష్టంపై నాకు నమ్మకంలేదు.''

''ఇది అదృష్టమా ?''

''కాదా ! మనిద్దరికి దేనిలో పోలిక...''

''మీరిన్నాళ్లూ నన్ను యింకా ఆస్తులతో అంతఃస్తులతో పోలుస్తున్నారా ?'' కినుకగా అడిగింది.

''చూడు రూపా ! జీవితాలు ముడి వేసుకుంటున్నప్పుడు మనసువిప్పి మాట్లాడుకోవాలి. సంఘములో పాతుకుపోయిన పాత భావాలు కొన్ని వున్నాయి. వాటిని ఉల్లంఘించాలంటే ధైర్యం, ఆ తరువాత యెదురయిన సమస్యల నెదురుకునే సాహసం...''

''చాలు. ధైర్యం, సాహసం నాకు పుష్కలంగా



వున్నాయి ఇన్ఫిరియారిటీ కాంప్లెక్స్ నీలో తలయెత్తుతుందేమో చూచుకో..." అన్నది పదనుగా

"ఆ విషయములో నిశ్చింతగా వుండు రూపా..." ఈసారి చొరవగా ఆమె చెయ్యిపట్టి దగ్గరకు లాక్కున్నాడు అతని భుజంపై తల ఆన్చింది నీళ్లలో కదులుతున్న ప్రతిబింబాలు కనిపించాయి అతని చేయి ఆమె మెడ నుండి, వీపు పైకి జారింది ఆ స్పర్శలోని చల్లదనం తీయగా ఒళ్ళంతా ప్రాకింది ఆమె అణువణువు పులకరించిపోయింది అప్రయత్నంగా కళ్లు చెమర్చాయి

"రూపా!"

"ఇంకా సందేహాలు, సమస్యలు మిగిలి వున్నాయా." తల లాగి, అతనికి అభిముఖంగా కూర్చుంది

మోహనరూప

వరుడిని చూచే తీరికలేదు అయినా చూచాం, మీ విశ్వానికేం కన్ను ఒంకరా, కాలు ఒంకరా..."

"బుర్రే ఒంకర!"


"బుర్రలోకి దూరి చూస్తావా ఏమిటి?"

ఆమె చేయి తీసుకుని పంపకు ఆన్చుకున్నాడు ఇంద్రమోహన్

"మరి రేపు నన్ను చూడ్డానికయినా తీరిక వుంటుందా?"

"ఉహుం! నా ఉద్యోగం, బాధ్యత నాకంటే నీకే బాగా తెలుసు. అందుకే తీరికకోసం పోట్లాడాం మువ్వ" అన్నది ఆమె నవ్వు మల్లెలు వెదజల్లినట్టు అనిపించింది

సంధ్య చీకట్లు అలనుకున్నాయి నీడలు గమత్తుగా కనిపించాయి



"కన్నీళ్లా! . యెందుకు?" కంగారుగా అడిగాడు.

"ఎందుకా! యింత చదివాను, అంత డబ్బుంది. ఏ సింహాసనమైనాలేని ఇంద్రుడిని పెళ్లాడే దురదృష్టం పట్టినందుకు బెంగ..." అన్నది నవ్వుతూ, వెటకారంగా.

మధ్య వేలుతో కన్నీరు మీటివేశాడు అతను నవ్వాడు

"ఒహో! అదా బెంగ? తాతయ్య చూడక, అతను మెచ్చకపోతే అచ్చమైన ఆయన పెద్దరికం దెబ్బతింటుందేమోనని కన్నీరెట్టుకున్నావనుకున్నాను" అన్నాడు

"తాతయ్య నాకు సంబంధం చూచాడని చెప్పొద్దులే. నాకు ఈ చదువుతో ప్రేమించి,

అతను లేచి, ఆమెకు చెయ్యి అందించాడు ఆమె అరచేతిలో సున్నితంగా పెదవులతో స్పృశించింది.

"ఊం ... లే రూపా! ఏ పోలీసువాడయినా చూస్తే మనిద్దరిని లాకప్‌లో వెయ్యగలడు."

"ఎందుకు?" అన్నది లేస్తూ.

"నిన్ను నేను లేవదీసుకొచ్చానని అభియోగంతో."

"మరీ బావుంది. ఓ... హైదరాబాద్‌లో ఎవర్నో అరెస్ట్ చేసినట్టు చదివాను..." అన్నది, అతని చెయ్యి పట్టుకుని నడుస్తూ.

"ఇలా నడుస్తుంటే ఏమనిపిస్తుంది!" ఈసారి ఇంద్రమోహన్ అడిగాడు

"నీలాంటి జడపదార్థం ప్రక్కన నడుస్తున్నందుకు, ఆ నీళ్లలో నిన్ను త్రోసి నేను దూకుదాం అనిపిస్తుంది" అన్నది చిరుకోపంగా

"నాకలా అనిపించటంలేదు, సప్తపదిల వుంది. రూపా, జడుడని అన్నావ్ కదూ!"

"మహా కానట్టు." అన్నది కవ్వింపుగా

"నువ్వెంత కవ్వించినా, నా నియమా నాకున్నాయి మరోసారి అలాంటి మాటలనకు.. అన్నాడు ఈసారి అతని కంఠం గంభీరం మారిపోయింది.

"అందుకే ... అందుకే నువ్వంటే ఇష్టం. ఇంద్రా. ." అని గొణుక్కుంది

"మేడమ్‌గారు ఏమిటో సెలవిస్తున్నారు?" తమాషాగా అడిగాడు.

"మాకు కొన్ని నియమాలున్నాయని కార్లో కూర్చుంది అతనొచ్చి కూర్చోగానే తలుపు వేసింది

ఇద్దరూ దిగారు, ఇంద్రమోహన్ ఇం ముందు

"ఇంట్లోకి ఎందుకు? నేను వెళ్లిపోతాను

తాతయ్య కంఠం వినిపించటంతో యిద్దరు అప్రయత్నంగా ముందుకు నడిచారు

"రామలింగంగారూ! పెద్దవాడిని, ఆడపి తరపు వాడిని, వచ్చి అడుగుతున్నా అంగీకరించండి..."

"చూడండి, అబ్బాయి, అమ్మా ప్రేమించుకున్నారని, ఏదో కారణంచేత కోపా పెంచుకున్నారని తెలియదు. మీ అమ్మాయి వా స్నేహితుడికి వాగ్దత్త అని మాత్రమే తెలుసు. .'

అతని మాటలు మధ్యలోనే త్రుంచేశాడ తాతయ్య "తస్సదియ్యా! మారుతున్న కాల అర్థంచేసుకోలేదు. ఏదో వున్నవాడని సరదాపడి మాట వాస్తవమే. తాంబూలాలు పుచ్చుకున పెళ్ళిళ్ళే ఆగిపోతున్నాయి."

"అది సరేనండీ, వాడేం చిన్నకుర్రాడా మే చెబితే వినటానికి. అలాంటి పోట్లాట ఏదయినా వుంటే వాళ్లే రాజీపడతారు..." అన్న రామలింగ చీకట్లో నుండి, లైటు వెలుగులోకి వచ్చి రూప, ఇంద్రను చూచాడు.

"అదిగో వాళ్లే వచ్చారు..." అన్నాడ రామలింగం అలా ఇద్దరూ కలిసి రావటం చూ తాతయ్య ఆనందంగా కళ్లు చికిలించాడు ఇంద్రమోహన్ నమస్కరించి, రూపకు మోచేతో పొడిచాడు ఆమె వచ్చి, తాతయ్యకు, రామలింగాని నమస్కరించింది.

"తస్సదియ్యా! పాతికేళ్లు పెంచి పెద్దజేసిన వారికంటే సంవత్సరం పరిచయంలో ఎంత అధికారం సంపాదించావయ్యా ఇంద్రయ్య' ఇద్దరినీ దగ్గరగా తీసుకున్నాడు జయమ భుజాలనిండుగా పమిట లాక్కుని కాఫీ గ్లాసులున్న ట్రే పట్టుకుని వచ్చింది

తాతయ్య చెయ్యి మృదువుగా ప్రక్కకుతీసి వెళ్లి ట్రే తీసుకుంది రూప.

"ఆహా! కాబోయే కోడలి లక్షణం ప్రదర్శిం చావ్." తాతయ్య పెద్దగా నవ్వాడు. ఆమె పెద్దవా కిచ్చి, ఇంద్రమోహన్‌కి ఇవ్వబోయింది. నోటి అందించమన్నట్టు కళ్లతో సైగ చేశాడు. తలమీ పోస్తానన్నట్టు బెదిరించింది.

పెరుగుతున్న సంవత్సరాలు
కాల్షియం-శాండోజ్®
సంవత్సరాలు








పాప పుట్టక ముందు నుంచే, పాప యొక్క పళ్ళూ ఎముకలూ రూపొందటం మొదలెడతాయి పసిదనం నుంచీ, పెరిగే వయస్సులో అంతా కూడా కాల్షియం ఎంతో కీలకమైనది

మీ పాపకి గనక, పెరుగుతూన్న ఏ దశలోనైనా సరే, అవసరమైనంత కాల్షియం లభించకపోతే, తరవాత ఎంత యిచ్చినా ప్రయోజనం ఉండదు అందుకే నేడే మీ పాపకు కాల్షియం-శాండోజ్ యివ్వడం మొదలెట్టండి రోజుకు నాలుగు కాల్షియం-శాండోజ్ బిళ్ళలు గనక యిస్తే, అవి పెరిగే దశలోని ఆ ఏళ్ళలో అత్యవసరమైన కాల్షియంను సమకూర్చి, గట్టిపళ్ళనూ, పటిష్టమైన ఎముకలనూ రూపొందిస్తాయి విటమిన్ సి, డి మరియు బి¹²తో పటిష్టం చేయబడిన కాల్షియం-శాండోజ్ బిళ్లల్లో, పిల్లలకి యిష్టమయ్యే రుచిగల వెనీలా సువాసన ఉంది

కాల్షియం-శాండోజ్
స్విట్జర్లాండ్‌లోని శాండోజ్
వారు రూపొందించినది,
ప్రపంచంలోని
అత్యుత్తమమైన కాల్షియం.

ఇప్పుడు
అమోఘమైన
కొత్త ప్యాక్‌లో
దొరుకుతోంది.
ఎక్కువ ధర
పెట్టకుండానే.



కాల్షియం-శాండోజ్®
గట్టిపళ్ళు, పటిష్టమైన ఎముకల కోసం

SANDOZ

daCunha/CS/26 TEL

''నువ్వూ తీసుకోమ్మా'' జయమ్మ మిగిలిన గ్లాసు రూపకు అందించింది.

''ఈరోజే శ్రీహరికి చెప్పి ముహూర్తాలు పెట్టిస్తాను'' తాతయ్య మాటను అందరూ ఆమోదించారు

27

రైలుబండి లయబద్ధంగా శబ్దం చేస్తూ విశాఖ నుండి విజయవాడ వైపు పరుగెత్తుతోంది. ఇంద్రమోహన్ ఆవులిస్తూ సమయము చూచాడు. పదిన్నర అయింది. ఫస్ట్ క్లాసు కంపార్ట్మెంటులో తాను, రూప ఇద్దరే ఉన్నారు. విజయవాడలో యెవరయినా రావచ్చు. తన తొడమీద ఉన్న రూప తలను దిండుమీదికి చేర్చి లేచి ఒళ్ళు విరుచుకున్నాడు. ఎదుటి సీటుపై బెడ్‌షీటు, దిండు వేసుకున్నాడు. జోకొట్టినట్టుందేమో నిశ్చింతగా నిదురబోతుంది అనుకున్నాడు. దుప్పటి ఆమె గొంతువరకు కప్పాడు. వంగి ఆమె నుదురు ఒక ప్రక్కగా ముద్దు పెట్టుకున్నాడు. నెల రోజులుగా హనిమూన్ ట్రిప్‌లో ఉన్నారు తెల్లవారితే, హైద్రాబాద్‌లో ఉంటారు. స్యావ్ ఇచ్చే పార్టీకి అటెండ్ అయి, సాగర్ వెళ్ళిపోవాలి. ఎప్పి తన ప్రక్కమీద వాలాడు యెన్నో పుస్తకాలు బుట్టలో పెట్టుకున్నా చదువటమే కుదురలేదు. పైనున్న పుస్తకం చేతిలోకి తీసుకున్నాడు. శోభన్ తనకు ప్రత్యేకంగా బహూకరించిన అడవి బాపిరాజుగారి కోణంగి నవల అది. అది తీసి పేజీలు తిప్పగానే ఓ ఉత్తరం క్రింద పడింది. అది తీసుకున్నాడు. తను కారెక్కుతుండగా వచ్చింది గబ, గబ చదివి, పైనే పుస్తకంలో పెట్టాడు ఈ నెల రోజుల్లో తనకు ఏం తెలియలేదు. తనకు రూప, రూపకు తనుగా గడిపారు. ఇప్పుడు తమిద్దరు నెల రోజుల క్రితం వివాహం చేసుకున్న దంపతుల్లా లేరు. యెన్నో సంవత్సరాల పరిచయంలా ఉంది. ఒకరికొకరు యెంతో చేరువ అయినట్టుంది

''ఇంద్రా !...'' గొణిగినట్టు పిలిచి అటు తిరిగి పడుకుంది రూప.

''ఏమిట రూపా ?''

''విజయవాడ వచ్చిందా ?''

''ఇంకా రాలేదు'' అన్నాడు ఉత్తరం విప్పాడు

డియర్ ఇంద్రా !

నన్ను నువ్వు సంకుచితుడు అన్నా, మరేమన్నా పరవాలేదు వక్రం అన్నదాంట్లో పొరపాటేం లేదు. నాకు కాలేజి చదువులు చదివిన అమ్మాయిలపై నమ్మకం లేదు. ప్రతీ పురుషుడు తన భార్య పవిత్రంగా ఉండాలని కోరుకుంటాడు. నేను ఆ కోవకు చెందినవాడినే అనుమానాలకు, అపార్థాలకు తావుండరాదని ఒక అమాయకురాలిని, పల్లెటూరి పిల్లను వివాహం చేసుకుంటున్నాను. ప్రేమలు, నాగరికత సోషియల్‌గా తిరగటం అనే పదాలకు అర్థం తెలియని అమాయకురాలు. అంతేవాసులే కాని వాళ్ల నాన్నకు ఆడంబరాలు గిట్టవు మన మధ్య యెన్ని కలతలొచ్చినా మనం స్నేహితులమే అన్నవరంలో జరిగే మా వివాహానికి నువ్వు తప్పక రా. నువ్వూ ఓ ఇంటివాడవయితే చూడాలని ఉంది. —నీ విశ్వం.

గాఢంగా నిట్టూర్చాడు. 'ఈ రూప పూర్తిగా నన్ను పిచ్చివాడిని చేసింది. వాడికి శుభాకాంక్ష లయినా పంపలేదు. అనుకున్నాడు. తన వివాహం రోజు టమ్మని విశ్వానికి ఉత్తరం వ్రాస్తే రూపాదేవి చింపేసింది. ఇప్పుడా ఉత్తరం చూస్తే మండిపడుతుంది' అనుకున్నాడు. దాన్ని చిన్న, చిన్న ముక్కలు చేసి, కిటికీలోనుండి బయటకు గిరాటు వేశాడు

''ఏమిటి... ఆఁ...'' ఆవులిస్తూ లేచి వచ్చింది రూప.

''ఏదో చెత్తకాగితం'' అన్నాడు

''ఊఁ...'' ఆమె తూలినట్టు లేచి వచ్చి అతని ప్రక్కన పడుకుంది. అతని గుండెలమీద తల వాల్చింది

''పోని విజయవాడలో నాల్గురోజులుండి పోదామా !''

ఆమె జుట్టులోకి వేళ్ళు పోనిచ్చి, చిన్నగా నవ్వాడు

''నీది ఇష్టారాజ్యం ! నాది ప్రభుత్వ ఉద్యోగం...'' అతన్ని మాట్లాడనివ్వలేదు. ఇద్దరూ తన్మయావస్థలో ఉండి, బండి వేగం తగ్గిందికూడా గమనించలేదు.

''మిస్టర్...'' అంటూ తలుపు బాదిన చప్పుడుకు ఇద్దరూ ఉలిక్కిపడ్డారు. మరోసారి తమకంగా దగ్గరగా తీసుకుని, పెదవులు, గడ్డం ముద్దు పెట్టుకుని వదిలాడు. ఆమె కంగారుగా లేచి తన సీటుమీద పడుకుని నిండా ముసుగు పెట్టింది

''ఏయ్ రూపా ! తలుపు తియ్యి.''

''ఉహూఁ ! నువ్వే తియ్యి'' అన్నది, ముసుగు తియ్యకనే. బయట నుండి మాటలు, తలుపు కొట్టడం వినిపించింది.

ఇంద్రమోహన్ లేచి తలుపు తీశాడు. గార్డ్ తనలో తను నవ్వుకోవటం చూచి పట్టుపడిన దొంగలా, ఏం ఎరగనట్టు మంచి నిదురలో నుండి లేచినట్టు ముఖం పెట్టి బుద్ధిమంతుడిలా కూర్చున్నాడు.

''రండి ... పై బెర్త్‌లే మీ యిద్దరివి. మీకు .. అయిమీన్ లేడీస్‌కు ఏదయినా కష్టం అనిపిస్తే, మీలో మీరు అడ్‌జెస్ట్ అవ్వవచ్చు.'' గార్డ్ ఆగంతకుడితో ఇంగ్లీషులో చెప్పాడు. బుట్ట పట్టుకుని ముద్దబంతిపువ్వులా వున్న అమ్మాయి ముందు, ఆ వెనుక సూట్లో విశ్వం వచ్చారు.

''హాయ్ విస్సీ ! ...'' ఇంద్రమోహన్ లేచి, అమాంతం స్నేహితుడిని కౌగిలించుకున్నంత పని చేశాడు.

''ఇంద్రా ! నువ్వా, ఎక్కడినుండి ? ఏమిటి కథ ?''

''హ...మూన్ ట్రిప్ నుండి. సిమ్లా, అలహాబాద్ ... కలకత్తా వచ్చాం. రెండురోజులు విశాఖపట్నంలో ...ండి ఇంటికి బయలుదేరాం మీరు హనిమూన ...కుండేనా ?'' ఉత్సాహంగా అడిగాడు. కుతూ... గా వంగి ఒక మూలకు సామాన్లు సర్దుతున్న అమ్మాయిని చూచాడు. రవ్వల ముక్కుపుడక తళుక్కున మెరిసింది.

''కూలి సార్...''

''రా ఇంద్రా, కాసింత కాఫీ త్రాగి, కూలి ఇచ్చి వద్దాం...'' చెయ్యిపట్టి లాగాడు ఇద్దరు బయటికి వెళ్ళారు.

''సావిత్రీ ! సామాన్లు జాగ్రత్త.'' హెచ్చరించి దిగాడు విశ్వం.

ఇంద్రమోహన్ బొమ్మలు ముడుచుకున్నాయి కూలికి డబ్బులిచ్చి కాఫీ పట్టించుకువచ్చాడువిశ్వం

''చెప్పరా బడుద్ధాయ్ ! చెప్పాపెట్టకుండ వివాహం చేసుకున్నావేం ?''

''రూపకు ఇష్టంలేదు అందరికి ఆహ్వానాలు పంపటం...'' కాఫీ సిప్ చేస్తూ చెప్పాడు.

''మైగాడ్ ! నువ్వు...రూపను చేసుకున్నావా ?'' కాఫీ కప్పు వదిలేసేవాడే కాని, కాస్తలో అది రైల్వే వారిదని గుర్తుకు వచ్చినట్టుంది.

''అవును...'' అన్నాడు చిరునవ్వుతో అతని ముఖకవళికలు గమనిస్తూ

''ఆ చెడి...'' పోయిందని అనలేకపోయాడు స్నేహితుని భార్య, అంతమాట ఎలా అంటాడు ?

''చూడు విశ్వం ! నీలా నేను పెద్ద, పెద్ద ఆశలు ఆశయాలు పెట్టుకోలేదు. నా భార్య ఇలా వుండాలి అలా వుండాలి అని కలలుకనలేదు జీవితంలో వివాహం ఒక ముఖ్యమయిన మలుపు వివాహానికి పూర్వం యెలావున్నారు, ఏమిటి అని కాదు వివాహము తరువాత ఒకరికి ఒకరు లాయల్‌గా వున్నారా లేదా అనేది ప్రశ్న...''

''రూపాదేవిపై అంత నమ్మకం కుదిరిందా ?'' మధ్యలోనే స్నేహితుని మాట త్రుంచివేస్తూ అడిగాడు విశ్వం.

''కల్గిందనే అనుకుంటున్నాను. నీ విషయం చెప్పు'' అన్నాడు, అతనితో తర్కానికి దిగితే లాభంలేదని తెలిసి.

''నా ఉత్తరం అందలేదా ?''

''నేను కారెక్కాక అందింది'' అన్నాడు గార్డ్ విజిల్ వేశాడు. ఇద్దరూ కంపార్ట్మెంటులోకి ఎక్కారు. రూపాదేవి ఇంకా దొంగనిదురపోతోంది



''రూపా! ...'' భుజంపట్టి కుదిపాక, ఆమె ఆవులిస్తూ లేచింది. ముఖానికి చిరునవ్వు పులుముకుని పలకరించింది.

''సావిత్రీ...'' విశ్వం పిలిచి పరిచయం చేశాడు. వాళ్లకు నమస్కరించబోయిన చేతులు ఆగిపోయాయి. సావిత్రి ముఖంలో రంగులు మారిపోయాయి. పలకరించబోయిన రూపను తొడమీద చేతో చరిచి హెచ్చరించాడు ఇంద్రమోహన్.

చూస్తుండగానే ముఖంలో రంగులుమారి స్పృహతప్పి పడిపోయింది సావిత్రి.

''సావిత్రీ!'' కంగారుగా పట్టుకున్నాడు విశ్వం. ఇంద్రమోహన్ నీళ్లు చిలుకరించాడు ఆమె ముఖంమీద. అయిదు నిమిషాలకు కళ్లు విప్పింది. ఆమె కళ్లలో భయం రెపరెపలాడింది. దీనంగా ఇంద్రమోహన్‌వంక చూచింది. ఆ కళ్ళల్లో అర్థింపు భయం చూచి కరిగిపోయాడు. కళ్లతోనే ఆమెను ఊరడించాడు. రూపాదేవి భర్తను గమనించి, తను మాట్లాడబోయికూడా మాట మింగింది. ఫ్లాస్కులోని పాలు తీసి, బ్యాగులోని మాత్ర తీసి ఇచ్చింది.

''యెప్పుడయినా ఇలా వచ్చిందా అమ్మాయ్!''

రాలేదన్నట్టు తలాడించింది. ఆమె ముఖం యెన్నో లంఖనాలు చేసినట్టుగా పాలిపోయింది. యెదురుగా నిలువెత్తు భూతం నిల్చున్నట్టు భ్రమపడుతుంది. ఏ క్షణంలో తన జీవితం బ్రద్దలవుతుందోనని ప్రాణం బిగబట్టుకుని కూర్చున్నట్టు పడకకు చేరబడింది.

''సావిత్రీ! లే పైన పడుకుందువుగాని...'' విశ్వానికి భార్య పరాయి మొగాడి పరుపుపై పడుకోవటం కాస్త ఇబ్బందిగా ఉంది.

''ఆ అమ్మాయి కాస్త కుదుటపడని...'' ఇంద్రమోహన్ వారించాడు. తన భార్యను స్నేహితుడలా చూడటం ఇష్టంలేదు. యెంత జాగ్రత్తగా ఉన్నా ఇలాంటివారు తటస్థపడుతూనే ఉంటారు. ఆ చెడిపోయిన రూపను చేసుకున్నాడు కాబట్టి ఆమాత్రం ఫస్ట్ క్లాసులో ప్రయాణం చేసే అవకాశం వచ్చింది వెధవకు అనుకున్నాడు, కసిగా. ఇంద్రమోహన్ ఆలోచనలు వేరుగా ఉన్నాయి. తాము గుర్తించలేదని నమ్మించాలని అనుకుంది రూప.

''మీ దే ఊరమ్మాయి?''

సావిత్రి మరో రకంగా అర్థం చేసుకుని దిండులో ముఖం దూర్చి బావురుమన్నది.

''ఏయ్... ఏం రోగం వచ్చింది?'' అసహనంగా అరిచాడు విశ్వం.

''విస్సీ! మతిపోయిందేమిట్రా! తల్లి తండ్రులు దగ్గర లేరు. జబ్బు చేసింది, అది భరించలేకపోతుంది.'' అన్నాడుగాని, తమ ఉనికి భరించలేకపోతోందని అతనికి బాగా తెలుసు. తెల్లవారేవరకు కలిసి ఉండాలి. ఈ ఉత్కంఠత భరించలేక ఆ అమ్మాయి ప్రాణం పోయినా, పోవచ్చు. విశ్వం బాత్‌రూమ్‌కన్నా వెడితే రెండు ముక్కల్లో ఆ అమ్మాయికి ధైర్యం చెబుదాం అనుకున్నాడు. కాని విశ్వం భార్యకు అడ్డంగా నిల్చున్నాడు. ఏం చేయాలో తోచలేదు అతను గడ్డం రాసుకుంటూ బయటికి వచ్చాడు. చివరగా ఉన్న క్యాబిన్ దగ్గర గల్లంత జరుగుతోంది.

''సెకెండ్ క్లాసులో ఈ న్యూసెన్స్ ఉంటుందని ఫస్ట్ క్లాసులో ప్రయాణం చేసినా, నాకు పై సీటే ఇస్తారా?'' మిస్ గంగ నిలదీసింది టి.సి.ని. అతను బిక్కమొహం వేశాడు.

''నేను ఏం చేయనండీ! క్రింది సీట్లో ఉన్నావిడకు కాలు నొప్పిట. ఆమె ప్రత్యేకంగా వేయించుకుంది. నేనేం చేయను?''

''ఏట్లో దూకండి. రేల్వేవాళ్లపై రిపోర్ట్ చేసి ఏడు చెరువుల నీళ్లు త్రాగించకపోతే నా పేరు మిస్ గంగే కాదు...''

ఇంద్రమోహన్ బుర్రలో మెరుపులాంటి ఆలోచన వచ్చింది. తమవి రెండూ క్రింది సీట్లే. చిటికె వేశాడు.

''మిస్ గంగా...'' పిన్ని అనబోయి నాలుక కరుచుకున్నాడు.

''ఓ... నీవా! ఇంద్రమోహనా, చంద్రమోహనా ఏదో పేరు ఉండే...'' అన్నది ఆమె ఆలోచిస్తూ.

''ఇంద్రమోహన్ అంటారులెండి. మీ సిస్టర్‌కు పెళ్లి అయిందా మేడమ్...''

''నాకు కాందే నా చెల్లెలికి యెలా అవుతుందయ్యా! ఒక్క సంబంధం నచ్చదు. డబ్బు ఉంటే ఉద్యోగం ఉండదు. ఉద్యోగం ఉంటే అందం ఉండదు. అందం ఉంటే హోదా ఉండదు...''

అక్కడ నవ్వితే చేతిలో ఉన్న బ్యాగు ముఖాన రువ్వగలదని టి. సి. దూరం వెళ్లిపోయాడు. ఇంద్రమోహన్ ఆమెతో మాట్లాడటం ప్రారంభించాడంటే అప్పుడే ముగింపు ఉండదని తెలుసు.

28

''అమ్మయ్య! సావిత్రి ప్రాణానికి ఢోకాలేదు.'' అన్నాడు ఫస్ట్ క్లాసు క్యాబిన్ బోల్ట్ వేస్తూ.

''ఇంద్రా! మీ స్నేహితుడు మనిషేనా?'' పక్క పరుస్తూ అడిగింది రూప.

''మనిషి కాదు మగాడు..'' అన్నాడు, దిండు, దుప్పటి పై బెర్తుపై వేస్తూ. రూప కోపంగా చూచింది.

''నువ్వు అమ్మాయివా?''

''అది నువ్వు సర్టిఫై చేయాలి'' అన్నాడు కొంటెగా నవ్వుతూ.

''షటప్.. నాకు ఒళ్లు మండుతుంది.''

''చైన్ లాగి ఫైరింజన్‌కు ఫోన్ చేయనా?''

''కాదు, మీ స్నేహితుడిని మెంటల్ ఆస్పత్రికి పంపు'' అన్నది కోపంగా.

''విధి చాలా చిత్రమయిన పనులు చేస్తుంటుంది. వాడు కోరిందేమిటి, వాడికి దొరికిందేమిటి? సావిత్రి సంగతి బయటపడితే నువ్వన్నట్టు మెంటల్ ఆస్పత్రికే ఫోన్ చేయాల్సి వస్తుంది'' అన్నాడు, ఆమె పరిచిన పడకపై మఠంవేసుకుని కూర్చుంటూ.

''ఆ అమ్మాయి కూడా అంత భయపడవల్సిన పనిలేదు'' అన్నది చికాకుగా.

''ఆ అమ్మాయి పెరిగిన వాతావరణము అటువంటిది. నోరు జారామంటే విశ్వం లాంటి వారి ముందు ఏమయినా వుందా?'' అన్నాడు వెనక్కువాలి. ఆమె చేయి పట్టి దగ్గరగా తీసుకున్నాడు. ఆమె ప్రక్కన కూర్చుని అతని గుండెలపై తల వాల్చింది. లయబద్ధంగా కొట్టుకుంటుంది.

''ఇంద్రా! ఇంత అపనమ్మకంతో ఆ సంసారము యెలా వుంటుంది?''

''కత్తిమీద సాములా...'' మరింత చేరువగా హత్తుకున్నాడు. కిటికీ అద్దం నుండి వెనక్కు వెడుతున్న చెట్లు, చేమలు, మినుకు, మినుకుమనే నక్షత్రాలు, విద్యుత్ దీపాలు గమత్తుగా కనిపించాయి.

రైలు చక్రాలకు తాళం వేస్తున్నట్టు అతని హృదయం కూడా లయబద్ధంగా కొట్టుకుంటుంది. అతనితో పంచుకున్న ప్రతి క్షణం అపురూపమైనది, అనిర్వచనీయమైనది. మనిషికి కావల్సిందేమిటని రూపాదేవిని అడిగితే తడుముకోకుండా చెబుతుంది.

''ఆప్యాయత, అనురాగం పంచి ఇచ్చే తోడు కావాలని.'' అతను లైటు ఆపడానికి చేయిచాచాడు.

''ఉండనియ్యి ఇంద్రా! ఈ వెలుతురులో, నీ సమక్షంలో ... ఓహ్...'' అన్నది తల అతని హృదయానికేసి రుద్దుతూ.

''స్వర్గం కనిపిస్తుందా!'' అతను ఫక్కున నవ్వాడు.

''స్వర్గం నరకం అంటూ ఎక్కడో లేవు ఇంద్రా! మన చేతుల్లో, మన మనసుల్లో, అనునయించుకోవటంలో వున్నాయి'' అన్నది. అతను స్నేహితులు ఏర్పాటు చేసిన పార్టీ, వాళ్లు వేసే జోక్స్ గుర్తుచేసుకుని నవ్వుకున్నాడు. వారి భావాలకంటే వేగంగా గమ్యం చేరుకోవాలని, కాలంతో పోటీపడాలన్నట్టు, సాగింది ముందుకు గోదావరి ఎక్స్‌ప్రెస్.

(అయిపోయింది)





'అల్లరి పిల్లలు'లో రామకృష్ణ, శరత్‌బాబు

దూరంగా పొమ్మంది ఈ సంఘం దొంగతనం చేసినన్నాళ్ళు దర్జాగా తిరిగి దొరలా బ్రతికాడు మోహన్ దొంగతనం మాని, మనిషిగా బ్రతుకుదామంటే ఎదురుదెబ్బ తీసింది ఈ లోకం. అతని నమ్మకం నిరాశ అయ్యేసరికి ఆవేదనతో మనస్సు నిండిపోయింది. అందుకే ఆవేశంతో ఆ భగవంతుడ్ని అలా ప్రశ్నించాడు మోహన్.

చంద్రమోహన్‌కు కలిగిన పై ఆవేదన, ఆవేశం, ఆగ్రహాలకు సహేతుకమైన కారణాలు తెలుసుకోవాలంటే శ్రీ విజయలక్ష్మి మూవీస్‌వారి ''రిక్షా రాజీ'' వర్ణచిత్రం చూడాల్సిందే.

"రాజీ"గా కళాజ్యోతి

''రిక్షారాజీ''గా కళాజ్యోతి కుమారి జయచిత్ర నటించిన ఈ రంగుల చిత్రానికి శ్రీ డి యస్. ప్రకాశరావు కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వం బహుదా ప్రశంసనీయంగా పనిచేసాయి శ్రీ జి. వి. యస్ రాజు నిర్మించిన ఈ వెరైటీ చిత్రానికి జంధ్యాల మాటలను, సత్యం సంగీతాన్ని, పి. భాస్కరరావు ఛాయను, భాస్కరరాజు కళను, డి వెంకటరత్నం కూర్పును, శివరాజు, శాస్త్రి ప్రొడక్షన్ను సమకూర్చారు ప్రభాకరరెడ్డి, మోహన్‌బాబు, అల్లు రామలింగయ్య, సారధి, హరిబాబు, రోజారమణి, నిర్మల, జయమాలిని, హలం తదితర ముఖ్య పాత్రలను పోషించారు ఈ చిత్రంలో


గొల్లపూడి "కళ్ళు"
సురేష్‌కు అప్పగింత

గొల్లపూడి ''కళ్ళు'' ఏమిటి? వాటిని సురేష్‌కు అప్పగించడమేమిటి అని ఆశ్చర్యపడుతున్నారా? అవును అలాంటి సంఘటన సంభవించింది

జగమెరిగిన గొల్లపూడి ''కళ్ళు''ను రచించారు ఆ రచనకు సురేష్ అధినేత ఆమోదం లభించింది

ఎప్పుడూ భారీ చిత్రాలేనా... ఒక ప్రయోగాత్మక చిత్రాన్ని, అవార్డుకు అర్హత గల చిత్రాన్ని తీస్తే ఏం? అని రామానాయుడుగారు నిర్ణయించారు.

తనకొచ్చిన ఆలోచనకు న్యాయం చెయ్యగల వ్యక్తి ఎవరా అని శ్రీ నాయుడు అనుకుని... శ్రీ తాతినేని రామారావును దర్శకుడుగా ఎంపిక ... జరిగింది



'రిషి రాజీ'లో జయచిత్ర

సినిమా విశేషాలు

లావు తగ్గాలి....ఆమెకేం....నిక్షేపం

''వయసు పిలిచింది'' చిత్రంలో కుమారి జయచిత్ర నిర్వహించిన పాత్రకు ... ప్రేక్షకుల ప్రశంస లభించడం ఎంత నిజమో ... ఆమె శరీరంపట్ల జనం చెప్పిన విమర్శను ఆమె ఆచరించడం ... భవిష్యత్తుకు ఎంతయినా ఉపకరిస్తుంది.

నటిగా ఆమెకేం తక్కువ. విశేషంగా నటించగలదు. అద్వితీయంగా చెయ్యగలదు. అగ్రనటి తరువాత చెప్పుకోదగిన నటనను ప్రదర్శించగలదు.

అయినా ... ఆమెలో ''మార్పు'' రావాలి అంటున్నారు, ప్రేక్షకులు.

శరీరాన్ని అదుపులో పెట్టుకుంటే ... జయచిత్ర విజయయాత్ర చెయ్యగలదు. ఆమెకు... ఆమెకు పాత్రలిచ్చే దర్శక ... నిర్మాతలకు ... ఆమెకు జీవనాన్ని యిచ్చే ప్రేక్షకులకు ఆమె ''లావు తగ్గడం'' చాలా అవసరం.

ప్రేక్షకులు చెప్పిన విమర్శను ఆమె చెవికి అందచేసింది యీ కలం.

''శిరోధార్యం'' అని కుమారి జయచిత్ర చెప్పింది.

రోజూ ఒక మైలు దూరం ''వాకింగ్'' ప్రారంభించింది. ఇంటిదగ్గర ''వ్యాయామం'' మొదలెట్టింది. ఒక పూట అన్నానికి ''గుడ్‌బై'' కొట్టింది.

మరో మూడు మాసాలలో ప్రజలు ఆశించే ''జయచిత్ర''గా రూపొందడానికి ఆమె తీవ్రంగా కృషి చేస్తానని మాట యిచ్చింది.

రాబోయే ''రావణుడే రాముడైతే...కటకటాల రుద్రయ్య'' చిత్రాలలో తాను స్లిమ్ముగా వున్నదని జనం అంగీకరిస్తారని, జయచిత్ర చెప్పింది.

'ప్రాణం ఖరీదు'లో చంద్రమోహన్, జయసుధ



ఎవడురా ఆపద్బాంధవుడు ?
ఎవడురా అనాధరక్షకుడు ?

అని ఆ భగవంతుణ్ణి ప్రశ్నించాడు చంద్రమోహన్. ఎందుకు ? చెడుగా తిరిగి, చెడ్డగా బతికినన్నాళ్ళు మోహన్‌కు సుస్వాగతం పలికింది ఈ సమాజం. మంచిగా మారి, సక్రమంగా బతుకుదామంటే, దారి చూపించలేదుగదా,



'అతనికంటె ఘనుడు'లో జయప్రద

అక్టోబర్ 15 నుంచి నవంబర్ 10 వరకు కారంచేడులో ''కళ్ళు'' చిత్రీకరణ జరుగుతుంది.

నాగేశ్వరరావుతో "మై ఫేర్ లేడీ" చిత్రీకరణ

ఆంగ్లంలో అత్యధిక ప్రజాదరణ పొందిన ''మై ఫేర్ లేడీ'' చిత్రాన్ని ఆధారంగా తీసుకుని, శ్రీ అక్కినేని కథానాయకుడుగా, ''స్వప్నసుందరి'' జయప్రద నాయికగా తెలుగులో చిత్ర నిర్మాణం చెయ్యడానికి ఒక ప్రముఖ నిర్మాత నిశ్చయించారు.

జనవరి నుంచి శ్రీ అక్కినేని కాల్‌షీట్లు యిచ్చారని, విఖ్యాత చిత్ర నిర్మాత శ్రీ సుందర్‌లాల్ నహతాకు దగ్గరి మనిషి ఒకరు, తెలిపారు.

చిత్రానికి ''ఓ మై డార్లింగ్'' అనేది పేరును నా కలం సూచిస్తున్నది.

నటరత్న వయస్సెంత? ఇరవైఏడా !

మన్నించండి. ఈ ప్రశ్న నాది కాదు. ఒక నార్త్ ఇండియన్‌ది. ఇటీవల డాక్టర్ ఎన్. టి. రామారావుగారు ''సాహసవంతుడు'' షూటింగ్‌లో పాల్గొనే నిమిత్తం నేపాల్ వెళ్లడం జరిగింది.



అక్కడ ఏరోడ్రోమ్‌లో నటరత్న రామారావుగారు, కళాభినేత్రి కుమారి వాణిశ్రీ ప్లేన్‌కోసం వెయిట్ చేస్తున్న సందర్భంలో, ఓ ఉత్తరభారత దేశస్థుడు సడెన్‌గా రామారావుగారి దగ్గరకొచ్చి ''మీ వయస్సెంతండీ'' అని అడిగాడట. అందుకు రామారావుగారు మందహాసంతో మీరే వూహించండి అన్నారట. ''ఇరవైయేడా !'' అని అతడు అడగ్గా, కాదు ''యాభైఏడు'' అని బదులిచ్చారట నందమూరి. ''కళాప్రపూర్ణ'' పట్టభద్రులైన శ్రీ రామారావును యిటీవల ''కళాభారతి'' సాంస్కృతిక సంఘం సన్మానించిన సందర్భంలో నటరత్నగారి వర్చస్సును, యశస్సును ప్రశంసిస్తూ, పై విషయాన్ని, కళాభినేత్రి వాణిశ్రీ ఉదహరించారు. దీన్నిబట్టి మనకొక విషయం స్పష్టవౌతుంది ఏ దేశమేగినా ఎందు కాలిడినా, చంద్రుడికి పోటి చంద్రుడే (రామారావుగారు) అని అర్థమౌతుంది

ముసలితనం పోడానికి
మల్లెమాల చెప్పిన చిట్కా

సహజకవి ఎల్లెమాల సుందరరామిరెడ్డిగార్ని ఓ పెద్దమనిషి ఓ చిక్కు ప్రశ్న వేశాడట. ''ముసలితనం నన్ను మింగేస్తుంది. దీనికి మందేమిటో చెప్పండి'' అని అడిగాడట.

అందుకు రెడ్డిగారు ''ఓ చిన్న చిట్కా చెబుతాను. అలా చేయండి. మీ ముసలితనం పటాపంచలవుతుంది'' అన్నారట. ''ప్రతిరోజూ వేకువజామున అయిదుగంటలకు స్నానంచేసి, నటరత్న రామారావుగారి దగ్గరి కెళ్లి ఓ గంటసేపు మాట్లాడితే, ముసలితనం పోయి, ఎక్కడలేని కుర్రదనం, మరుకుదనం వస్తుంది'' అని సమాధాన మిచ్చారట. శ్రీ రామారావును ఇటీవల ''కళాభారతి'' సంఘం సత్కరించిన శుభసందర్భంలో రామారావుగారి దీక్షాదక్షతలను, క్రమశిక్షణను శ్లాఘిస్తూ పై విషయాన్ని ప్రస్తావించారు సుందరరామిరెడ్డిగారు.

హిందీ రంగంలో తెలుగు ప్రముఖుడు

తెలుగు సినిమారంగంలో ప్రతిభావంతుడుగా

'కరుణామయుడు'లో వెన్నిరాడై నిర్మల



'శ్రీరామ రక్ష'లో ఒక దృశ్యం

సినిమా

రాణిస్తున్న శ్రీ తాతినేని రామారావు ... ఈ ఏడు చివరన హిందీ రంగాన్ని ప్రవేశించబోతున్నారు

విఖ్యాత చిత్ర నిర్మాత లిద్దరు శ్రీ ఏ వి సుబ్బారావు, శ్రీ ఎస్. వెంకటరత్నం హిందీలో నిర్మించడానికి సంకల్పించిన ''ఆలుమగలు, యమగోల'' చిత్రాలకు శ్రీ తాతినేని దర్శకత్వం వహించడం శుభావహం.

రామారావు కొత్త చిత్రాలు

అజయ్ ఆర్ట్ పిక్చర్స్ శ్రీ అక్కినేని ద్విపాత్రాభినయంతో నిర్మించిన ''శ్రీరామరక్ష'' విడుదలకు సిద్ధంగా వుంది ''మన సత్యం'' నిర్మించిన ఈ కమర్షియల్ చిత్రంలో వాణిశ్రీ, జయసుధ నాయికలు. ఈ చిత్రానికి కూడా అన్ని భాషల డిమాండ్ రాగలదని చెప్పొచ్చు

ప్రస్తుతం శ్రీ తాతినేని రామారావు సురేష్ ప్రొడక్షన్స్ తలపెట్టిన ''కళ్లు'' చిత్రానికి, విజయమాధవి పిక్చర్స్ నిర్మించనున్న, అక్కినేనిగారి చిత్రానికి, శ్రీ లక్ష్మి ప్రొడక్షన్స్ నందమూరిగారితో నిర్మించనున్న చిత్రానికి దర్శకులుగా పదవీభారాన్ని నిర్వహిస్తున్నారు

కమలమ్మ కమతం

శ్రీ సి ఎస్. రావు రచించిన నవలకు, ప్రసాద్ ఆర్ట్ పిక్చర్స్ అధినేత శ్రీ ఏ. వి సుబ్బారావు తెరరూపం యివ్వడానికి నిర్ణయించారు. చిత్రం పేరు ''కమలమ్మ కమతం'' రంగులలో నిర్మింపబడే చిత్రానికి శ్రీ ప్రత్యగాత్మ దర్శకుడు. విజయవాడ పరిసర ప్రాంతాలలో సెప్టెంబర్ 20 నుంచి ప్రారంభం గానున్న ''కమలమ్మ కమతం'' చిత్రంలో కృష్ణంరాజు, జయంతి, మాధవి, అల్లు రామలింగయ్య, వంకాయల, విజయలలిత ప్రధాన పాత్రధారులు.

ఈ చిత్రానికి చలపతిరావు సంగీతాన్ని, సెల్వరాజ్ ఛాయాగ్రహణాన్ని, జి. వి. సుబ్బారావు శిల్పాన్ని, కృష్ణస్వామి కూర్పును, మోహన్‌గాంధీ సహదర్శకత్వాన్ని, డిమిట్‌రావ్ సహకార దర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు

ఈ చిత్రాన్ని డిశంబరులో నవయుగ విడుదల చేస్తారు



'సాహసవంతుడు'లో ఒక దృశ్యం

సినిమా

జయప్రదమైన కాశ్మీరు ప్రయాణం

సత్య చిత్ర నిర్మాతలు నిర్మిస్తున్న ''కుమార రాజా'' స్కోప్ వర్ణ చిత్రానికి పక్షం రోజుల అవుట్‌డోర్ షూటింగు ప్రకృతి సౌందర్యానికి నిలయమైన కాశ్మీరులో జరిగింది.

హీరో కృష్ణ ... కుమారి జయప్రద పాల్గొన్న ప్రేమగీతంతోబాటు, చిత్రంలోని నటీనటులందరికీ వర్తించే సన్నివేశాల చిత్రీకరణ కూడా జరిగింది, అన్నారు ప్రచార శాఖ అధినేత శ్రీ మోహన్‌కుమార్.

కాశ్మీరు వైభవాన్ని తిలకించే అవకాశాన్ని, తెలుగు ప్రేక్షకులకు కలిగించిన సత్య చిత్ర నిర్మాతలు ఎంతేని అభినందనీయులు

ఇంతవరకు కృష్ణగారు పోషించిన పాత్రలకు... ''కుమారరాజా'' స్కోప్ వర్ణ చిత్రంలోని పాత్రలకు ఎంతో వైవిధ్యం వుంది. ఎందుకో తెలుసా? మూడు పాత్రలను ఆయన నిర్వహించడమే. ''కుమారరాజా'' స్కోప్ వర్ణ చిత్రానికి జంధ్యాల, మహదేవన్, వి. ఎస్. ఆర్. స్వామి, కోటగిరి గోపాలరావుగార్ల మేధస్సు, దర్శకుడు శ్రీ పి. సాంబశివరావు జనరంజిత చిత్రీకరణకు బాగా సహకరించింది.

ఈ చిత్రంలో కృష్ణ... జయంతి, కృష్ణ... జయప్రద, కృష్ణ... లత ప్రధాన పాత్రధారులు.

లక్ష్మి ఫిలింస్ నుంచి రానున్న మరో వసూళ్ల చిత్రంగా ''కుమారరాజా''ను పేర్కొనవచ్చు. నిర్మాతలు శ్రీ సత్యనారాయణ, శ్రీ సూర్యనారాయణ తలపెట్టే కార్యానికి, దైవానుగ్రహంతోబాటు, జనానుకూల్యం కూడా లభిస్తుంది.

''లారీ డ్రైవర్''

సత్య చిత్ర నిర్మాతలు ఒకే షెడ్యూలులో పూర్తిచేయ సంకల్పించిన మరో స్కోప్ వర్ణ చిత్రమే ''లారీ డ్రైవర్''. హీరో కృష్ణ, కుమారి జయప్రద ప్రధాన పాత్రధారులు. శ్రీ పి. సాంబశివరావు, ముళ్లపూడి, మహదేవన్ సాంకేతిక వర్గం.

కోరికలే గుర్రాలైతే

ప్రజాదర్శకుడు శ్రీ దాసరి నారాయణరావు కథ, మాటలు, స్క్రీన్‌ప్లే, -దర్శకత్వంలో శ్రీ జగదీష్‌చంద్రప్రసాద్ నిర్మిస్తున్న ''కోరికలే గుర్రాలయితే'' చిత్రం అన్నపూర్ణా ఫిలింస్ శ్రీకృష్ణప్రసాద్ క్లాప్, శ్రీ దాసరి నారాయణరావు కెమెరా స్విచ్ ఆన్‌లతో ఆగస్టు 24 వ తేదీ అరుణ స్టుడియోలో ప్రారంభమైంది. తొలి దృశ్యంలో శ్రీ మురళీమోహన్ పాల్గొనడం జరిగింది.

ముఖ్య పాత్రల్లో మోహన్‌త్రయం

చంద్రమోహన్, మురళీమోహన్, మోహన్ బాబు ముఖ్య పాత్రలను పోషిస్తున్న ఈ వర్ణ చిత్రంలో కాంతారావు, ప్రభ, ఫటాఫట్ జయలక్ష్మి, నిర్మల, జయమాలిని తదితర పాత్రలను ధరిస్తున్నారు.

''సెప్టెంబర్ 15కి ఫస్టు షెడ్యూల్ పూర్తవుతుంది. అక్టోబర్ షెడ్యూల్‌తో చిత్రం పూర్తవుతుంది'' అన్నారు శ్రీ దాసరి. సత్యం (సంగీతం), కె. యస్. మణి (కెమెరా), భాస్కరరాజు (కళ), బాలు (కూర్పు), కె. దుర్గానాగేశ్వరరావు (కో-డైరెక్షన్). కోడి రామకృష్ణ (సహకార దర్శకత్వం), రమేష్‌చంద్ర ప్రసాద్ (నిర్మాణ నిర్వహణ) సాంకేతిక సారథ్యం వహిస్తున్న ఈ చిత్రం అన్నపూర్ణా ఫిలింస్ విడుదల.

రంగారావు చేస్తున్న క్రొత్త చిత్రాలు

''చైర్మన్ చలమయ్య'' చిత్రం ద్వారా చలనచిత్ర పరిశ్రమకు పరిచయమైన యం. రంగారావు ప్రస్తుతం విభిన్న చిత్రాల్లో వెరైటీ పాత్రలు పోషిస్తున్నారు. ''సార్ ప్రొడ్యూసర్'' డి. రామానాయుడుగారు రూపొందిస్తున్న ''ఎంకి-నాయుడుబావ'' చిత్రంలో మెయిన్ విలన్‌గాను, అయన్ విశ్వేశ్వర రావుగారు నిర్మిస్తున్న ''దినేకడ్ ట్రూత్'' (నగ్నసత్యం) చిత్రంలో ప్రధాన పాత్రధారుడిగాను, హనుమాన్‌ప్రసాద్‌గారి 'కలియుగ మహాభారతం'లో కలియుగ భీముడిగానూ నటిస్తున్నట్టు చెప్పారు రంగారావు మంచి వయస్సు, వాయిస్సు వున్న రంగారావును సరిగ్గా వుపయోగించుకుంటే చిత్ర పరిశ్రమకు మరో మంచి విలన్ దొరికి నట్లౌతుందేమో!

తాతాజీ చిత్రం

నిర్మాణ నిర్వహణలో బోలెడంత అనుభవాన్ని సంపాదించుకుని నిర్మాతగా మారిన కె. తాతాజీ ఉమాదేవి పిక్చర్స్ బ్యానరుపై నిర్మిస్తున్న ''పట్నంపిల్ల'' చిత్రం సెప్టెంబర్ 20కి పూర్తవుతుంది. ''పట్నంపిల్ల''గా శ్రీదేవి నటిస్తున్న ఈ చిత్రంలో కమలహాసన్, మురళీ మోహన్ నాయక పాత్రలను పోషిస్తున్నారు. ఎడిటరు కె. సత్యం దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రానికి చక్రవర్తి (సంగీతం), సాయిప్రసాద్ (కెమెరా) సాంకేతిక సారథ్యం వహిస్తున్నారు.

– జనప్రియ ★

'మనవూరి పాండవులు'లో శోభ, కృష్ణంరాజు



☼ జి. వి. జి. పేజీ ☼



'వియ్యాలవారి కయ్యాలు'లో ఒక సన్నివేశం

కరుణామయుడు

''ఏసుక్రీస్తు జీవిత గాథకు చెందిన ఎన్నో చిత్రాలు, గ్రంధాలు పరిశీలించాం. ఆనాటి వాతావరణం యథాతథంగా చూపించడానికి మా యూనిట్‌లోని ప్రతి ఒక్కర్తూ యిదొక పవిత్రమైన యజ్ఞంగా భావించి, ఎంతో కృషి చేశారు. ఏడాదిన్నర క్రితం షూటింగ్ ప్రారంభమైంది. వందరోజులకు పైగా షూటింగ్ జరిగింది. ఇంతవరకు దాదాపు 28 లక్షలు ఖర్చయింది. ఇంతకీ మీకెలా వుంది ?'' అని అడిగారు సుభాషిణీథియేటర్‌లో''కరుణామయుడు'' చిత్ర ప్రదర్శనకు నన్ను ఆహ్వానించిన నిర్మాత టి. ఎస్. విజయచందర్ ''మీ శ్రమ ఫలించిందనుకోండి,'' అన్నా పవిత్ర బైబిల్ పరంగా తయారైన ఈ వర్ణ చిత్రంలో ఏసు పాత్రధారి కూడా ఆయనే. చాలా గంభీరంగా తన పాత్రను నిర్వహించారు. భావగర్భితమైన సంభాషణలను మోదుకూరి జాన్సన్ రాశారు ఆయనతోపాటు శ్రీశ్రీ, గోపి, విజయరత్నం రాసిన గీతాలకు బి. గోపాలం, జోసఫ్‌కృష్ణ కమ్మని స్వరకల్పన చేశారు. కె ఎస్. ప్రసాద్ ఛాయ, పాల్ దొర్రై సింగం కూర్పు, దిలీప్‌సింగ్ శిల్పం ప్రతిభావంతంగానిర్వహించారు. కీ.శే ఎ. భీమ్‌సింగ్, ఆర్. తిరుమలై దర్శకులు. ఫాదర్ క్రిస్టోఫర్ కొయెల్ సహదర్శకుడు ఎస్. గోపాలకృష్ణ, ఆర్ డి రెడ్డి నిర్మాణ నిర్వాహకులు ఇతర ముఖ్య భూమికలలో జగ్గయ్య, శ్రీధర్, చంద్రమోహన్, రావుగోపాలరావు, గిరిబాబు, రాజ్‌బాబు, త్యాగరాజు, పద్మనాభం, ధూళిపాళ, ముక్కామల, కొమ్మినేని శేషగిరిరావు, మిక్కిలినేని, రామ్మోహన్, మాడా, కాకరాల, సి హెచ్ కృష్ణమూర్తి, కె జగ్గారావు, భీమరాజు, ఆర్జా జనార్దనరావు, రాళ్ళబండి, వెన్నిరాడై నిర్మల, రాజసులోచన, హలం, పద్మాంజలి, కె. విజయ, అనిత, జయమాధురి, విజయలక్ష్మి, కల్పన వున్నారు. తమిళం, మలయాళం, బెంగాలీ భాషలతోపాటు ఆంగ్లం, ఫ్రెంచ్, స్పానిష్, జర్మనీ భాషల్లోకి కూడా ఈ చిత్రాన్ని డబ్ చేయనున్నట్లు తెలియజేశారు విజయచందర్.

కటకటాల రుద్రయ్య

హత్య చేయబడ్డ మృత శరీరాన్ని అంబులెన్స్‌లో పోస్ట్ మార్టమ్‌కి పంపిస్తూండగా పులి అటకాయించి, శవాన్ని ఎత్తుకుపోయింది. ''పులి ఏమిటి ? శవాన్ని ఎత్తుకుపోవడమేమిటి ?'' డి ఎస్. పి. (రావుగోపాలరావు) ఆశ్చర్యం ... ''ఇందులో ఏదో గూడుపుఠాణీ వుంది !'' స్పెషల్ ఆఫీసర్ (రామకృష్ణ) అనుమానం ... ''అవును, సార్ ! దీనికో కమిషన్ వేయిస్తే బావుంటుంది!'' ఎస్ ఐ (సురేష్‌బాబు) సలహా ... ''కాని, ఎప్పటికి తేలుతుంది ?'' ఐ. జి ఆందోళన ...

దాసరి నారాయణరావు కథ, స్క్రీన్‌ప్లే, మాటలు, దర్శకత్వంలో వడ్డే శోభనాద్రి నిర్మించిన విజయమాధవీ పిక్చర్స్ ''కటకటాల రుద్రయ్య'' స్కోప్ కలర్ చిత్రానికి జె. వి రాఘవులు సంగీతం, కె ఎస్ మణి ఛాయ, జి జి. కృష్ణారావు కూర్పు, వడ్డే రమేష్ నిర్వహణ బాధ్యతలు వహించారు.

మన ఊరి పాండవులు

రాముడు, భీముడ్ని తన ఇంటికి తీసుకొచ్చిన వాడల్లా తల్లితో ''అమ్మా ! ఈరోజునించి భీముడు మనింట్లోనే వుంటాడు ఇక్కడే తింటాడు,'' అనేసరికి అతని తండ్రి ధర్మయ్య మండిపడి, ''తోలొల్చిపారేస్తాను. పొండి !'' అన్నాడు. ''ఈ ఇల్లు కాకపోతే ఈ ఊళ్ళో వంద కొంపలున్నాయ్ !'' అన్నాడు రాముడు నిర్లక్ష్యంగా. ''రేయ్ గాడిదా ! దొరగారి మాటంటే మాటే. మనిల్లేకాదు, ఈ ఊళ్ళో ఎవ్వడూ ఆయన గీసిన గీత దాటడు,'' అన్నాడు ధర్మయ్య ''చూస్తాను మీరనుకున్నంత సన్నాసులుకాదు ఈ ఊరి జనం... రా, భీమన్నా !'' అంటూ విసురుగా వెళ్ళిపోయాడు రాముడు. మురళీమోహన్ (రాముడు), కాంతారావు (ధర్మయ్య), గీతాప్రసాద్ (భీముడు), లక్ష్మీదేవి (తల్లి) పాల్గొన్న కృష్ణంరాజు సమర్పించే జయకృష్ణా మూవీస్ ''మన ఊరి పాండవులు'' వర్ణ చిత్రానికి జయకృష్ణ నిర్మాత, ముళ్ళపూడి వెంకటరమణ సంభాషణలకర్త, బాపు దర్శకుడు



'రిక్షా రాజీ'లో ఒక దృశ్యం

కాశ్మీర్‌లో 'సత్యచిత్ర'

రాజా . అగ్గిని నేను
కుమార్ : సుడిగాలిని నేను
ఇద్దరూ . అన్నదమ్ములం కలిశాము
ఉన్న దమ్ములే చూపిస్తాము
రాజా : అడవిలో సీత కడుపున పుట్టిన
కవలలం — మేము లవకుశులం
కుమార్ : అయోధ్య రాముని — సీతను కలిపే
ఆంజనేయులం... వీరాంజనేయులం
రాజా : అన్యాయ నికి — అధర్మానికి శత్రువులం
కుమార్ : అనురాగానికి—అభిమానానికి సేతువులం
ఇద్దరూ : అగ్నిహోత్రమే భగభగమండే
ఫాలనేత్రులం
కఠిన చిత్తులకు, మదోన్మత్తులకు
కాళరాత్రులం
తల్లి ఋణం తీరుస్తాం
తండ్రి చెఱను విడిపిస్తాం
దెబ్బకు దెయ్యం దించేస్తాం
అబ్బకు బిడ్డల మనిపిస్తాం
ఇదే మా శపథం... ఇదే మా శపథం...

బాలసుబ్రహ్మణ్యం, రామకృష్ణ ''కుమార రాజా'' స్కోప్ కలర్ చిత్రం కోసం పాడిన ఈ పాట శ్రీనగర్ నించి గుల్మార్గ్‌కు వెళ్లే పచ్చని చేల మధ్యనున్న రోడ్డుపై — శత్రువుల భరతం పట్టడానికి అన్నదమ్ములు ఏకమై కారులో రివ్వున దూసుకువస్తూన్న రాజ్—కుమార్ పాత్రలు నిర్వహించే హీరో కృష్ణపై ఆగస్టు 18న మనోహరంగా చిత్రీకరింపబడింది. సి. ఐ. డి. ఆఫీసర్‌గా, రంగేళీరాజాగా, మానసిక సంఘర్షణల మధ్య నలిగిపోయే తండ్రిగా కృష్ణ త్రిపాత్రాభినయం నిర్వహిస్తున్న ఈ చిత్రంలో ఆయన సరసన జయప్రద, లత, జయంతి నటిస్తున్నారు.

సంచలన చిత్రం ''అడవి రాముడు''లో ముదుమలై వన్య సంపదను కళ్ళకు కట్టేలా చూపించిన సత్యచిత్ర అధినేతలు సూర్యనారాయణ, సత్యనారాయణ ఈ మారు ''కుమార రాజా'' చిత్రంలోనూ, తదుపరి స్కోప్ కలర్ చిత్రం ''లారీ డ్రయివర్''లోనూ కాశ్మీర్‌లోని నయనానంద కరమైన హిమాలయాలతో ప్రేక్షకులకు కనువిందు చేయబోతున్నారు. ఆగస్టు 11 నించి నెలాఖరు వరకూ ''కుమార రాజా'' చివరి షెడ్యూల్; ''లారీ డ్రయివర్'' తొలి షెడ్యూల్ కాశ్మీర్‌లోనే జరగడం ఓ విశేషం.

'కుమార రాజా'' చిత్రానికి సత్యనారాయణ, రాజ్‌బాబు, మోహన్‌బాబు, భీమరాజు, ఆనంద మోహన్, జగదీశ్ ప్రభృతులు పాల్గొన్న కొన్ని సన్నివేశాలు కూడా నెహ్రూపార్క్, చస్మాషాహి, పరీమహల్, చార్మినార్ ప్రాంతాలలో చిత్రీకరించారు. ''గుచ్చుకున్నా — విచ్చుకున్నా మొగలిపువ్వు అందమే'' అనే మరో కమ్మని పాట కూడా తీశారు. ప్రత్యేకించి డాల్ సరస్సులో మోటార్ బోట్ల ఛేసింగ్‌ను చాలా థ్రిల్లింగ్‌గా చిత్రీకరించారు దర్శకుడు పి సాంబశివరావు, ఛాయాగ్రాహకుడు వి ఎస్. ఆర్. స్వామి.


''మా కొత్త చిత్రాన్ని సెప్టెంబర్‌లో ప్రారంభిస్తున్నాం. 'కలియుగ స్త్రీ' చిత్ర నిర్మాణంలో పాల్గొన్న సాంకేతిక నిపుణులందరూ ఉంటారు. నాయికగా కొత్త నటిని పరిచయం చేయబోతున్నాం'' అని తెలియజేశారు వి. ఎస్. ఆర్. స్వామి.

అపర్ణా మూవీస్ కొత్త చిత్రం, లారీ డ్రయివర్ కాక, నవతావారి చిత్రంతో సెప్టెంబర్ నించి తాను చాలా బిజీగా ఉంటున్నట్లు వివరించారు డైరెక్టర్ పి. సాంబశివరావు.

శ్రీనగర్‌లో ఓ పర్వతం మీద శంకరాచార్య స్వాములవారు నిర్మించిన అందమైన గుడి వంక చూస్తూ కూర్చొనున్న ముళ్ళపూడి వెంకటరమణను ''ఏమిటండీ కబుర్లు ?'' అని పలకరించాను ఆయన రిస్ట్‌వాచ్ వంక చూసుకొని, ''అరే... ఎనిమిదయిందే! ఇంకా వెలుగు ఉందే!'' అన్నారు విస్మయంగా. ''లారీ డ్రయివర్'' క్లైమాక్స్‌ను శ్రీనగర్‌లోనే పూర్తి చేస్తున్నట్లు చెప్పారు రమణ. ఎ. ఎన్. ఆర్. తో బాపు దర్శకత్వంలో త్వరలో సెట్స్‌కు వెళ్లే చిత్ర కల్పన వారి చిత్రానికి కథను త్వరలో సిద్ధం చేయబోతున్నట్లు కూడా చెప్పారు.

డైరెక్టర్ కె. విశ్వనాథ్ కూడా ''సరగమ్'' హిందీ చిత్రానికిగాను శ్రీనగర్‌లో మకాం చేశారు జయప్రద, ఋషికపూర్‌లపై కొన్ని సన్నివేశాలు చిత్రీకరించినట్లు తెలిసింది ఋషికపూర్ తనకు మాలిష్ చేయడానికిగాను బొంబాయి నించి ముగ్గురు యువతులను ప్రత్యేకంగా తనతోపాటు తీసుకొచ్చాడట.

'రామచిలక'లో ఒక దృశ్యం



శోభన్‌బాబు సరసన నటిస్తున్న నటీమణులు

ఆశించినంతకన్నా మిక్కిలి విజయవంతంగా నడుస్తూన్న ''మల్లెపూవు'' చిత్రంలోని హీరో నటనను ప్రశంసిస్తూ వచ్చిన అనేక ఉత్తరాలకు జవాబులను సెక్రెటరీకి డిక్టేట్ చేస్తూన్న శోభన్‌బాబు నన్ను చూడగానే ఆ ఉత్తరాల కట్టలను పక్కనపెట్టి, ''ఏమిటి విశేషాలు ?'' అన్నారు మందహాసంతో. ''నాదగ్గర చాలా విశేషాలున్నాయి మీ విశేషాలేమిటి?'' అన్నాను కూర్చుంటూ.

ఈ నెల 14న విడుదలైన కె. రాఘవేంద్ర రావు దర్శకత్వంలో దుక్కిపాటి మధుసూదనరావు సర్వజనాకర్షణీయంగా నిర్మించిన అన్నపూర్ణ కళానికేతన్ వారి ''రాధాకృష్ణ'' వర్ణ చిత్రంలో శోభన్ సరసన నాయికగా నటించిన జయప్రద — కౌముదీ పతాకంలో ఈశ్వరరెడ్డి దర్శకత్వంలో ఎం. ఎస్ రెడ్డి నిర్మించే ''రామబాణం'' వర్ణ చిత్రంలోనూ నాయిక. బోయిన సుబ్బారావు దర్శకత్వంలో డి రామానాయుడు నేతృత్వంలో తయారవుతూన్న వెంకటేశ్ ఎంటర్‌ప్రైసెస్ స్కోప్ — కలర్ చిత్రం ''ఎంకి—నాయుడుబావ''లో, లక్ష్మీదీపక్ దర్శకత్వంలో ప్రభాకరరెడ్డి సారధ్యంలో తయారయ్యే వర్ణ చిత్రంలో, డిసెంబర్‌నించి కె. బాపయ్య దర్శకత్వంలో కృష్ణ, శోభన్‌బాబులతో డి. రామానాయుడు ప్రారంభించే చిత్రంలో శోభన్ పక్కన వాణిశ్రీ నటిస్తారు వి. మధుసూదనరావు దర్శకత్వంలో ఛటర్జీ, యాచేంద్ర స్కోప్ కలర్‌లో నిర్మించే నవతావారి ''జూదగాడు''లో, ఫిబ్రవరినించి ఎం ఎస్. రెడ్డి ప్రారంభించే ''మాణిక్యవీణ'' వర్ణ చిత్రంలో జయసుధ నాయిక. విజయనిర్మల దర్శకత్వం వహించే విజయకృష్ణ మూవీస్ వారి స్కోప్ కలర్ చిత్రంలో జరీనావహాబ్ నాయిక

సీతాపతి సంసారం

ఆఫీసులో ఏకధాటిగా టైప్ చేస్తున్న సీతాపతికి వేళ్ళు నొప్పిపుట్టేసరికి — "ఒక్క రూపాయి సంపాదించడంకోసం నేను పడుతున్న శ్రమ మా ఆవిడకు తెలియకుండావుంది. ఈ డొక్కు టైప్ మిషన్ ముందు కూర్చొని వేళ్ళు నొప్పెడుతూ కొట్టడంకంటే నరకంలో పడి కీళ్ళు విరిగేలా తన్నులుతినడం వెయ్యిరెట్లు మేలు ఇవేం పట్టవు ఆడవాళ్లకు హాయిగా ఫాన్ కింద కూర్చొని టైప్ కొట్టడమేగా — అనుకుంటుంది! హుఁ!" అని నిట్టూర్చాడు

వంట గదిలో కూర్చొనున్న మాలతి తన ముందు పొయ్యి ఎండక పొగతో కన్నీళ్ళు వచ్చేసరికి — "అబ్బ! కొంపలో కూర్చొని వంట చెయ్యడమే కదా అనుకుంటారాయన ఈ తడిసిన కట్టెలతో ఇటుకలబట్టీ లాంటి ఈ పొగలో నేను చచ్చే బాధ ఆయనకు తెలిదాయె అయ్యో! పెళ్ళానికి ఓ గ్యాస్ స్టౌ కొందామనే ధ్యాసే లేదాయనకు వంటింట్లో మలమలమాడుతూ పొయ్యి దగ్గర పడుండడంకన్నా నరకంలో సలసల కాగే నూనెలోపడి వుండడం మంచిది ఇవేం పట్టవ్ మగాళ్ళకు. హుఁ!" అని నిట్టూర్చింది

"సీతాపతి ఉద్యోగం మాని ఇంటి పనులు నిర్వహించడానికి, జానకి ఇంటి పనులు మానుకొని ఉద్యోగం చేయడానికీ పూనుకుంటే ఏమవుతుంది? తమాషా మీరే చూస్తారుగా?" అన్నారు కోటారెడ్డి దర్శకత్వంలో "సీతాపతి సంసారం" చిత్రాన్ని సమర్పించే ఎం రామకృష్ణారెడ్డి. చంద్రమోహన్, ప్రభ నాయకా నాయికలు శ్రీరామకృష్ణ కంబైన్స్ పతాకంలో తయారయ్యే ఈ చిత్రానికి ఎం సుబ్బరామరెడ్డి, కె శంకరరెడ్డి నిర్మాతలు

"శ్రీరామ రక్ష" తర్వాత....

"మీ తదుపరి కార్యక్రమాలేమిటి?" అని అడిగాను అజయ్ ఆర్ట్స్ అధినేత 'మన' సత్యంను. "అక్టోబర్ 8న స్వర్గీయ గూడవల్లి రామబ్రహ్మం గారి వర్ధంతి సందర్భంగా ఇద్దరు ప్రముఖ నటీనటులకు పెద్దల సమక్షంలో ఘనసన్మానం చేయాలని ఉంది 14 నవంబర్న నైరోబీకి వెళ్తున్నాను. అక్కడ మా అల్లుడు మెటలర్జీ ఇంజనీరు నేటాల్‌కు కూడా వెళ్తాను అక్కడ

జి. వి. జి. పే జీ

1910లో మహాత్మా గాంధీజీ సత్యాగ్రహం చేశారు కదా?" అన్నారు. 'ఏ అమెరికాకో వెళ్లకుండా అడవులమయమైన ఖండానికి వెళ్తున్నారేమిటండీ?" అని అడిగాను "జంగిల్ బాక్ గ్రౌండ్‌లో కొత్త చిత్రాన్ని అక్కడే తీయడానికి వీలవుతుందేమో పరిశీలిస్తాను" అన్నారాయన.

సంవత్సరానికి ప్రతి భాషలోనూ తయారయ్యే చిత్రాలు తొలిసారిగా వందను అధిగమించవచ్చు చిత్ర నిర్మాణం, పంపిణీ, ప్రదర్శనలను క్రమబద్ధం చేయడానికి దక్షిణ భారత చలనచిత్ర పరిశ్రమ తగు చర్యలు తీసుకోవలసిన సమయం ఆసన్నమైంది.

ఇంతవరకు విడుదలైన 58 తెలుగు చిత్రాలలో కథ, కథనం చక్కగా వుంటే — చిన్న బడ్జెట్‌తో చిన్న తారలతో తీసినా చిత్రాలు



'రాముడు — రంగడు' లో ఒక దృశ్యం

చలనచిత్ర పరిశ్రమ ఎటు పయనిస్తోంది ?

చిత్ర నిర్మాణ రీతులను, ధోరణులను గురించి తెలియని కొత్త నిర్మాతలు ఈ రంగంలోకి ప్రవేశించడంవల్ల చిత్ర నిర్మాణ సంఖ్య పెరిగింది. చిత్ర నిర్మాణ వ్యయం కూడా పెరిగింది. కనీ వినీ ఎరుగని స్థాయిలో తెలుగు, తమిళ, మలయాళ భాషా చిత్రాలు తయారవుతూ న్నందున, ప్రదర్శనశాలలు పరిమితంగా వున్నందున పరిశ్రమలో ఆర్థిక సంక్షోభం ఏర్పడగలదన్న భయాందోళనలు ప్రబలాయి. ప్రస్తుత

విజయవంతమౌతాయని "సీతామాలక్ష్మి, మరో చరిత్ర, బొమ్మరిల్లు, పొట్టేలు పున్నమ్మ" వగైరా చిత్రాలు నిరూపించాయి. మరోవంక భారీ తారాగణంతో అధిక వ్యయంతో నిర్మించిన పలు చిత్రాలకు తగు రాబడి రాకపోవడంతో భారీ చిత్రాల నిర్మాణంపట్ల ఆందోళన ఏర్పడి, విముఖతకు దారితీస్తున్న సూచనలు గోచరిస్తున్నాయి. క్రమక్రమంగా చిత్ర నిర్మాణ వ్యయాన్ని తగ్గించాలనే ఆలోచన పెక్కు నిర్మాతలకు కలుగుతోంది.

సంక్షిప్త చిత్ర వార్తలు

★ గోపికృష్ణా మూవీస్ చేగొండి హరిబాబు, వైజయంతీ మూవీస్ అశ్వనీదత్, కె. రంజిత్ కుమార్ నిర్మించే తదుపరి చిత్రాలకు ఈరాకిశర్మ దర్శకుడు.

★ బాబ్ అండ్ బాబ్ క్రియేషన్స్ బానర్‌లో రాజ్‌బాబు అక్టోబర్ నించి ప్రారంభించే "నా పేరే బాబు" చిత్రానికి సింగీతం శ్రీనివాసరావు దర్శకుడు తదుపరి సాంఘిక చిత్రం "బ్రహ్మ, లక్ష్మి, సరస్వతి"కి విజయనిర్మల దర్శకత్వం వహిస్తారు.

★ ఎన్ టి.ఆర్, జయసుధ, సత్యనారాయణ, అల్లు రామలింగయ్య ప్రభృతులతో కె రాఘవేంద్ర రావు దర్శకత్వంలో నందమూరి హరికృష్ణ నిర్మించే తారకరామా ఫిలిమ్ యూనిట్‌వారి "లారీ డ్రయివర్" వర్ణచిత్రం షూటింగ్ అక్టోబర్‌లో ప్రారంభమౌతుంది జంధ్యాల సంభాషణలకర్త చక్రవర్తి సంగీతం, కె ఎస్. ప్రకాష్ ఛాయ, కుదరవల్లి నాగేశ్వరరావు శిల్పం నిర్వహిస్తారు

★ శ్రీకృష్ణుడు, అర్జునుడు, రారాజు, బృహన్నల, కీచకుడు పాత్రలు నిర్వహిస్తూ ఎన్ టి ఆర్ స్క్రీన్‌ప్లే, దర్శకత్వ బాధ్యతలు వహించే రామకృష్ణా స్టూడియోస్ వారి "విరాటపర్వం" భారీ వర్ణచిత్రంలో భీముడు, ఘటోత్కచుడు పాత్రలను సత్యనారాయణ నిర్వహిస్తారు. చి. బాలకృష్ణ అభిమన్యుడు కొండవీటి వేంకట కవి సంభాషణలు, వేటూరి సుందరరామమూర్తి గీతాలు రాస్తున్నారు సుసర్ల దక్షిణామూర్తి సంగీత దర్శకుడు రెహమాన్ ఛాయాగ్రాహకుడు. శిల్పం. కుదరవల్లి నాగేశ్వరరావు

★ రంగనాథ్, చంద్రమోహన్, జయసుధ, ప్రభ, రమాప్రభ, నూతన్‌ప్రసాద్ ప్రభృతులతో పి. సాంబశివరావు దర్శకత్వంలో ఎన్ కృష్ణంరాజు నిర్మించే నవతా ఆర్ట్స్‌వారి తాజా చిత్రం అక్టోబర్‌లో సెట్స్‌కు వెళ్ళి, డిసెంబర్‌కు పూర్తవుతుంది. జంధ్యాల మాటలు రాస్తున్నారు రాజన్ — నాగేంద్ర సంగీత దర్శకులు

ఎమ్.ఎస్.గోపీనాథ్
సమర్పించు

తప్పక చూడండి!

సరోజిని ఆర్ట్స్



చెప్పింది చేస్తా

సినెస్కోప్ & ఈస్ట్‌మన్ కలర్

కథ-స్క్రీన్‌ప్లే-దర్శకత్వం ఎమ్.ఎస్.గోపీనాథ్

కృష్ణ, గుంటూరు:
జగపతి రిలీజ్

నిర్మాతలు డా॥ఎ.వి.కె.రెడ్డి, డా॥టి.వి.ఎమ్.రెడ్డి, డా॥ఎస్.డి.అహమద్ డా॥సి.నటేశన్, ఎమ్.ఎ.అజీజ్

నిర్మాణంత: బి.కృష్ణమూర్తి

గుంటూరు: వెంకటేష్ ఎంటర్‌ప్రైజెస్ నెల్లూరు సుందరం మూవీస్
సీడెడ్ శ్రీశివశంకర్ ఫిలింస్ నైజాం: నరంగ్ ఎంటర్‌ప్రైజెస్ తమిళనాడు: యు.ఎమ్.ప్రొడక్షన్స్
ఒరిస్సా సాయిలక్ష్మి ఫిలింస్

హద్దుమీరి నడచువారు....

(18వ పేజీ తరువాయి)

క్షేమం చూసుకొంటూ, కరస్పర్శలూ, కుశల ప్రశ్నలూ అయింతర్వాత.

"అయితే ఇటు పోదాం రా" అంటూ ప్లాట్‌ఫారం మీద నుంచి స్టేషను గేటు వైపుకు వెళ్లే బదులు, ప్లాట్‌ఫారం చివరి వైపుకు లాగుకొని పోసాగాడు.

"ఇటెటూ" అంటూనే అతడ్ని అనుసరించాను అసంకల్పితంగా.

"అదిగో! ప్లాట్‌ఫారం చివరి నుంచి రైలు పట్టాలు క్రాస్ చేస్తే బస్‌స్టాండే కదా! 5, 6 నిమిషాలలో చేరుకోవచ్చు ఇటు నుంచి వెడితే!" అన్నాడు గోపీ.

"రైలు పట్టాలు క్రాస్ చేశా! అయితే అటు వద్దు. తిరిగే పోదాం రోడ్డు వైపు నుంచి. ఈ బస్సు పోతే ఇంకో బస్సు అవుతుంది" అన్నాను వెనక్కు లాగుతూ సంకోచంగా.

"ఏం? ఎందుకని? చూడు. ఆ పరుగెత్తుకొని వెళ్లే వాళ్లంతా బస్సుస్టాండుకు వెళ్లేవారే" నా చెయ్యి పట్టుకొని ముందుకు లాగుతూ అన్నాడు గోపీ.

"వాళ్ళు వెడితే వెళ్లారులే! మనం మాత్రం అటు వెళ్లవద్దు!" చెయ్యి వదిలించుకొని ఆగిపోతూ అన్నాను.

"అదే ఎందుకని అడుగుతున్నా" అన్నాడు గోపీ. ఈలోగా ముంచుకొని వచ్చే ప్రమాదమేం లేదులే అన్నట్లు చూస్తూ.

"రైలు పట్టాలను క్రాస్‌చేసి వెళ్లటం నేరం గదా! తెల్సివుండీ ఆ నేరం చేయటమెందుకు? నా కిష్టం లేదు. గేట్లోంచి తిరిగివెళ్దాంలే. ఆలస్యంఅయితే అవుతుంది" అన్నాను నా అయిష్టాన్ని స్పష్టంగా వ్యక్తీకరిస్తూ.

"నీ ఉపాధ్యాయ మనస్తత్వాన్ని పోనిచ్చుకున్నావు కాదు ప్రతిచిన్న విషయానికి ఏదో పెద్దపారం చెపుతూ. ఇంతోమంది వెళ్తున్న దారి వెంట మనం గూడా వెళ్లటం వల్ల నష్టం ఏముంది? ఒకరికి ఇబ్బంది కలగనంత వరకూ మనం ఏం చేసినా అది నేరం క్రింద లెక్క కాదు నా దృష్టిలో. కాగ దీనివల్ల మన కెటువంటి నష్టమూ లేదు. కేవలం లాభం తప్ప. లేని పోని సందేహాలు మాని తొందరగా నడు బస్సు దాటిపోగలదు" అని చెయ్యి పుచ్చుకొని గబ గబా నడువసాగాడు ఎంత గింజుకున్నా చెయ్యి విడువకుండా.

అయిష్టంగానే అడుగులు ముందుకు వేశాను. ప్రతంపెద్దా ఫలితందక్కలేదన్నట్లు మేము రోడ్డు ఎక్కి బస్‌స్టాండ్ గేటు లోనికి వచ్చేటప్పటికే మేం ఎక్కవల్సిన బస్సు ముందుకు దూసుకొని వచ్చింది. చెయ్యి అడ్డం పెట్టినా ఆగకుండా వెళి పోయింది.

"వెధవ సెంటిమెంట్సు నువ్వూను. నిష్కారణంగా బస్సు దాటపెట్టావు. నీ పిడివాదం కట్టిబెట్టి ముందే నేను చెప్పినట్లు వినియుంటే ఝామ్మంటూ ఈ బస్సులో వెళ్లిపోయే వాళ్ళం గదా!" అన్నాడు విసుక్కుంటూ గోపీ.

"పోతే పోయిందిలే. ఇంకో గంటలోనే యింకో బస్సు ఉందాలి. కాస్త కాఫీ తాగి రిలాక్స్ అయ్యేటప్పటికి ఆ బస్సు రానే వస్తుంది" అన్నాను అన్యమనస్కంగా.

"ఏమిటి అట్లా ఉన్నావ్? రైలు పట్టాలు దాటినందుకేనా నీ యీ ఆలోచనంతా?" అన్నాడు వేళాకోళంగా నవ్వుతూ.

"ఔను. ఒకనాడు తెలియక చేసిన నేరం, ఈనాడు తెల్సిచేశాను" అన్నాడు చికాకుగా.

"ఏమిటోయ్! నేరం, అపరాధం అంటూ పెద్ద పెద్ద మాటలు మాట్లాడతావ్? ఏ ఖూనీయో చోరీయో చేసినట్లు" అన్నాడు నా మాటలను తేలిగ్గా కొట్టి పారేస్తూ. "అయినా ఇంత చిన్న విషయాన్ని గూర్చి అంత పెద్దగా ఎందుకు ఆలోచిస్తున్నావో నాకేమి అర్థం గావటం లేదు" అన్నాడు మళ్లీ — తెచ్చిపెట్టుకున్న కుతూహలాన్ని ప్రదర్శిస్తూ.

"కారణం చెప్పాలంటే అది ఒక కథే అవుతుంది. పదే పద. ముందు కొంచెం కాఫీ తాగి ఆ బెంచీమీద కూర్చుందాం" అంటూ క్యాంటీన్‌లోకి దారితీశా. ముఖం కడుక్కొని కాఫీ తాగేటప్పటికి కాస్త మనస్సు కుదుటబడినట్లు తోచింది. కారా పాన్ వేసుకొని, సిగరెట్ పొగ పీలుస్తూ ఇక నీ కథ కానీ అన్నట్లుగా నా కేసి చూశాడు బెంచీమీద కూచుంటూ. ఇక తప్పదన్నట్లు కథ మొదలుపెట్టా —

"... చాలా కాలంనాటి సంగతి. అప్పుడు నేను 8వ తరగతి చదువుతుండే వాడ్ని. ఏ వారానికో, 15 రోజులకో ఏలూరు వెడుతూ ఉండేవాళ్ళం భీమడోలు నుంచి.

ఏలూరు స్టేషన్‌లో దిగి, రైలు పట్టాలు దాటి, కాలవ గట్టువెంట పెద్దబజారుకు వెడుతూ ఉండేవాళ్ళం. బజారు పని చూసుకొని, ఏ సినిమాయో చూసి, తిరిగి అదే దారివెంట ఏలూరు స్టేషనుకు వచ్చి రైలెక్కేవాళ్ళం. ఒకసారి అలాగే రైలు పట్టాలు దాటి వెడుతూ ఉండగా ఇద్దరు కానిస్టేబుల్స్ మమ్మల్ని ఆపుచేయటం జరిగింది. అలా ఆపుచేయబడ్డ 25, 30 మంది జనంలో నే నొక్కడినే కుర్రాడ్ని. టికెట్టు లేదని అటకాయిస్తున్నారేమో అనుకొని టికెట్టు తీసి చూపించా. వాళ్లదేం పట్టించు

హద్దుమీరి నడచువారు....

కోకుండా "పదండి పోలీస్ స్టేషన్‌కు" అంటూ గొర్రెల మందను తోలుకొనిపోయి నట్లు మమ్మల్ని నడిపించ సాగారు టిక్కెట్టుందిగదా అనీ అంతమంది ఉన్నారుగదా అనీ లేని ధైర్యం తెచ్చుకొని, లోపల్నుంచి వచ్చే భయాన్ని అణుచుకొంటూ మందలోని గొర్రెలాగా తలవాల్చి వారితో నడవసాగా. పెద్ద వంతెన దగ్గరకు వచ్చేటప్పటికి పోలీసులతో ఏదో గుసగుసలాడి మా బట్చులోని సగం మంది తప్పుకున్నారు వంతెన దాటి క్రిందు వంతెన సమీపానికి వచ్చేటప్పటికి మరి కొంతమంది దాటుకున్నారు. అట్లా పోయినవారు పోగా గోపాల్ అండ్ కో ప్రాంతానికి వచ్చేటప్పటికి నాతోపాటు ఐదు గురం మాత్రమే మిగిలాం. అప్పటివరకూ నాలోనున్న తెచ్చిపెట్టుకున్న ధైర్యం కాస్తా ఎగిరిపోయి దానిస్థానే భయం తలెత్తసాగింది.

"ఇక్కడే ఉండండి" అని కోటలోని రావిచెట్టు దగ్గర మమ్మల్ని విడిచి పెట్టి, సమీపంలోని పోలీస్ స్టేషన్‌లోకి వెళ్ళారు ఆ కానిస్టేబుల్సు

"మనల్ని ఏంచేస్తారు? మిగిలిన వాళ్ళేమయ్యారు?" పోలీసులు దగ్గరలేరనే ధైర్యంతో మాలో నున్న ఒక పెద్దమనిషిని అడిగా కుతూహలం పట్టలేక

"మనపైన కేసు పెడ్తారట. మిగిలిన వాళ్ళంతా పోలీసులకు తాంబూలం సమర్పించి బయటపడ్డారు." ఆ పెద్దమనిషి వివరణాత్మకమైన జవాబు

"కేసు పెడ్తారా? అయితే నేను కూడా ఒక తాంబూలం కొనుక్కొచ్చి యిస్తాను" అన్నాను, వాళ్ళంతా తాంబూలం కొని యిచ్చేవారు కాబోలు అనుకొంటూ.

"తాంబూలం అంటే ఉట్టి తాంబూలం కాదయ్యా బుల్లోడా! ఘట్టి తాంబూలం" అంటూ నవ్వాడు రైతులాగా కనబడుతున్న మరో పెద్ద మనిషి.

"గట్టి తాంబూలమా? అంటే?" తెల్లముఖం వేశాను ఆయనకేసి చూస్తూ.

"ఇంతకీ మీ దేవూరు?" మరో పెద్ద మనిషి ప్రశ్న. నన్ను గూర్చిన వివరణంతా తెలియజేశా.

"ఓహో పురాణం పంతులగారి అబ్బాయివా? నీకేం భయం లేదు లే.

మేమున్నాంగా!'' అన్నాడు నాతో పెద్ద మనిషి.

''మీది మావూరేనా?'' ప్రశ్నించా, నీళ్లల్లో మునిగిపోయే వాడికి ఏదో గట్టి ఆధారం దొరికినప్పుడు కలిగే సంతోషంతో.

''ఔను. మీ నాయనగారు మాకు బాగా తెల్సులే. మరేం భయపడబోకు. నిన్నెవరైనా ఏమైనా అడిగితే నాతో బాటు వచ్చానని చెప్పు'' అన్నాడాయన, నాలో కొత్త ధైర్యాన్ని రేకెత్తించటానికి ప్రయత్నిస్తున్నట్లు నాకేసి చూస్తూ.

ఇంతలో మమ్మల్ని అక్కడికి తీసుకొని వచ్చిన పోలీసులు వచ్చి మా పేరూ, ఊరూ మొదలగు వివరాలన్నీ అడిగి, వ్రాసుకొని, ''ఇక్కడే వుండండి'' అంటూ తిరిగి వెళ్లిపోయారు.

మిట్ట మధ్యాహ్నం అయింది. ఎండ తీవ్రంగా వుంది. వేడిగాడ్పు వీస్తోంది. ''ఏకేం భయం లేదులే'' అని చెప్పిన మా వూరి పెద్దమనిషి తానో షోడా తాగుతూ నాకో షోడా కొట్టించాడు. కాలం చాలా ఇబ్బందిగా గడుస్తోంది.

''ఆకలేస్తోందా బాబూ? ఏమన్నా టిఫిన్ చేస్తావా?'' ఆదరంగా నాకేసి చూస్తూ అడిగేడు మా వూరి పెద్ద మనిషి. మొహమాటంగా, బిడియంగా తల వూపాను.

''అయితే పద. ఇక్కడే ఒ హోటలు ఉంది. కాస్త ఏమైనా తినివద్దాం'' అని తీసుకొని వెళ్లాడు, మిగిలిన వారితో యిప్పుడే వస్తామని చెపుతూ.

గోపాల్ అండ్ కో కు ఎదురుగా 'ఆచార్య కేఫ్' అని వ్రాసివున్న కేఫ్‌లోనికి వెళ్లాం. ఒక ప్లేటు ఇడ్లీ, ఒక మినపట్టూ తిని, అరకప్పు కాఫీ తాగేటప్పటికి ఆత్మా రాముడు చల్లబడ్డాడు. బిల్లు చెల్లించి ''వెడదాం రా బాబూ''- అంటూ కోటలోని రానిచెట్టుకేసి దారి తీశాడు.

మమ్మల్ని దూరం నుంచి చూస్తూనే ''తొందరగా రండి'' అన్నట్లు చేతులూపారు మా జట్టులోని మిగిలిన ముగ్గురు పెద మనుష్యులు. అది చూసి గబగబా అడుగులు వేశాం రావిచెట్టు కేసి వారిని కల్సుకోటానికి.

''కోర్టులో విచారణ ప్రారంభం కాబోతోందనీ, సిద్ధంగా ఉండమనీ చెప్పి వెళ్లారు పోలీసులు'' వివరించారు ఒకాయన మా ఆతృతను కనిపెట్టి.

మే మయిదుగురం కల్సి ప్రక్కనే ఉన్న కోర్టు హాల్లోకి వెళ్లాం. వెళ్లిన 5 నిమిషాలకు మాలోనున్న ఒకర్ని పేరు పెట్టి పిలిచారు. ఆయన ముందుకు వెళ్లాడు. ఊరూ, పేరూ అడిగిన మీదట ''నేరం ఒప్పుకొంటారా?'' అంటూ ప్రశ్నించారు మేజిస్ట్రేటుగారు. నేరం ఒప్పుకుంటూ ''యింకెప్పుడూ చెయ్య నన్నాడు ఆ పెద్దమనిషి. 2 రూపాయలు ఫైన్ వేసి, యింకొకర్ని పిలిచారు. ఆయన కూడా నేరం ఒప్పుకొనగా ఫైన్ చెల్లించ మన్నారు.

వారు టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేశారు కాబోలు నేరం ఒప్పుకొంటున్నారు అని అనుకొన్నా. కానీ వారిలో ఏ ఒక్కరూ టిక్కెట్టు లేకుండా ప్రయాణం చేసేవారిలా కనబడటంలేదు. అందుచేత కొంచెం ఆశ్చర్యం కూడా కల్గింది.

తరువాత నన్ను పిలిచారు. పేరూ, ఊరూ వివరాలు అడిగిం తర్వాత ''నేరం చేశావా?''అని అడిగారాయన. ఆ మాటతో నా అభిమానం దెబ్బతింది. ఉక్రోషం ముంచుకొని వచ్చింది.

''లేదండి. టిక్కెట్టున్నదని చెపుతున్నా వినిపించుకోకుండా పోలీసులు నన్ను ఇక్కడికి తీసుకొని వచ్చారు'' అన్నా ఉక్రోషాన్ని ఆపుకుంటూ.

''అది సర్లేవయ్యా. టిక్కెట్టుంటే ఉండనీ. నేరం చేశావా అని అడుగుతున్నా'' అన్నారాయన.

''టిక్కెట్టుండగా యింకా నేర మేమిటండీ?'' కుర్రతనపు ఉడుకుమోత్తనంతో ప్రశ్నాత్మకమైన నా జవాబు.

''నిన్ను పోలీసులు ఎక్కడ అపు చేశారు?'' కళ్లజోడు లోంచి ప్రశ్నార్థకంగా నాకేసి చూస్తూ అడిగారాయన.

''రైలు పట్టాలు దాటి కాలువ గట్టు ఎక్కుతుంటే'' ధీమాతోగూడిన నా జవాబు.

''అంటే పట్టాలు దాటి వచ్చావా? స్టేషన్‌లో దిగిన వాడివి స్టేషను బయటకు వెళ్లకుండా పట్టాల మీదుగా ఎందుకు వచ్చావ్?'' చికాకు కనపడనీయకుండా చిరునవ్వును అడ్డం పెట్టుకొన్న ఆయన ప్రశ్న.

''అటు రోడ్డు తిరిగి రావటం కంటే, ఇటు అడ్డంగా వస్తే బజారు దగ్గరండీ. ఇంతకు ముందు కూడా అదే దారివెంట చాలాసార్లు వచ్చా'' అన్నాను, ఇంతకు ముందు నేరం కానిది యిప్పుడు కొత్తగా నేరం ఎట్లా అవుతుంది అన్నట్లు.

''అంటే ఇప్పుడే కాదు. ఇంతకుపూర్వం కూడా ఇదే నేరం అనేకసార్లు చేశావన్న మాట'' అన్నారాయన రెట్టిస్తూ కవ్వింపుగా నవ్వుతూ.

'నేరం'అనే మాటను నొక్కి పలుకుతూ కవ్వింపుగా అనేటప్పటికి నిజంగా నాకు



కీ॥ శే॥ వినూమన్కడ్

బ్యాటింగ్ లోను, బౌలింగ్ లోను తన ప్రతిభను చూపించిన క్రికెట్ ఆటగాడు శ్రీ వినూమన్కడ్ తన 62వ ఏట 1978 ఆగష్టు 21 వ తేదీన బొంబాయిలో కన్నుమూశారు.

ఎడమ చేతితో బౌలింగ్, కుడి చేతితో బ్యాటింగ్ చేయటం ఈయన ప్రత్యేకత. ఒక టెస్టు మ్యాచ్‌లో ఒకె ఇన్నింగ్స్‌లో సెంచరీ చేసి, ఐదు వికెట్లు తీసుకున్న భారతీయు లిద్దరిలో ఈయన ఒకరు 1955–56 లో న్యూజిలాండ్ తో మన దేశంలో ఆడిన టెస్టు మ్యాచ్ సీరీస్‌లో రెండు "డబుల్ సెంచరీలు" చేసారు ఆ ఘనతను పొందిన భారతీయ ఆటగాడు ఈయన ఒక్కరే.

ఈయన మొత్తం 44 టెస్ట్ మ్యాచ్‌లు ఆడారు 2109 పరుగులు చేసారు. 1501 పరుగులు యిచ్చి 162 వికెట్లు తీసుకున్నారు. ఈయన చేసిన పరుగులలో ఎక్కువ స్కోరు 231. 1951 లో మద్రాసులో ఇంగ్లాండుతో ఆడిన టెస్టులో 108 పరుగులు యిచ్చి 12 వికెట్లు, 1952 లో న్యూఢిల్లీలో పాకిస్తాన్‌తో ఆడిన టెస్టులో 131 పరుగులు యిచ్చి 13 వికెట్లు తీసుకున్నారు పాక్ పర్యటించిన భారతీయ బృందానికి ఈయన నాయకత్వం వహించారు.

తీవ్రమైన గుండెపోటు, అనంతరం మెదడులోని రక్తనాళాలు చిట్లి పోవటంవలన ఈయన మరణించారు ఈయనకుభార్య, ముగ్గురుకుమారులు వున్నారు. ప్రముఖ క్రికెట్ ఆటగాడు అశోక్ మన్కడ్ ఈయన కుమారుడే! మన్కడ్ భారతీయ క్రికెట్ చరిత్రలో సువర్ణాధ్యాయాన్ని పొందగల గొప్ప వారు.

ఏడుపు వచ్చినంత పనైంది. అయినా బలవంతంగా దిగమింగా.

"నేనేం నేరం చేయలేదండి. టిక్కెట్టున్నదని చెప్తున్నానుగా!" అంటూ చొక్కా జేబులోంచి టిక్కెట్టు తీసి చూపించా.

"టిక్కెట్టు కేమిలే! పట్టాలు దాటావంటావ్ నేరం చెయ్యలేదంటావ్. రైలు పట్టాలు దాటటం నేరమని నిజంగా నీకు తెలియదా?" అన్నారు బిగ్గరగా నవ్వుతూ.

ఆ మాట వింటూనే నేను నిలువునా విర్పాంతపోయాను. 'నేను దోషిని కాను'అనే ధైర్యం పోయేటప్పటికి నా కండ వెంట నీళ్ళు బొటబొటా కారాయి ఎంత ఆపుకుందామన్నా ఆగకుండా.

"ఏమయ్యా! మాట్లాడవు? 'హద్దుమీరి నడచు వారు దండింపబడుదురు! అని ఆ పట్టాల దగ్గర బోర్డుమీద వ్రాసి ఉంటుంది! నీ వెప్పుడూ చూడలేదా?" అని తిరిగి తిరిగి నవ్వుతూ ప్రశ్నించారు.

పట్టాలు దాటినప్పుడల్లా ఆ బోర్డు చదువుకుంటూనే దాటేవాడ్ని. కానీ దాన్ని గురించి ఎప్పుడూ ఆలోచించలా. దానిఅర్థం 'ఇది' అని నాకు తోచలా.

"చూశాను" అన్నట్లుగా తలాడించాను గోష్ఠిని గ్రహించటంవల్ల కలిగిన సిగ్గుతో తలవాల్చుకుంటూ.

"మరి దాని అర్థం ఏమిటంటావ్?" కవ్వింపుతో తిరిగి రెట్టించారాయన. ఎంత

హద్దుమీరి నడచువారు....

ఆపుకున్నా దుఃఖం ఆగలేదు. నాకు తెలియకుండానే వెక్కి వెక్కి ఏడ్పు వచ్చేసింది.

"చూడబ్బాయ్! వీరిలో నీకు తెల్సిన వారెవరైనా ఉన్నారా?" నా పరిస్థితిని గమనించారు కాబోలు విషయాన్నిమారుస్తూ ప్రశ్నించారు విషయం మార్చేటప్పటికి నా దుఃఖానికి ఆనకట్ట పడింది.

"అయితే మాతోబాటు పట్టాలు దాటిన వారు 30 మంది దాకా వున్నారండి. వారందర్నీ విడిచిపెట్టి నమ్మల్నైదుగుర్నే ఇక్కడికి తీసుకొని వచ్చారండి' అన్నాను మెల్లిగా నసుగుతూ, విద్యార్థుల్లో అల్లరి చేసిన వారందరూ తప్పించుకోగా, తప్పించుకోలే దొరికిపోయి దండింపబడబోయే విద్యార్థి తన ఉపాధ్యాయునితో ఫిర్యాదుచేస్తున్నట్లుగా.

"ఏం? ఎందుకు విడిచిపెట్టారుట?" అన్నారాయన ఆశ్చర్యంతో కూడిన కుతూహలంతో.

"వారంతా తాంబూలం యిచ్చారుటండి. నేను కూడా తాంబూలం కొనుక్కొచ్చి యిస్తానంటే..."

"ఆఁ! ఇస్తానంటే?" కుతూహలం రెట్టింపయిన ప్రశ్న.

"ఉట్టి తాంబూలం కాదు. గట్టి తాంబూలం అన్నారండి, అదేమిటో మరి!" అన్నాను మెల్లగా.

"ఎవరూ అలా అంది?" తిరిగి కుతూహలంగా ప్రశ్నించారు. నేను నా తర్వాతనున్న వారి వైపుగా వెనక్కు తిరిగి చూశా. నా చూపు నందుకొని నాకు కాఫీ, టిఫిన్ యిప్పించిన మావూరి పెద్దమనిషి ముందుకు వచ్చాడు చేతులు జోడిస్తూ.

"ఈ బాబుకి ఏమీ తెలియదండి మే మా దారిన వస్తుంటే మా వెంట వచ్చాడండి. ఈ బాబు జుల్మానా కట్టాల్సివస్తే మేం కడతామండి" అన్నాడాయన వినమ్రంగా.

"చూడు శర్మా! చదువుకొంటున్న నువ్వు విద్యార్థివి. తెలిసి చేసినా తెలియక చేసినా నేరం నేరమే ఔతుంది. ఇకముందెప్పుడూ యిలా రైలు పట్టాలు దాటకు. దానివల్ల దాటేవారికి ప్రమాదం కలుగుతుంది. అట్టి ప్రమాదాలు రాకుండా అరికట్టడానికే పట్టాలు దాటటం నేరం అని ప్రభుత్వం వారు అంటున్నారు. అందుచేత యికముందెప్పుడూ నువ్వు ఇట్టి నేరం చేయకు. అంతేకాదు. నీతో చదువుకొంటున్న పిల్లలకు కూడా తెలియచెప్పి అట్టి నేరం జరగకుండా చూడు 'హద్దుమీరి నడచు వారు దండింప బడుదురు' అన్న వాక్యం ఇప్పటికైనా నీకు అర్థమైందనుకుంటా. ఏం?" అన్నారాయన సానునయంగా.

"నీమీద కేసు కొట్టేస్తున్నాను వెళ్ళిరా. అలా చేస్తావు కదూ?" అన్నారు ఎంతో ప్రేమతో. కృతజ్ఞతతో రెండు చేతులూ జోడించి హృదయపూర్వకంగా నమస్కరిస్తూ బయటకు వచ్చాను.


అమ్మా, మనబీరువాలలో కూడా
ఓడోనిల్ ఎందుకు
పెడుతున్నాం?
ఎందుకంటే
ఓడోనిల్ పురుగుల్ని, బొద్దింకల్ని,
తరిగిమివేస్తుంది, పురుగులు కొట్టెయ్యకుండా
బట్టల్ని తాజాగా, సువాసన
చిందేలా చేస్తుంది.
జాగ్రత్త—
నకిలీవి
వస్తున్నాయి
odonil lavender
ODONIL
AIR PURIFIER
& ANTI-MOTH
బల్సారా
—సౌఖ్యమైన జీవనానికి
అధునాతన సాధనాలు
BALSARA
బల్సారా అండ్ కంపెనీ (ప్రై.) లి.
• కలరా ఉండలకన్న 30 రెట్లు శక్తివంతమైనది
• ఇళ్ళల్లో, ముఖ్యంగా మరుగుదొడ్లలో గాలిని తాజాగా, దుర్వాసన లేకుండా చేస్తుంది.
CHAITRA-BLS-186 TEL

అప్పటికి మొదటి యిద్దరూ జుల్మానా చెల్లించి బయట నిలబడి వున్నారు. వారి వైపుగా నడిచా.

"బలేగా చేశావయ్యా అబ్బాయ్! పోలీసుల గుట్టు కాస్తా రట్టు చేశావ్" అన్నారు నన్ను చూసి నవ్వుతూ ఆ ప్రక్కనే ఉన్న మమ్మల్ని తీసుకొని వెళ్ళి కేసు పెట్టిన పోలీసులు నావైపు కొరకొరా చూశారు వారి నవ్వుకు కానీ, వీరి కోపానికి కాని కారణం నాకు మాత్రం అర్థం కాలేదు అప్పుడు.

ఇంకో 5 నిమిషాలలో మిగిలిన యిద్దరూ కూడా బయటకు వచ్చేశారు. మా వూరి పెద్దమనిషితోపాటు ఆ సాయంత్రానికి తిరిగి యింటికి చేరుకున్నా. అప్పటి నుంచీ రైలు పట్టాలు చూసినప్పుడెల్లా ఆ చిన్ననాటి సంఘటన నా కళ్ళముందు మెదులుతూ ఉంటుంది."

కథ పూర్తి చేసేటప్పటికి మే మెక్కవల్సిన బస్సు దూసుకొంటూ వచ్చి మా ముందు నిలబడింది. ఓ దీర్ఘ నిట్టూర్పు విడుస్తూ లేచి నిలబడ్డా.

"అయాం సారీ! నీతో బలవంతంగా మళ్ళీ అదే తప్పు చేయించావన్నమాట. అయితే యీ తప్పు నీదికాదు. నాదే అవుతుంది. బలవంతంగా నీ కిష్టంలేని పని

హద్దుమీరి నడచువారు....

చేయించాను కాబట్టి." అంటూ తను కూడా లేచాడు గోపీ.

"కూడదు అనుకొన్నది ఎవరి ప్రోద్బలం వల్లనైతేనేం నేను చేశాను. చూస్తూ నీతో చేయించాను. ఏమిటో యీ బలహీనత; అందుకే మనం కేవలం మానవ మాత్రులుగా మిగిలి పోన్నామేమో!" అన్నారు బరువుగా.

"లేకపోతే మానవులంతా దేవతలై పోరూ? అప్పుడీ మానవ లోకం ఏమైపోవాలి?" ఛలోక్తిగా ప్రశ్నించాడు గోపీ నా మనోభారాన్ని తగ్గించాలని ప్రయత్నిస్తూ.

"నిజమేనేమో! పద. బస్సు బయలుదేరుతుంది" అంటూ బస్సు కేసి నడిచాము. పేకెట్టు చేతిలోకి తీసుకొంటూ.

బస్సు చాలా రద్దీగా ఉంది. లోనికి ఎక్కటానికి జనం తోసుకొంటున్నారు. ఆ తోపులాట అయింతర్వాత ఎక్కుదామని ఒక ప్రక్కగా మేమిద్దరం నిలబడి చూస్తున్నాం. ఇంతలో ఎవరో కాకీ యూనిఫారంలో నున్న వ్యక్తి ఖంగారుగా వచ్చి, గూడ్సు యాక్సిడెంట్ అయిందనీ, డిపోలో పని చేసే వారి తాలూకు ఒక స్త్రీ బిడ్డతో సహా పట్టాలు దాటుతూ గూడ్సు క్రింద పడిందనీ కండక్టరుతో చెప్పి త్వర త్వరగా వెళ్ళిపోయాగ. బస్‌స్టాండ్‌లో నున్న ఆర్. టి. సి. ఉద్యోగులూ, ప్రయాణీకులూ కూడా ఆదుర్దాగా ఆ వైపు గబ గబా వెడుతున్నారు. మేం కూడా నెళ్ళాం

చంటిపిల్ల రెండుగా చీలిపోయింది తల్లి కుడి చేయి తెగిపోయింది మోచేతి వరకు, రక్తం ప్రవహించి గడ్డ కటింది స్పృహలోకి ఒకసారి వచ్చి బిడ్డను చూసుకొని తిరిగి స్పృహ కోల్పోయింది తల్లి. పట్టాలు దాటుతూండగా రైలింజను కూత విని గబ గబా దాట ప్రయత్నించగా చీర కుచ్చెళ్ళు పట్టాలకున్న మేకులకు పట్టుకోవటం అనుకోని వేగంతో గూడ్సు రావటంతో చేస్తులు దక్కిపడి పోవటం, గూడ్సు వెళి పోవటం జరిగిందని తెల్సుకొని కొయ్యబారి పోయాను. గోపీ కళ్ళ వెంబడి అశ్రుధార ప్రవహిస్తోంది.

"ఇక చూడలేను శర్మా. పోదాంపద. ప్రతి విషయాన్ని తేలిగ్గా కొట్టిపారేసే నా మనస్తత్వానికి సిగ్గుపడుతున్నాను చిన్న విషయాన్ని గూడా ఎంతో నిశితంగా చూసే నీ ఉపాధ్యాయ మనస్తత్వానికి జోహారులర్పిస్తున్నాను" అన్నాడు గోపీ అప్యాయంగా టిటిక్‌గా చూస్తూ.

ఫైల్వ్యుని డైరి

గండం తప్పించుకున్న పసికందు


తిరుపత్తూరుకు చెందిన రాజమ్మ అనే ఆమెకు ముగ్గురు పిల్లలట. భర్త చనిపోయాక ఆమె చేతికి అందినవాడితో రహస్య అనుబంధం పొందనారంభించిందట. తత్ ఫలితంగా గర్భిణి అయ్యిందట. ఈ విషయం ఆమె గ్రహించేసరికి గర్భస్రావం చేసే టయము కాస్తాదాటి గర్భం స్థిరమైపోయిందట. దాంతో ఆమె తన తల్లివూరు వోమలూరు వెళ్ళి అక్కడపురుడు పోసుకున్నదట. పిల్లా, తల్లీ చేరయ్యాక ఆ రాజమ్మ తల్లి యీ పసికందువుంటే అపఖ్యాతి అని ఆ పసిపాపను హత్య చేయడానికి పథకం వేసిందట. కూతుర్ని ఒప్పించి, యిద్దరూ ఆ పసికందుతో మేట్టూరు వెళ్ళి అక్కడ ఆనకట్టపైనుంచి కావేరిలో పడేలా ఆ పసిపిల్లను విసిరేశారట. దురదృష్టవశాత్తు ఆ పసిపిల్ల నదిలో పడకుండా వొడ్డున యిసిక తిప్పలో పడి కెవ్వున ఏడ్చిందట. ఆ ఏడుపు విని చేపలు పట్టుకునేవారు పరుగున వచ్చి ఆ పసిపిల్లను తీసుకుని చుట్టూచూస్తే ఆనకట్టమీద తల్లీ, తల్లితల్లీ కనుపించారట. పారిపోతున్నవారిని తరిమి పట్టుకుని వారిని పోలీసులకు వప్పగించారట. ఆ పసికందు తలకు చిన్న గాయమయిందటంతే. అందుకనే మన పెద్దలు "ఆయురన్నం ప్రయచ్ఛతి" అన్నారు.

అకాలమృత్యువు

మెట్టూరులో 18 ఏళ్ళ పాప్పాళ్ అనే అమ్మాయికి 21 ఏళ్ళ పళ్లాడి అనే అబ్బాయికి ఓ నెల క్రితం వివాహమయ్యిందట. మొన్న ఆరో తేదీ రాత్రి వీరిద్దరూ నిద్రపోతుండగా యింటి మూలానికి వ్రేలాడదీసిన కిరసనాయిలు దీపం తెగి, మంచంమీదపడి కిరసనాయిలు చెదిరి, పాప్పాళ్ నైలాన్ చీరమీద పడడంవల్ల గభిల్మని ఆ చీరకు నిప్పంటుకుందట. అదరాబాదరా లేచి, విషయం అర్థం చేసుకుని ఆ మంట ఆర్పబోయేలోగా ఆమె కాలి చనిపోయిందట. అకాలమృత్యువు అజాగ్రత్తలో పొంచివుంటుందంటారందుకే!

స్త్రీలపై మత్తుమందు ప్రభావం!

ఆపరేషను థియేటర్లలో పనిచేసే నర్సులు, లేడీడాక్టర్లు అక్కడి మత్తుమందు గాలులు ఎక్కువగానూ, తరుచూ పీల్చడంవల్ల వారికి గర్భస్రావంవచ్చే ప్రమాదం, నిండునెలలు గాక ముందే ప్రసవమయ్యే ప్రమాదం అధికంగా వున్నదని స్టాన్‌ఫోర్డ్ విశ్వవిద్యాలయానికి చెందిన విజ్ఞానులభిప్రాయ పడుతున్నారట.



ఫాలాక్షుని డైరీ

జీవితం మీద విరక్తి

నేలం అయోధ్యా పట్టణానికి చెందిన దాదం పట్టిలో 35 ఏళ్ళ పళనియమ్మ అనే ఆమె భర్త రోజూ మస్తుగా తాగివచ్చి భార్యనుచితకేసేవాడట. ఇల్లు గడవడానికి డబ్బులిచ్చేవాడుకాదట. తనకే గాక తనపిల్లలు తంగం అనే అయిదేళ్ళ పిల్లకు, మూడేళ్ళ కొడుకు దొరైకూ తిండి రోజుల తరబడి లేకపోవడంతో ఆ తల్లికి జీవితంమీద విరక్తిచెంది ఓ నాటి పోట్లాట తరువాత యిద్దరి పిల్లలనూ ఎత్తుకుని, వూరుచివరున్న వో పెద్ద నూతిలో దూకేసిందట. చుట్టుపక్క లున్నవారొచ్చే రికి ఆ ముగ్గురూ చనిపోయారట.

ముష్టి నిషేధం

తమిళ రాష్ట్రంలో ముష్టివారి బెడద చాలా ఎక్కువగా వున్నదనీ ముఖ్యంగా విదేశీయులు, దేశీయులు విహారయాత్రలు చేసే చోటుల్లో వీరి గొడవ మరింత ఎక్కువగా వున్నదనీ, కనుక మహాబలిపురం, మెట్టూరు, 'గేనక్కల్ ఎల్గాడు వంటివిహార స్థలాలలో, మధుర, కంచి, చిదంబరం, పళని వంటి పుణ్యతీర్థాలున్న ప్రదేశాలలోనూ ముష్టి ఎత్తిన వారిని ప్రభుత్వం కఠినంగా శిక్షించి జైల్లోవేయాలని రాష్ట్రమంత్రిణి సరస్వతి అన్నారట ఈ విషయం ప్రభుత్వం చట్టం చేసిందని కూడా ఆవిడన్నారట. మరి అసలు ముష్టివారు ఇన్నిచోట్ల ముష్టి ఎత్త రాదూ అనేకన్నా ఎక్కడెక్కడ ముష్టెత్తుకో వచ్చో చెప్పేసుంటే పోలా? పైగా ముష్టి వారికి యీ శిక్షమరీనయం. ఇంటికన్నా గుడి పదిలం కదా!

వొళ్ళుకాలి అమ్మాయి మృతి

నేలం సురమంగళానికి చెందిన వెడియప్పన్ అనే అతని కూతురు 18 ఏళ్ళ కోకిల అనే అమ్మాయి మరియమ్మ పండుగకు తలంట్లు పోసుకుందామని పెరట్లో పొయ్యిఏర్పాటుచేసి, కర్రలెట్టి కిరసనాయిలుపోసి అగ్గిపుల్లగీసి వడేసే సరికి అది భగ్గునమండి గబుక్కున ఆమె చీర అంటుకుని చూస్తూండగానే వొళ్ళు కాలి, చనిపోయిందట.

హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

అన్నయ్య, అక్కయ్య లిఖిత గ్రంథాల ప్రదర్శనం :-

రేడియో అన్నయ్య, అక్కయ్యలుగా ప్రసిద్ధి చెందిన శ్రీ న్యాయపతి రాఘవరావు, శ్రీమతి కామేశ్వరమ్మ బాలబాలికల కోసం దాదాపు రెండు తరాలుగా రచించిన సాహిత్యం లిఖిత ప్రతుల ప్రదర్శనం ఆగస్టు 17న నారాయణగూడలోని ఆంధ్ర బాలానంద సంఘంలో జరిగింది. ప్రదర్శనాన్ని ఆవిష్కరించిన విద్యాశాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ చివుకుల మార్కండేయశాస్త్రి. ముఖ్య అతిథిగావున్న సాంకేతిక విద్యాశాఖామంత్రి శ్రీ తిరువరంగం హయగ్రీవాచార్యులు అన్నయ్య, అక్కయ్యల సేవను ప్రశంసిస్తూ, వంద సంపుటాలకు పైగా వున్న ఈ బాలసాహిత్య లిఖిత ప్రతులను ముద్రించవలసిన అవసరం వుందన్నారు. బాలానందసంఘం ఉపాధ్యక్షురాలు శ్రీమతి సుగుణమణి కృతజ్ఞత తెలిపిన తర్వాత బాలబాలికలు నాటకాలు ప్రదర్శించారు. అంతకు ముందు మంత్రి శ్రీ హయగ్రీవాచార్యులు ఆంధ్రప్రదేశ్ బాలల అకాడెమీ నిర్వహించిన రాష్ట్రస్థాయి నాటకాలపోటీలో మొదటి బహుమతి పొందిన "మాటతప్పితే" నాటకంలో నటించిన బాలబాలికలకు మొమెంటోలు, యోగ్యతాపత్రాలు బహూకరించారు.

శ్రీధరవాసుదేవనాయక్‌కు జోహార్లు :-

ఆగస్టు 8వ తేదీన దివంగతులైన విధానసభ మాజీ స్పీకర్ శ్రీ శ్రీధరవాసుదేవనాయక్‌కు ఈ నెల 9వ తేదీన విధానసభ జోహార్లర్పించింది. శ్రీ నాయక్ రెండుసార్లు డిప్యూటీ స్పీకరు పదవి నిర్వహించారు; స్పీకరుగాను కొంతకాలం పని చేశారు. ఆయన విధానసభ కార్యక్రమాలను ప్రతిష్ఠతో, నిష్పాక్షికంగానిర్వహించారు. ముఖ్యమంత్రి ప్రవేశ పెట్టిన సంతాప తీర్మానం, ప్రతిపక్ష నాయకుడు సర్దార్ గౌతులచ్చన్న, శ్రీ భాట్టం శ్రీరామమూర్తి, మార్క్సిస్టునాయకుడు శ్రీ పి. సుందరయ్య, కమ్యూనిస్టుసభ్యులు పూలసుబ్బయ్య, సిహెచ్. వాసుదేవరావు, టి. వెంకటరామయ్య, అయ్యప్పరెడ్డి, జయపాల్ రెడ్డి, శ్రీ నాయక్ గుణగణాలను ప్రశంసించారు.

ద్విభాషి సోమనాథశాస్త్రి :-

తెలుగునాట సంస్కృత భాషలో వెలసిన చారిత్రక కావ్యాలు గంగాదేవి రచించిన మధురా విజయం, వామనభట్టబాణుడు రచించిన వేమ భూపాలవిజయం కానవస్తున్నవి. వాటికి దీటైన కావ్యం ఈ శతాబ్దంలో వెలసిన శ్రీ ద్విభాషి సోమనాథశాస్త్రిగారి శ్రీ రాజరత్నమాలా చంపువు. రాజరత్నమాలను శ్రీ సోమనాథశాస్త్రిగారు రాజతరంగిణి పద్ధతిలో రచించారు, దీనిలో తొమ్మిది మంది శాతవాహన చక్రవర్తుల చరిత్రలు ఇతిహాసా విరోధంగా కావ్యత్వం పొందాయి.

"రణేచత్రాంధ్రపులిందనాయకాః
గుణగ్రహప్రేషిత తీవ్రసాయకాః
రిపుప్రవహూర్ణాంబుధి మధ్య మందరాః
పరం బభూవుః జనయన్ జయేందిరాః"


ఇలా కొనసాగింది రచన. శ్రీ శాస్త్రిగారు కాకినాడ వద్ద ఏలా సాగర సంగమ స్థలమయిన తమ్మవరంలో 1918లో జన్మించారు. తుల్యా రామేశ్వరంలో మాతామహులైన కాకరపర్తి వేంకటరాయ మనీషివద్ద, ఆయన కుమారులు కాకరపర్తి కృష్ణశాస్త్రి వద్ద కావ్యనాటకాలంకార శాస్త్రాలు,




మహామహోపాధ్యాయ తాతా సుబ్బరాయశాస్త్రిల ప్రియశిష్యులైన పొదిల లక్ష్మీనారాయణశాస్త్రి వద్ద వ్యాకరణ శాస్త్రం అభ్యసించారు. జనకులైన బాపనార్యుల వద్ద వైద్య విద్య నేర్చారు. ఇటు సాహిత్యంతోను, అటు వైద్యంతోను మానసిక శారీరక వ్యాధులను తొలగిస్తూ తరంపాటు ప్రజా సేవచేశారు; ప్రస్తుతమూ చేస్తున్నారు. 18వ ఏటనే కాకరపర్తి కృష్ణశాస్త్రిగారి సదుక్తి సుధార్ణవమనే సంస్కృత కావ్యానికి వ్యాఖ్య వ్రాశారు. 22వ ఏట రఘువంశం 16వ సర్గలోని కుముదవతీ కథను గ్రహించి కుముదవతీపరిణయమనే మహాప్రబంధంగా తీర్చారు. అప్పటి నుంచి సంస్కృతంలో మాలతీమంజరీ, ధన్వంతరి సుప్రభాతం, శ్రీ రాజరత్నమాల మున్నగు సంస్కృత కావ్యాలూ, తెలుగులో కుముద్వతీ పరిణయం, మదిరావతీ విలాసం, శ్రీ రాజరాజేశ్వరీ శతకం, మాధవ శ్రీ విద్యారణ్యం, ధన్వంతరి దండకం, ఏకావళీ మున్నగు కావ్యాలు రచించారు; ఇంకా వైద్య సాహిత్య వ్యాసంగం చేస్తూనే వున్నారు. పెక్కు సన్మానాలు పొందారు. ప్రస్తుతం అనంతపురంలో గురుకుల పద్ధతిలో బాహ్వాదికలకు సంస్కృతభాషను బోధిస్తూ సేవ చేస్తున్నారు. శాస్త్రిగారు తెలుగు చరిత్రను ఇక్ష్వాకు, శాలంకాయన, విష్ణుకుండిన, చాళుక్య, కాకతీయ, విజయనగరాది చక్రవర్తుల చరిత్రాన్ని సంస్కృత భాషలో గుప్తరించి తెలుగుజాతికి, మరింత వన్నెతేవాలని, ఆరోరారోగ్యాలతో వేదోక్త యుస్సుతో విరాజిల్లాలని కోరుకొంటున్నాను.

ఉపశ్రుతి :-

"ఏం సార్, ఏమైంది మీ అమ్మాయి పెళ్ళి సంగతి?" అనడిగాను ఒక పెద్దమనిషిని ఒక్క సమావేశంలో. "మాకిష్టమే. వాళ్ళ సంగతే తెలియాలి." అన్నారు ఆ పెద్దమనిషి "జనతా పార్టీ వ్యవహారంలాగావుందే జనతా అధ్యక్ష పదవిని కట్టబెట్టడానికి చంద్రశేఖర్ ప్రభృతులు సిద్ధమే. చరణ్‌సింగ్ ఊఁ అనవద్దూ!" అన్నాడు పక్కనవున్న ఒక అధిక ప్రసంగి



నగ్నముని కేశవరావు



ఎక్కౌంటెంట్ ప్రత్యేకించి కబురు పంపే వరకు తన సీటులోంచీ లేవలేదు జగదీశ్వర రావు. ఆవేళ ఫస్టు తారీఖు అనీ తెలుసు; తన కొలీగ్సందరూ సంతోషంగా జీతాలు అందుకోవటమూ చూశాడు. కానీ, సీటు లోంచీ లేవ బుద్ధి కాలేదు. జీతం ఎప్పుడు అందుకున్నా ఆ డబ్బు తన చేతిలో నిలిచేది కాదు. ఎటు దబ్బే పోతుంది. మర్నాటికి రిక్షాహస్తాలే మిగులుతయ్. 'ఏదో చేసిన అప్పులు సరితూగుతోంది రోజులు మామూలుగా గడిచిపోతున్నయ్!' అని ప్రతి నెల అందరితోపాటే కొంతలో కొంత తృప్తి ఫీలవుతూ జీతం అందుకొంటూండేవాడు.

అయితే ఈ నెల ఆ మాత్రం కూడా రాదు. ఇంట్లో వాళ్ళకు బట్టలు వగైరా కోసం – ఫెస్టివల్ అడ్వాన్సు తీసుకున్నాడు. ఆ వెంట తుఫాను రావటం, ప్రభుత్వం ఎఫెక్టెడ్ ఏరియాలో తన వుద్యోగస్తు లందరికి ఓ నెల జీతం అడ్వాన్సుగా ఇవ్వ సంకల్పించటంతో – పెండింగ్‌లో వున్న పాత బాకీలన్నీ చుక్తా చేయటంకోసం అదీ తీసుకున్నాడు. ఇపుడు అన్ని డిడక్షన్సూ పోగా చేతికి వచ్చేది కొద్ది మొత్తం. దాంతో ఏ బాకీ తీర్చాలో, ఏది ఆపు చెయ్యాలో – సమస్య. ఇంట్లో మనుషులు, దినసరి ఖర్చులు – ఏవీ తగ్గటం లేదు మరి ...

అందుకే ఒక విధమైన నిరాశ నిస్పృహలు బయలుదేరాయి జగదీశ్వరరావులో. అన్ని కోతలూ పడి వచ్చే జీతం అంటే అతడికి తగని మంట.

చివరికి ఎక్కౌంటెంటే పిలువనంపటంతో తప్పదన్నట్టు లేచి వెళ్ళాడు.

"ఏమిటోయ్ జగదీశ్వరరావు, నీకు జీతం అవసరం లేదంటే చెప్పు ... నే తీసుకొని వాడేసుకుంటాను ఈ నెల..." అని జోక్ చేసి – తనే పగలబడి నవ్వసాగాడు ఎక్కౌంటెంట్.

జగదీశ్వరరావుకు మాత్రం నవ్వనేది రాక పోగా కోపం వచ్చింది ... కసిగ ఎక్విటెన్స్ రోల్ మీద సంతకం పెట్టి – డబ్బు తీసుకొని మౌనంగా ఇవతలకు వచ్చేశాడు. అప్పటికి ఆఫీసు టైమ్ దాటిపోయింది కాబట్టి ఇంటిదారి పట్టాడు.

రోడ్డు మీదికి వచ్చాక మనసంతా చికాకు అనిపించి కాస్త కాఫీ త్రాగుదామని దగ్గరలో వున్న ఓ హోటల్‌కు వెళ్ళాడు. కానీ, అక్కడకూర్చోవటానికి స్థలం లేదు! లాభం లేదని కొద్ది దూరం నడిచి మరో హోటల్ దగ్గరికి వచ్చాడు. అదీ నిండుగానే వుంది. కనీసం నిలబడే స్థలం కూడా లేదు!!

జగదీశ్వరరావుకు ఆశ్చర్యం వేసింది ... టిఫిన్ చేసి కాఫీ త్రాగితే రూపాయిన్నర అవుతోంది. అలాంటిది పదేళ్ళ పసివాడి మొదలు పండు ముసలి వరకూ అందరూ హోటళ్ళలోపడి మెక్కేస్తున్నారు. ఇంట్లో తినేందుకు లేకనా? వుంటయ్, ఏవో. కానీ ఇంత రుచిగా వుండవ్...ఏమైనా డబ్బు విలువ తగ్గిపోయింది. ఇక ఈ దేశం ఎలా బాగుపడుతుంది?


తర్వాత హోటల్, కాఫీ ఆశ వదులుకొని రోడ్డున పడ్డాడు తిరిగి... అలవాటు ప్రకారం నడిచి వెళ్దామంటే నీరసం అనిపించింది ఎందుకో... పోనీ బస్‌లో వెళ్తే పోతుంది అని 'స్టాపు'కు వచ్చాడు.

అక్కడా చాలామంది జనం వున్నారు... బస్‌లు వస్తున్నయ్. వెళ్తున్నయ్... ఆగు తున్నయ్. నిండు తున్నయ్. కదిలి పోతున్నయ్... విశ్వ ప్రయత్నం చేసీ దేనిలో ఎక్కలేక పోతున్నాడు జగదీశ్వరరావు.

కొంతసేపటి తర్వాత "ఛీ... ఛీ... ఈ బస్‌లకోసం తిప్పలుబడే కంటే జాలిగ నడిచి వెళ్ళటమే మంచిది" అన్నాడు పైకి.

సైన్సులో సరదాలు

ప్రదక్షిణాలు చేసే పాము




ఈ గారడీ చెయ్యడానికి కావలసిన వస్తువులు : (1) దళసరి కాగితంలో నుంచి 6 అంగుళాల పదరం. (2) చివర రబ్బరు ఉన్న పెన్సిలు (3) సూది (4) దారపు బండి (5) డింబుల్. (6) కొవ్వొత్తి.


దళసరి కాగితంమీద బొమ్మలో చూపించినటు స్పైరల్ గీయాలి. చివర పాము తల కూడా గియ్యాలి!

కత్తెరతో గీతల వెంబడి కత్తిరించుకుంటూ పోవాలి.

దారపు బండి రంధ్రంలో చెక్కిన పెన్సిలు కొస బిగువుగా దూర్చాలి! పెన్సిలు రెండవ కొసని ఉన్న రబ్బరు ముక్కలో సూదిని బెజ్జం ఉన్న వైపు నిట్టనిలువుగా గుచ్చు. దర్జీలు సూది గుచ్చుకోకుండా వేలికి పెట్టుకునే "ఢింబుల్" కాగితం మధ్యలో ఉన్న రంధ్రంలో దూర్చి, పెన్సిలు చివర సూది మొనమీద పెట్టు కాగితం పాము పెన్సిలు చుట్టూ కిందికి వేలాడుతుంది. దారపు బండిని బల్ల చివర నిలుచో పెట్టి, వెలిగించిన కొవ్వొత్తిని బొమ్మలో చూపించినటు దారపు బండికి దగ్గరలో – కాగితపు పాము అంటుకోనంత దూరంలో– ఉంచు. పాము పెన్సిలు చుట్టూ, మెలికలు తిరుగుతుంది. కొవ్వొత్తిని దూరంగా తీసుకుపోతే పాము ప్రదక్షిణాలు చేయడం మానేస్తుంది!

పాము ఇలా ఎందుకు ప్రద' చేస్తుంది? అగ్నిదేవుడు అంటే చేతనా?





భయమూ కాదు, భక్తీ కాదు.

కొవ్వొత్తి మండుతున్నప్పుడు మండగా మిగిలి పోయిన వాయువులు కొన్ని బయటికి పోతాయి మంట వల్ల వేడెక్కిన గాలీ, ఈ వాయువులూ కలిసి పైకి ప్రయాణం చేస్తాయి. (వేడి గాలి తేలిక గనుక). వేడి గాలి పైకి వెడుతూ దారిలో అడ్డంగా ఉన్న కాగితాన్ని తోస్తుంది. స్పైరల్ కావడం చేత ఆ తోపుడుకి పాము గిరగిరా తిరుగుతుంది.

—డాక్టర్ మహీధర నళినీమోహన్

"నిజమేనండీ"– పక్కనే వున్న యువకుడు అందుకున్నాడు.

"మీ రెందాక ?"

"తర్వాత స్టేజీలోనే దిగాలి..."

నిండా రెండు పర్లాంగులు కూడా లేదు పక్క స్టేజీ! నడిచి వెళ్తే అయిదు నిమిషాలు కూడా పట్టదు. ఈ కాస్త దూరం కోసం ఇంతసేపు బస్‌లకోసం కుస్తీ పట్టటమా? ఇలాంటి వాళ్ల వల్లనే కదా సిటీబస్‌లా స్థితికి వచ్చింది?

ఉస్సూరంటూ అక్కణ్ణుంచి బయలుదేరాడు జగదీశ్వరావు కాళీడ్చుకొంటూ.

దారిలో సినిమాహాలు కనిపించింది. ఎలాగో మనసు బాగుండలేదు. సినిమాకు వెళ్తే? కాస్త రిలీఫ్‌గా వుంటుంది... వెళ్లి 'క్యూ'లో నిలబడ్డాడు వెంటనే.

బుకింగ్ ఎప్పుడు తెరిచారో, ఎప్పుడు మూశారో తెలియదు... టిక్కెట్లు అయిపోయాయి అన్నారు. అప్పుడే!... ఛీ...ఛీ... ఇక్కడా ఏదురేనా? విసుగ్గా ఇవతలకు వస్తుంటే "కుర్చీ టికెట్ కావాలా సార్. నాలుగు రూపాయలు" అంటూ ఒకడొచ్చాడు. రెండు రూపాయల టిక్కెట్టు నాలుగు రూపాయలా?... అతడొక్కడేకాదు మరి కొందరు కూడా అలా బ్లాక్‌లో టిక్కెట్లు అమ్మేస్తున్నారు... దొడ్డిదారిన వీళ్లకు సరఫరా చెయ్యబట్టే శ్రమకోర్చి క్యూలో నిలబడ్డ వాళ్లకు టిక్కెట్లు ఇవ్వకుండా బుకింగ్ కట్టేసింది?!

ఔరా! ఏమి లోకం? ఏమి జనం?... ఎక్కడా ఖాళీ దొరకదు ఏదీ సరిపోవటం లేదు . తనవంటి సామాన్యుడి బతుకింతేలే అనుకొని భారంగా అడుగులు వేసుకొంటూ గూటికి చేరాడు.

తను వుండే ఇంటిని తలుచుకున్నా బాధ కలుగుతూంటుంది జగదీశ్వరావుకు చిన్న గది, ముందు కొద్ది వసారా– లాభై రూపాయలు అద్దె! తను భార్య, ఇద్దరు చిన్న పిల్లలు, తమ్ముడు– ఇంతమంది ఇరకాటి ఆ టిక్కీ గదిలో. తప్పనిసరి పరిస్థితులలో బాము ఎలాగోలా కాలం గడుపుతున్నారు ఆ యింట్లో. వర్షమైనా

ఇరుకు

చలైనా తమ్ముడు వసారాలోనే పడుకుంటాడు ఏ రోజూ.

ఆలోచిస్తూ యధాలాపంగా వచ్చిన జగదీశ్వరరావుకు లోపల చెల్లెలు వసంత కనిపించటంతో గుండె గుభిల్లు మంది. అయినా మర్యాదను మరిచిపోక, "నువ్వెప్పుడొచ్చావ్ చెల్లాయ్ ?... బావ కూడా వచ్చాడా?" అనడిగాడు.

"నేను మధ్యాహ్నమే వచ్చానన్నయ్యా... వారు రాలేదు" అని చెప్పింది చెల్లెలు.

"...అన్నయ్యగార్ని ఏదో ట్రైనింగు కోసం బొంబాయి పంపారట వాళ్ల కంపెనీ వాళ్ళు...మూణ్ణెల్ల వరకూ రారట... మరి ఆ మాట చెప్పవేం మరదలు మాణిక్యమూ?" ప్రక్కనే వున్న జగదీశ్వరరావు భార్య పద్మ అంది.

బయటి వాతావరణం అంత చల్లగా వున్నా ముచ్చెమటలు పట్టాయి జగదీశ్వరరావుకు.

అయితే బావగారు తిరిగి వచ్చే వరకు — ఈ మూణ్ణెల్లు వసంత ఇక్కడే వుంటుం దన్నమాట! ఇరుకు ఇల్లు, కొత్త జీతం — ఎలా గడుస్తుంది? ఏక్కడ అప్పుచెయ్యాలి? — ఆలోచనలు మనసును తినివేస్తుండగా "ఎలాగా" అని పొడిగా అని వూరుకున్నాడు.

జగదీశ్వరరావు తర్వాతది వసంత. ఆమె తర్వాతవాడు వెంకట్రావ్.

వసంతకు పెళ్లిచేశాక, జగదీశ్వరరావుకు వుద్యోగం దొరికాకె పోయారు తల్లిదండ్రి. మిగిలింది వెంకట్రావ్. అన్న చెప్పించినంత వరకు శ్రద్ధగా చదువుకొని ప్రస్తుతం వుద్యోగాన్వేషణలో వున్నాడు.

చలిగాలులు విసురుకొంటూ లోపల వంట చేస్తున్నారు వసంత, పద్మ, జగదీశ్వరరావు వరండాలో కుర్చీ వేసుకొని కూర్చొని వున్నాడు తల పట్టుకొని. పిల్లలు లోపలే ఆడుకుంటున్నారు.

ఈ లోగా వెంకట్రావ్ వచ్చాడు.

"ఏమి టన్నయ్యా అలా కూర్చున్నావ్?" అడిగాడు.

"ఏం లేదురా ... సరే గాని వసంత వచ్చింది చూశావా ?"

"అక్కయ్యను మధ్యాహ్నమే చూశాను."

"నువ్వెళ్లిన ఇంటర్వ్యూ ఏమైంది ?"

లేనివాళ్ల గోడు !

కులాలెందుకు?
మతా లెందుకు?
డబ్బు లేనివాళ్ళు
అంటే... పేదోళ్ళు
అన్ని మతాలలోను
కులాలలోను వుంటారు !
అందుకే
కులమతాల ప్రసక్తి మానేస్తే
పేదోళ్ల కోసం పోరు సలపవచ్చు
అని మాటవరసకి పెద్దలంటారు
అంతేగాని...
పేదోళ్లకోసం పోరాడేదెవరు ?
లేనివాళ్ల 'మొర' తీరేదెప్పుడు ?
— దినకరప్రసాద్.

"మామూలే అన్నయ్యా... ఆ పోస్టులు ముందే రిజర్వు అయిపోయాయిట ఏదోలోకం కళ్ళు తుడవటం కోసం ఆ ఇంటర్వ్యూ భాగోతం నడిపించారు."

నిజమే. అన్ని చోట్ల అవినీతి పెరిగి పోతోంది — లోలోపల ఇలా అనుకున్నా "పోనీలే ... ఈవేళ రాకపోతే రేపు దొరుకుతుంది లేరా వుద్యోగం" అంటూ తమ్ముడికి ధైర్యం కలిగించటానికి ప్రయత్నించాడు.

"నాకో ఆలోచన కలుగుతోం దన్నయ్యా ... ఈ ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజీలను, బోగస్ ఇంటర్వ్యూలను నమ్ముకొనే కంటే ప్రైవేటుగా దేనిలో బిదానిలో చేరిపోవటం మంచిదనిపిస్తోంది ... నువ్వు ఒప్పుకుంటే నేను ఈ వూళ్లో న్యూస్ పేపరు ఏజెంటు దగ్గిర గుమాస్తాగా చేరాలనుకుంటున్నాను" అంటూ తన మనసులో మాటను బయట పెట్టాడు వెంకట్రావ్.

"అంటే ? ఇంటింటికీ తిరిగి పేపరు బట్వాడా చేయటమా ?"

"అదే అనుకో ... అయినా సైకిల్ వాళ్లే యిస్తారు ... ఎంతో కొంత జీతం ఇస్తుంది ... దీనికి రికమండేషనే ... ఓ స్నేహితుడి తండ్రి ద్వారా దీన్ని సంపాదిస్తున్నాను..."

అమ్మ నాన్న లేరని, వాడికి ఏ లోటూ రానియ్యకూడదని తను ఎంతో మురిపెంగా పెంచాడు తమ్ముణ్ణి ... చేతనైనంత వరకు చదువు చెప్పించాడు.

ఏదైనా మంచి వుద్యోగం కుదిరితే వాడూ జీవితంలో స్థిరపడతాడని ఆశపడ్డాడు. కానీ, తన ఆశలు ఫలించేట్లు లేవు. ఇపుడు వాడు ఏదో చిన్న వుద్యోగంలో చేరిపోతే భవిష్యత్తులో ఎలా ?...

"... చూద్దాంలే తొందర పడకు" అన్నాడు చివరికి.

భోజనాలయ్యాక, "వదినా ! నాకూ వరండాలోనె పక్క వెయ్యి...తమ్ముడు కూడా అక్కడేగా పడుకొనేది ?" అంది వసంత.

"ఎందుకు చెల్లాయ్ వరండాలో ? ... చలేస్తుంది నువ్వు వదిన లోపల పడుకోండి. నేను బయట పడుకుంటాలే" అన్నాడు జగదీశ్వరావు సగం చచ్చి.

"పరవా లేదులే అన్నయ్యా" – వసంత పట్టు బట్టి బయటే పక్క వేయించుకుంది.

* * *

"ఏమండీ వసంత కూడా వచ్చింది ... మూడు నెలలుంటుందిట ... మీ తమ్ముడు, మీరు, నేను, ఇద్దరు పిల్లలు- ఈ ఒక్క గదిలో సరిపుచ్చుకోవటం ఎలాగండీ ?" – పడుకున్న తర్వాత తీరుబడిగా భర్తతో అంది పద్మ.

"ఈ వూళ్లో మిగతా అన్నింటిలానే ఇల్లు కూడా పెద్ద సమస్యే పద్మా. అధమం ఏభై రూపాయలు పెట్టందే రెండు గదులున్న పోర్షను దొరకటం కష్టం. ప్రస్తుత పరిస్థితులూ బాగుండలేదు. తమ్ముడు ఏదో న్యూస్ ఏజెంట్ దగ్గిర గుమాస్తాగా చేరతానని అంటున్నాడు. మరి మంచి వుద్యోగం కుదిరేట్టు లేదు. పోనీ వాడందులో చేరితే ?"

"బాగానే వుంటుందండీ ... వేణ్ణీళకు చన్నీళ్లలా మీకూ సహాయ పడుతుంది. ముఖ్యంగా మనకు ఈ ఇరుకు ఇల్లు గతి పోతుంది. మరిది జీతం పెట్టి ఓ మాంచి వాటా అద్దెకు తీసుకోవచ్చు."

నిజమే. ముందు ఇంటి సమస్య తీరాలి. అలా జరగాలంటే తమ్ముడు ఆ న్యూస్ ఏజెంటు దగ్గిర గుమాస్తాగా చేరాలి ... "నీ యిష్ట ప్రకారమే చేరరా" అని వాడికి రేపు చెప్పేస్తే పోతుంది అనుకున్నాడు జగదీశ్వరావు.

కొంతసేపటి తర్వాత పద్మ వుత్సాహంగా "ఏమండీ ఈ రెండు వేళ్లలో మీ యిష్టం వచ్చింది పట్టుకోండి" అంది తన కుడి చేతిని ముందుకు జాపి.

"ఎందుకు ?"

"మీరు పట్టుకోండి. తర్వాత చెప్తాను" అంది.

తనకు దగ్గిర వేలు పట్టుకున్నాడు జగదీశ్వరావు. దాంతో నిస్సారపడి పోయింది పద్మ.

"అలా అయిపోయావేం పద్మా! ఇంతకూ నువ్వు మనసులో అనుకున్నది ఏమిటి ?" జాలిగా అడిగాడు జగదీశ్వరావు.

"ఈసారి మనకు మగపిల్లాడేనండీ."

"అంటే?"

"ఉస్! అరవకండి... నాకు మళ్లీ నెల తప్పింది!" అంది చిన్నగా.

జగదీశ్వరావుకు సంతోషమనిపించలేదు మనసంతా అదోలా అయింది. పక్కకి తిరిగి పడుకున్నాడు.

"నేను చెప్పిన వార్త మీకు సంతోషంగా లేదా ?"

"లేదు పద్మా భవిష్యత్తు ను గురించి భయమేస్తోంది... పోయినసారి ఆపరేషన్ చేయించుకోమంటే ఇద్దరూ మగపిల్లలే... ఇంకొక్కసారికి చూడండి. ఆడపిల్లలంటే నాకు ఇష్టం అన్నావ్..."

"అన్నాను... ఆ ప్రకారమే అన్న మాటను నిలబెట్టుకుంటానండీ... ఈసారి మగపిల్లాడైనా, ఆడపిల్లయినా- ఎవరు పుట్టినా ఆపరేషన్ చేయించుకుంటాను. పిల్లలెక్కువైతే మనలాంటి సామాన్యులు ఎన్ని ఇబ్బందులు పడాలో, ఎంత ఇరుకుగా కాలం గడపాలో నాకు మాత్రం తెలీదా ఏంటండీ" అంది పద్మ

దాంతో జగదీశ్వరరావు మనసు ప్రసన్నమైంది. ఆనందంగా భార్యవైపు తిరిగాడు, 'రేపు' సమస్యను తాత్కాలికంగా మరిచి పోతూ.

పై వారమే!
సగంలో ముగింపు
ప్రారంభం!

వా ర ఫ లం

22-9-1978 శుక్రవారం మొదలు
28-9-1978 గురువారం వరకు

మేషం :— నూతన వ్యవహారాలు బాగుంటాయి. రావలసిన డబ్బు అందుతుంది. మిత్రులకు సహాయం చేస్తారు. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. మీ మంచితనమే మీకు ఇబ్బందిని కలిగిస్తుంది. స్త్రీలకు— పుణ్యకార్యాలు చేస్తారు. సాహిత్యకళా రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది.

వృషభం :— వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. పోటీవారిలో గౌరవం లభిస్తుంది. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. మీ ఆలోచనలు ఫలిస్తాయి. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

మిథునం :— చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. ప్రయాణకు గురికాగలరు. వారం మధ్యలో మీ కార్యక్రమాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభిస్తుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో మీ కృషి రాణిస్తుంది. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వ్యతిరేకమైన వార్తలను వింటారు.

కర్కాటకం :— ఆర్థిక వ్యవహారాలుబాగుంటాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారంమధ్యలో చికాకులు యేర్పడతాయి. మీ ప్రయత్నాలకు ఆటంకాలు వస్తాయి. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

సింహం :— వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. పోటీవారిలో గౌరవంలభిస్తుంది. సాహసిక వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. వారం ఆఖరులో ప్రయోజనంలేని శ్రమ కలుగుతుంది. స్త్రీలకు కుటుంబ వ్యవహారాల్లో కార్యభారం పెరుగుతుంది. దైవకార్యాలు నెరవేరతాయి.

కన్య :— అనుకూలమైన వార్తలను వింటారు. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. విద్యా వైజ్ఞానికరంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. విలాస వస్తువులు కొంటారు.

తుల :— సాహసిక వ్యవహారాల్లో నష్టం రాగలదు. ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వారం మధ్యలో వృత్తివ్యాపారాలు బాగుంటాయి. రావలసిన డబ్బు అందుతుంది. అన్ని వ్యవహారాల్లోను గౌరవం బాగుంటుంది స్త్రీలకు: కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

వృశ్చికం :— రావలసిన డబ్బు అందుతుంది. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. వారంమధ్యలో ఆందోళన కలుగుతుంది. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది వారం ఆఖరులో మీ కార్యక్రమాల్లో అనుకూలత లభిస్తుంది. స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. పోటీవారిలో గౌరవం లభిస్తుంది.

ధనుస్సు:— రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. వృత్తిలో పోటీవారి పోటీ పెరుగుతుంది. మీ ఆలోచనలు ఫలిస్తాయి. ప్రయోజనంగల పరిచయాలు యేర్పడతాయి. వారం ఆఖరులో చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. దైవకార్యాలు నెరవేరతాయి.

మకరం:— వ్యాపారంలో ఆదాయంబాగుంటుంది. సాహసిక వ్యవహారాలు లాభిస్తాయి. మీ కార్యక్రమాలకు మార్పులు వస్తాయి అనవసరమైన సందేహాలు కలుగుతాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. సంతానానికి సౌఖ్యసంతోషాలు లభిస్తాయి.


కుంభం:— ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. ప్రయాణాలు వాయిదా పడతాయి. వృత్తిలో నూతనావకాశాలు లభిస్తాయి. మిత్రుల సహాయం లభిస్తుంది. వారం ఆఖరులో మీ అంచనాలు తారుమారు కాగలవు. స్త్రీలకు— పుణ్యకార్యాలు చేస్తారు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

మీనం:— వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. సజ్జన సాంగత్యం లభిస్తుంది. స్థిరాస్థి వ్యవహారాలు బాగుంటాయి. ఉద్యోగంలో గౌరవం లభించగలదు. ముస్ముందు లాభించగల వ్యవహారాల్లో అభివృద్ధిని సాధిస్తారు. స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. అనుకూలమైన వార్తలను వింటారు.

— మహేష్


Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor. S. Radhakrishna

ప్రకృతి రహస్యం కనుగొనబడింది!



ఇది సహజంగా, మృదువుగా
మీ వంటి ఛాయను పెంపొందిస్తుంది

చర్మానికి నలుపుదనం ఎలా సంక్రమిస్తుంది.




మీ చర్మం లోపల మెలానిన్ అనే ఒక పదార్థముంది ఇది ఎంత హెచ్చుగా ఉంటే మనుషులు అంత నల్లగా ఉంటారు మీరు ఎండలోకి వెళ్ళినపుడల్లా, అల్ట్రావయిలెట్ కిరణాలు మీ చర్మంలో ప్రవేశించి మెలానిన్‌ను మరింత పెంచుతాయి

వంటి ఛాయను పెంచడానికి పురాతన పద్ధతి ఏదైనా ఉందా?

వందలాది సంవత్సరాలుగా, ఆడవారు— సెనగపిండి, పాల మీగడ, నిమ్మరసం, గ్లిసరీన్, ఇంకా ఏవేవో ఉపయోగిస్తూ వస్తున్నారు వీటి మూలంగా చర్మం మెత్తబడి కాస్త మెరవచ్చు, అంతేగాని చర్మాన్ని నిజంగా ఎర్రగా చేయలేవు మరొక తెగకు చెందినవి బ్లీచింగ్ పదార్థాలు ఇవి ఎంత హానికరమైనవో వేరే చెప్పనఖ్ఖర్లేదు అపురూపమైన మీ పట్టుబట్టల్ని మీరు బ్లీచ్ చేస్తారా? మీ చర్మం కూడా పట్టువలె నాజూకు అయినది పట్టుకంటె అపురూపమైనది

విజ్ఞాన విజయం! ఫెయిర్ అండ్ లవ్లీ సహజంగా మృదువుగా తన పనిచేస్తుంది.



ఫెయిర్ అండ్ లవ్లీలో గల ఒక విటమిను, దానిని మీరు రాసుకొన్నపుడు, మి చర్మంలో ప్రవేశించి, సహజంగా, మృదువుగా, సురక్షితంగా, మెలానిన్ వ్యాప్తిని వెనక్కు నెట్టుతుంది. దాంతో మీ చర్మం చూస్తుండగానే ఎర్రపడుతుంది. అంతేకాక, ఫెయిర్ అండ్ లవ్లీ మీ చర్మాన్ని బయట నుంచి కూడా సంరక్షిస్తుంది దీనిలోని ఒక పదార్థం ఎండలోని అల్ట్రావయొలెట్ కిరణాలను వడబోసి, వాటి మూలంగా మీ చర్మం మరింత నల్లబడకుండా ఆపుతుంది

6 వారాలకు మీకే తేడా కనపడుతుంది!

ఫెయిర్ అండ్ లవ్లీని ఆరు వారాల పాటు నియమంగా వాడితే, మీతోపాటు ఇతర్లు కూడా మీ వంటి ఛాయలో మార్పును గుర్తిస్తారు

ఫెయిర్ అండ్ లవ్లీ క్రీమ్ నల్ల చర్మాన్ని ఎర్రబరచడంతో పాటు ఇంకా చేస్తుంది

ఫెయిర్ అండ్ లవ్లీ మీచర్మానికి కోమలత్వాన్ని సువాసనను చేకూరుస్తుంది రోజుకు కనీసం ఒకసారి వాడండి రెండుసార్లు వాడితే మరీ మంచిది నియమంగా వాడితే, మీ వంటి ఛాయ పెంపొందుతుంది, అలాగే ఉంటుంది. సహజంగా, మృదువుగా ఎరుపెక్కుతుంది.

ఫెయిర్ అండ్ లవ్లీ —నల్లని చర్మాన్ని ఎర్రబరచడం కోసం సున్నితమైన తీరు.





ఫెయిర్ అండ్ లవ్లీ నల్లని చర్మాన్ని ఎర్ర బరచడం కోసం సున్నితమైన తీరు

లింటాస్ - FALOV.8-2315 TL